అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
బుధవారం 16-8-2023
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 9 సంచిక : 227 Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar 14 పేజీలు వెల : 6.50





లౌకిక గణతంత్ర దేశాన్ని కాపాడుకోవాలి
మతరాజ్యంగా మార్చే ప్రయత్నాలను ప్రతిఘటించాలి

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏచూరి

న్యూఢిల్లీ : దేశాన్ని లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిలుపుకునేందుకు పోరాటాన్ని బలోపేతం చేయాలని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి పిలుపునిచ్చారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం (ఏకేజీ భవన్)లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీతారాం ఏచూరి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశాన్ని హిందూ దేశంగా మార్చాలనుకునే వారు పాలిస్తున్నారని విమర్శించారు. లౌకికవాదులు, ప్రజాస్వామ్యవాదులు ప్రతిఘటించాలని సూచిం చారు. నాటి జాతీయోద్యమంలో ఆ తర్వాత కూడా మతతత్వ ప్రాతిపదికన దేశ భవిష్యత్తును రూపొందించాలనే భావజాలం అందుకు తీవ్రంగా ప్రయత్నించిందని ఏచూరి ఎత్తిచూపారు. సుదీర్ఘ సైద్ధాంతిక పోరాటం తరువాత స్వతంత్ర భారతదేశాన్ని లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ప్రకటించారని తెలిపారు. కానీ మోడీ ప్రభుత్వం తిరిగి మతతత్వ అజెండాను దూకుడుగా అమలు చేస్తున్నదని విమర్శించారు. ద్వేషపూరిత

...13లో

భరతమాత ప్రతి భారతీయుని వాణి
ప్రజాశక్తే నన్ను ముందుకు నడిపిస్తోంది

భారత్ జోడో యాత్ర అనుభవాలను పంచుకున్న రాహుల్

న్యూఢిల్లీ : భరతమాత ప్రతి భారతీయుని వాణి అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెప్పారు. దేశ ప్రజలకు ఆయన 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' (ట్విటర్) ద్వారా సందేశం ఇస్తూ 145 రోజుల పాటు తాను జరిపిన భారత్ జోడో యాత్ర అనుభవాలను పంచుకున్నారు. సముద్రం అంచున యాత్రను ప్రారంభించి, కాశ్మీర్ మంచును తాకానని వ్యాఖ్యానించారు. వేడి, దుమ్ము, వర్షాన్ని దాటుకుంటూ అడవులు, పట్టణాలు, కొండల మీదుగా తనకు ఎంతో ఇష్టమైన కాశ్మీర్ మంచును చేరుకున్నానని తెలిపారు. యాత్ర సందర్భంగా ఎన్నో ఇబ్బందులు పడ్డానని, అయితే ప్రజలు ఇచ్చిన ప్రేరణ తనను ముందుకు నడిపిందని అన్నారు. 'యాత్ర ప్రారంభమైన కొద్ది రోజులకే నెప్పి మొదలైంది. నా పాత మోకాలి నెప్పి తిరగబెట్టింది. నా ఫిజియోథెరపిస్టు వచ్చి మునీశ్వరుడిలా కొన్ని సలహాలు ఇచ్చారు. కానీ నెప్పి అలాగే ఉంది. అయితే అప్పుడు కొన్ని విషయాలు గమనించాను. ఆగాలని అనిపించిన ప్రతిసారి, యాత్రకు విరామం ఇద్దామని

...14లో



అన్నివర్గాలకు ప్రగతి ఫలాలు

లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీకి శ్రీకారం
సింగరేణి కార్మికుల బోనస్ కోసం రూ.1000 కోట్లు

- లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీకి శ్రీకారం
- సింగరేణి కార్మికుల బోనస్ కోసం రూ.1000 కోట్లు
- త్వరలో కొత్త పీఆర్సీ..అప్పటిదాకా మధ్యంతర భృతి
- పూర్ణ కలశం వలె ఇరవైకిపైగా రిజర్వాయర్లు
- దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణలా విలసిల్లుతున్న రాష్ట్రం
- ఐదు కీలకాంశాల్లో తెలంగాణదే అగ్రస్థానం
- ప్రగతిఫలాలు అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడ్డప్పుడే స్వాతంత్ర్యానికి సార్ధకత

గోల్కొండ కోటలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం కేసీఆర్

'హైదరాబాద్ మహానగరంలో నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను ప్రభుత్వం నేటి నుంచే అర్హులైన పేదలకు అందజేస్తుంది' అని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రకటించారు. గతంలో రూ.12 వేల కోట్లు ఉన్న సింగరేణి టర్నోవర్‌ను రూ.33 వేల కోట్లకు తమ ప్రభుత్వం పెంచిందనీ, సింగరేణి కార్మికులకు ఈసారి దసరా, దీపావళి పండుగల బోనస్‌గా వెయ్యి కోట్ల రూపాయలను పంపిణీ చేయబోతు న్నట్టు వెల్లడించారు. ప్రగతిఫలాలు అన్ని వర్గాల అభ్యున్నతికి సమానంగా ఉపయోగపడిన నాడే సాధించుకున్న స్వాతంత్ర్యానికి సార్థకత చేకూరుతుందని నొక్కి చెప్పారు.

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తలసరి ఆదాయం, తలసరి విద్యుత్ వినియోగం, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా, ఉన్నతమైన వైద్యారోగ్య ప్రమాణాలు, ఉత్తమ విద్యా ప్రమాణాల వంటి ఐదు కీలకాంశాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉందని చెప్పారు. పూర్ణ కలశం వలె ఇరవైకిపైగా రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయనీ, దేశానికి అన్నంపెట్టే అన్నపూర్ణలా రాష్ట్రం విలసిల్లుతున్నదని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలో రైతు సంక్షేమం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణాన్ని ఒక పవిత్ర యజ్ఞంలా నిర్వహిస్తున్నదనీ, దీంతో రాష్ట్రం వికాస పథంవైపు దూసుకెళ్తున్నదని చెప్పారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో సీఎం కేసీఆర్ జాతీయజెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ అంజనీకుమార్, జీఏడీ కార్యదర్శి వి.శేషాద్రి, ప్రొటోకాల్ డైరెక్టర్ అర్వీందర్ సింగ్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీపీ

...13లో

పాత పాటే...
ప్రతిపక్షాలపై విమర్శలకే వేదికైన ఎర్రకోట

- ఎన్నికల ప్రచారంగా ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం
- 90 నిమిషాల సుదీర్ఘ ప్రసంగంలో ఆత్మస్తుతి, పరనింద...

న్యూఢిల్లీ : అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపులకు వ్యతిరేకంగా పోరాటమంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాత పాటే పాడారు. ఎర్రకోట వేదికగా ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేశారు. 90 నిమిషాల సుదీర్ఘ ప్రసంగం ఎన్నికల ప్రచారాన్నే తలపించింది. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం నాడిక్కడ ఎర్రకోటపై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మువ్వెన్నల జెండాను ఎగురువేశారు. వరుసగా పదోసారి ఎర్రకోటపై జెండా ఎగురవేసిన ప్రధాని మోడీ మాట్లాడుతూ 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన భారత్‌గా మార్చడానికి 'పారదర్శకత, నిష్పాక్షికత'ను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. అవినీతి, బంధుప్రీతి, బుజ్జగింపులు దేశాన్ని వెనుకకు లాగుతున్న 'వ్యాధులు' అన్నారు. వారసత్వ రాజకీయాలను అంతం

...13లో



మహిళలు లక్షాధికారులుగా..

మహిళా స్వయం సహాయక బృందాల కృషిని మోడీ ప్రశంసించారు. రెండు కోట్ల మంది మహిళలను లక్షాధికారులుగా చేయాలనేది తన కల అన్నారు. మహిళా స్వయం సహాయక బృందాల్లో నేడు 10 కోట్ల మంది మహిళలున్నారని తెలిపారు. మహిళల నేతృత్వంలో అభివృద్ధి జరిగితే దేశం మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. పౌర విమానయాన రంగంలో మహిళా పైలట్లు ఉన్నారని, మహిళలు శాస్త్రవేత్తలు అవుతున్నారని చెప్పడం గర్వంగా ఉందన్నారు. చంద్రయాన్ కార్యక్రమానికి మహిళా శాస్త్రవేత్తలు నాయకత్వం వహిస్తున్నారని చెప్పారు. మహిళల నేతృత్వంలో అభివృద్ధికి ఉన్న ప్రాధాన్యాన్ని జీ20 దేశాలు గుర్తించాయన్నారు.

బీజేపీ అంటే.... బ్రిటీష్ జనతా పార్టీ
వారసత్వంగా విభజించు-పాలించు విధానం

- ఓటమి భయంతోనే రైతు రుణమాఫీ : రేవంత్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ప్రస్తుత దేశాన్ని పాలిస్తున్నది భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కాదు... బ్రిటీష్ జనతా పార్టీ అని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేరు. బ్రిటీష్ పాలకుల నుంచి వారసత్వంగా 'విభజించు పాలించు' అనే విధానాన్ని ఆ పార్టీ తీసుకుందని విమర్శించారు. విద్వేషాన్ని వీడాలని కోరుతూ భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ స్ఫూర్తి

...6లో

సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మరో పోరాటం : చాడ వెంకటరెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మరో పోరాటం చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అశువులు బాసిన త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యమని తెలిపారు. స్వాతంత్ర్యానంతరం రంగురంగుల పార్టీలు

...6లో

విద్యను రాష్ట్ర జాబితాలో చేర్చాలి
స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో స్టాలిన్



చెన్నయ్ : విద్యను రాజ్యాంగంలోని ఉమ్మడి జాబితా నుండి తొలగించి, రాష్ట్ర జాబితాలో చేర్చాలని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యను రాష్ట్ర జాబితాలో చేరిస్తే పాఠ్య పుస్తకాలలోని విషయాలు ప్రజలను నేరుగా ప్రభావితం

...13లో



రాజ్‌భవన్‌లో నిర్వహించిన ఎట్‌హోం కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై, సీఎస్, హైకోర్టు చీఫ్ జస్టిస్ తదితరులు

ఆ బిల్లుల పరిస్థితేమిటో..?

- స్పందించని మేడమ్
- రాజ్‌భవన్‌లోనే ఆర్టీసీ, ఎమ్మెల్సీల బిల్లు
- రెండోసారి అసెంబ్లీ ఆమోదించిన వాటితో కలిపి మొత్తం 12 బిల్లులు పెండింగ్‌లోనే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వానికి, గవర్నర్‌కు మధ్య నెలకొన్న గ్యాప్ బిల్లులపై ప్రభావం చూపుతోంది. పాత వాటితో కలిపి రాష్ట్ర శాసనసభ, మండలి ఇటీవల ఆమోదించి పంపిన మొత్తం 12 బిల్లులకు రాజ్‌భవన్ ఇంకా ఆమోదముద్ర వేయలేదు. వాటిపై గవర్నర్ డాక్టర్ తమిళి సై ఇప్పటి వరకూ స్పందించలేదు. కీలకమైన ఆర్టీసీ బిల్లు, గవర్నర్ కోటాలో ఇద్దరికి ఎమ్మెల్సీ పదవులకు సంబంధించినవి కూడా ఇందులో ఉండటం గమనార్హం. గత కొంతకాలంగా ఇటు రాజ్‌భవన్‌కు, అటు ప్రగతి భవన్‌కు మధ్య పరిస్థితి ఉప్పు, నిప్పులాగా మారిన సంగతి తెలిసిందే. గవర్నర్ తమిళి సై, సీఎం కేసీఆర్ అనివార్య పరిస్థితుల్లో తప్ప ఎక్కడా అధికారికంగా ఒకే వేదికను పంచుకోవటం లేదు. ఇటీవల రాష్ట్రపతి హైదరాబాద్ పర్యటన, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రమాణ స్వీకారోత్సవంలో తప్ప వారిద్దరూ మిగతా కార్యక్రమాల్లో ఎక్కడా పాల్గొనలేదు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గవర్నర్, సీఎం మర్యాదపూర్వకంగా కలవటం, ఆయా కార్యక్రమాల్లో పాల్గొనటం ఆనవాయితీ. కానీ అందుకు భిన్నంగా రాష్ట్రంలో పరిస్థితి కొనసాగుతున్న సంగతి విదితమే. ఇది ఇప్పుడు బిల్లులపై ప్రభావాన్ని చూపుతున్నది. ఈ క్రమంలోనే గతంలో ప్రభుత్వం పంపిన మూడు బిల్లులను గవర్నర్ తిరస్కరించారు. ఒక బిల్లును ఆమె తిప్పి పంపారు. ఈ నాలుగింటినీ ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ సమావేశాల్లో రెండోసారి ఆమోదించిన ప్రభుత్వం.. వాటిని తిరిగి రాజ్‌భవన్‌కు పంపింది. వాటితోపాటు కొత్తగా మరో 8 బిల్లులను కూడా ఆమోదించి గవర్నర్‌కు పంపారు. ఇది జరిగి పది రోజులు కావస్తున్నా... రాజ్‌భవన్ వీటిపై స్పందించకపోవటం గమనార్హం. వీటిని గవర్నర్ ఆమోదిస్తేనే ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేయటానికి అవకాశముంటుంది. ఆ తర్వాతే అవి చట్ట రూపంలోకి వచ్చి అమలవుతాయి.

మరో రెండు, మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశమున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్... పలు నిర్ణయాలను వేగంగా తీసుకుంటున్నారు. ప్రజలకు హామీల మీద హామీలిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆయన ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తామంటూ ప్రకటించారు. సామాజిక పొందికల పరంగా కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రావణ్‌కు గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీ పదవులను ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు గతనెలాఖరులో నిర్వహించిన మంత్రివర్గంలో

...6లో

పార్లమెంటు కన్నా కుంభమేళాకే ప్రాధాన్యం

- బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగం మార్పు
- ప్రత్యామ్నాయాన్ని రూపొందించిన ఆర్ఎస్ఎస్



ఫాసిస్టు ఆర్ఎస్ఎస్ స్వరూపం - స్వభావం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న హరగోపాల్. చిత్రంలో వినయకుమార్, పిబి చారి, ఆనందాచారి

- వారికి కావాల్సింది సామాజికవేత్తలు కాదు సాధువులు
- విధానాలు కాకుండా అబద్ధాలు, విద్వేషాల ప్రచారం
- ప్రమాదంలో భారత్ భవిష్యత్
- ఆదర్శాలు, ఆశయాల్లేని యువతరం
- సమాజంలో పెరుగుతున్న అసమానతలు
- సమసమాజం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ప్రజల్లో చైతన్యం పెంచాలి : ప్రొఫెసర్ హరగోపాల్

ఎస్వీకే ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వివరాలు 6లో..

న్యాయవ్యవస్థ చరిత్ర అంటే జీవన పోరాటమే
ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్

- 27కోర్టులు, 51 జడ్జి చాంబర్లతో సుప్రీం విస్తరణకు ప్రణాళిక



న్యూఢిల్లీ : గత 76 ఏండ్లలో భారతీయ న్యాయ వ్యవస్థ చరిత్ర అంటే భారతీయుల రోజువారీ జీవన పోరాటాల చరిత్రేనని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డి. వై చంద్రచూడ్ మంగళవారం వ్యాఖ్యానించారు. మన చరిత్ర అంటూ మనకేమైనా నేర్పించింది అంటే అది ఇదేనని ఆయన చెప్పారు. సుప్రీం కోర్టు లాన్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్ర చూడ్ న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కోర్టులకు ఏ విషయమూ పెద్దది కాదు, చిన్నదీ కాదని అన్నారు. అదనంగా మరో 27 కోర్టులు, 51 న్యాయమూర్తుల ఛాంబర్లతో సుప్రీం కోర్టును విస్తరించేందుకు తమ వద్ద ప్రణాళిక వున్నట్లు

...6లో

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మె
టీయుఎంహెచ్ఇయూ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మె మంగళవారం నుంచి ప్రారంభమైందని తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (టీయుఎంహెచ్ఇయూ) తెలిపింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. జులై 31న రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన సమ్మె నోటీస్‌లో కాంట్రాక్ట్ ఏఎన్ఎంలకు రాత పరీక్షను రద్దు చేయాలనీ, ప్రస్తుతం పని చేస్తున్న వారందరినీ యధావిధిగా రెగ్యులర్ చేయాలనీ, ఇతర అన్న సమస్యలను పరిష్కరించాలని కోరిన విషయాన్ని గుర్తు చేసింది. లేకపోతే ఆగస్టు 15 నుంచి సమ్మెలోకి వెళ్తామని సమాచారమిచ్చి 15 రోజులు గడిచినా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంతో సమ్మెలోకి వెళ్లినట్టు వివరించింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన సమ్మెలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ... రేపటి నుంచి 33 జిల్లాల్లో సమ్మెను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాదులో యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్,

...6లో

ఎన్నికల నేపథ్యంలో సమస్యలపై చర్చోపచర్చలు

- జల వివాదాలే ప్రధానం
- జాడలేని అపెక్స్ కౌన్సిల్



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

సాధారణ ఎన్నికలు సమీస్తున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు, నేతలు ప్రజాసమస్యలపై వాడీవేడీ విమర్శలకు దిగుతున్నారు. అధికార పార్టీతోపాటు ప్రతిపక్షాలు సైతం ఒకరిపై మరొకరు రాజకీయ దాడికి దిగుతున్నారు. సుమారు రెండు నెలల్లో ఎన్నికలు రానున్న కారణంగా విమర్శలు, ఆరోపణల తీవ్రత పెరుగుతూ వస్తున్నది.ఇటు ప్రభుత్వ యంత్రాంగం సైతం హడావిడి చేస్తున్నది. కేంద్రంపై ఒత్తిడి చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి సహకరించాలని కోరుతున్నది. ఇదే సందనుకుని ఢిల్లీలో మోడీ సర్కారు తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా పావులు కదుపుతున్నది. తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక రకంగా, ప్రతిపక్ష పార్టీలున్న చోట్ల మరోరకంగా వ్యవహరిస్తున్నది. పునర్విభజన సమస్యలతోపాటు జాతీయ హోదాతో కూడిన సాగునీటి ప్రాజెక్టు, జాతీయ రహదారులు, ఇతర సమస్యల విషయంలో పక్షపాత ధోరణిని అనుసరిస్తున్నది. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. సాగునీటి సమస్యలైతే మరీ ఎక్కువగా ఉన్నాయి. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారం ఒక అడుగు ముందుకు రెండడుగులు వెనక్కిలా తయారైంది. ఉన్నతస్థాయి సమావేశాలు సరిగ్గా జరగక పోవడం, ఆ మేరకు ముఖ్యమంత్రుల స్థాయిలో చొరవ తక్కువగా ఉండటం కీలకమైన సమస్యలు పెండింగ్‌లో ఉండటానికి కారణమవు తున్నది. కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీల పేర తెలుగు రాష్ట్రాల్లోని సాగునీటి ప్రాజెక్టులపై పెత్తనం చేస్తున్న మోడీ సర్కార్, ఆయా సమస్యల పరిష్కారానికి మాత్రం శ్రద్ధపెట్టడం లేదు. రాజకీయ ప్రయోజనాలను అడ్డం పెట్టుకుని చదరంగమాడుతున్నది. అవసరాన్ని బట్టి జరగాలిసిన అపెక్స్ కౌన్సిల్ భేటి ఏడాది జరగలేదనే చెప్పాలి. చొరవతీసుకోవాల్సిన కేంద్ర జలశక్తి మంత్రిత్వశాఖ నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. ముఖ్యంగా కృష్ణా జలాల పున:పంపిణీ, ఇతర సమస్యల పరిష్కారానికి దృష్టిసారించాల్సిన అవసరం కనిపిస్తున్నది.

అపెక్స్ కౌన్సిల్ భేటి లో ప్రత్యేకించి కృష్ణా నదీ జలాల విషయంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నెలకొన్న వివాదాలు ఇటీవల మరో సారి చర్చనీయాంశమవుతున్నాయి. కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంలో రెండు రాష్ట్రాల మధ్య అనేక అభ్యంతరాలు, అనుమానాలు నెలకొన్న సంగతి తెలిసిందే. 2020, అక్టోబరు ఆరున అపెక్స్ కౌన్సిల్ భేటి జరిగిన విషయం విదితమే. ఆ భేటిలో తెలంగాణ, ఏపీ ముఖ్యమంత్రు లు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తో సమావేశమయ్యా రు. ఇప్పటివరకు రెండు అపెక్స్ కౌన్సిల్ సమావేశాలు మాత్రమే జరిగాయి. ఆ తర్వాత జరిగిన మూడో కౌన్సిల్ జరుగుతాయని అందరూ భావించారు. అది పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఇప్పటికే గోదావరి నదీపైన ఎలాంటి అంతరాష్ట్ర ప్రాజెక్టులు లేని కారణంగా జీఆర్ఎంబీ బోర్డు అవసరం లేదని తెలంగాణ చెబుతుండగా, దాదాపు నిర్మాణం పూర్తయిన కాళేశ్వరం ప్రాజెక్టు అక్రమమని ఏపీ సర్కారు అంటున్నది . కృష్ణానదీ పరిధిలోని పోతిరెడ్డిపాడు, హంద్రినీవా, తెలుగు గంగ ప్రాజెక్టుల ద్వారా బేసిన్ అవతలకు ఏపీ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలిస్తున్నదని తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం చెబుతున్నది. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణాజలాలను పున:పంపిణీ చేయాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. అదిప్పుడు మరింత తీవ్రమైంది. కృష్ణా జలాల వివాదాల ట్రిబ్యునల్(కేడబ్ల్యూడీటీ-2) ప్రకారం నదీ జలాల పున:పంపిణీ జరిగి తీరాల్సిందేనని స్పష్టం చేస్తున్నది. కృష్ణానదిలో నీటి లభ్యత ఆధారంగా 75 శాతం ప్రాతిపదికన తెలంగాణకు 574 టీఎంసీలు ఇవాల్సి ఉందని ఇప్పటికే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఈ మేరకు నీటి కేటాయింపులు పున:పంపిణీ చేయాలని కోరినా కేఆర్ఎంబీ స్పందించడం లేదనీ, గతంలో మాదిరిగానే 299 టీఎంసీలనే కేటాయిస్తున్నదని ఫిర్యాదు చేసింది. అదే సమయంలో అంతరాష్ట్ర జల వివాదాల చట్టం-1956లోని సెక్షన్ 3 ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్య జల వివాదాల పరిష్కారానికి, ప్రధానంగా కృష్ణా నదీ నీటి పంపిణీకి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని చాలా కాలం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కోరుతూనే ఉంది. కాగా ఆ ప్రతిపాదనను కేంద్రం తిరస్కరించింది.కృష్ణా జలాల వివాదాల అంశాలతోపాటు గోదావరి నదీపై నిర్మి స్తున్న ఆరు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు అనుమతు లు కోరగా నాలుగింటికి గత నెలలో మంజూరు చేసింది. పాలమూరు రంగారెడ్డికి పర్యావరణ అనుమతులు సైతం వచ్చాయి. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ పునర్విభజన చట్టంలోని సమస్యలు, జల వివాదాలపై మరింత లోతుగా చర్చ జరిగే అవకాశాలు లేకపోలేదు.

సైన్స్ ఫలాలు సామాన్యులకు అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం

- జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-ముషీరాబాద్

సైన్సు ఫలాలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్టని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోయ వెంకటేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజా అన్నారు. మంగళవారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. 77 ఏండ్ల స్వతంత్ర భారతంలో సైన్సు ఫలాలు కిందిస్థాయి ప్రజలకు చేరువకావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థల ఆధీనంలో సైన్స్ ఫలాలు కేంద్రీకృతమై ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు సైతం బడా సంస్థలకు వత్తాసు పలుకుతూ సైన్స్ ఫలాలను విస్తరించడం లేదన్నారు. సైన్సు ఫలాల వికేంద్రీకరణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర రావు, లింగస్వామి, రవీందర్, భీమేశ్వర్, అల్తాఫ్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యయనంపై ప్రభుత్వానికి నివేదిక ఇస్తాం : టీఎస్ఆర్టీసీ ఈయూ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

టీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేయడంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పర్యటించి వచ్చిన అధ్యయన బృందం నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తామని ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ బాబు, కే రాజిరెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యయన బృందం పరిశీలించిన అంశాలపై విశ్లేషణ చేసి, రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కూ, విలీన కమిటీ చైర్మెన్ రామకృష్ణారావుకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఈ సందర్భంగా రావల్సిన రెండు వేతన సవరణలు సహా పలు అంశాలపై చర్చించినట్టు తెలిపారు.

ముువ్వన్నెల రెపరెపలు

77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మంత్రులు, అధికారులు జెండావిష్కరణలు చేశారు. పార్టీ కార్యాలయాల్లోనూ నాయకులు మువ్వన్నెల పతాకాలను ఎగురవేశారు.


రాజన్న సిరిసిల్లలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మంత్రి కేటీఆర్


సిద్దిపేట జిల్లా కేంద్రంలో మంత్రి హరీశ్‌రావు


నిజామాబాద్‌లో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి


జగిత్యాల జిల్లాలో మంత్రి కొప్పుల ఈశ్వర్


రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లో మంత్రి సబితాఇంద్రారెడ్డి


మహబూబ్‌నగర్‌లో మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్


అసెంబ్లీలో పోచారం, గుత్తా సుఖేందర్ రెడ్డి


సూర్యాపేట లో విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి


మహబూబాబాద్‌లో మంత్రి సత్యవతి రాథోడ్


కరీంనగర్‌లో మంత్రి గంగుల కమలాకర్


హైదరాబాద్ లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్


మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మంత్రి మల్లారెడ్డి


జనగామ లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు


వనపర్తి లో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి


మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి


తెలంగాణ హైకోర్టులో చీఫ్ జస్టిస్ అలోక్ అరధే


మెట్రో కార్యాలయంలో ఎన్వీఎస్ రెడ్డి


టీజీవో అధ్యక్షురాలు మమత


దేవులపల్లి ప్రభాకరరావు




ఉన్నత విద్యామండలిలో చైర్మెన్ ఆర్.లింబాద్రి



సైబరా సీపీ స్టీఫెన్ రవీంద్ర




టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో చైర్మెన్ బి. జనార్దన్‌రెడ్డి

స్వాతంత్ర్య దినోత్సవం రోజునే
మహిళాసర్పంచ్ ఆత్మహత్యాయత్నం

బిల్లులు రాక.. అప్పులు తీర్చలేక..



నవతెలంగాణ-మాక్లూర్

అప్పులు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినా.. బిల్లులు రాలేదు.. అప్పులోల్ల వేధింపులు భరించలేక నిజామాబాద్ జిల్లా ఆలూర్ మండలం కల్లెడ గ్రామ మహిళా సర్పంచ్ మంగళవారం నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబీకులు ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లెడ సర్పంచ్ పెద్దగాని లావణ్య(34) సుమారు రూ.30 లక్షల మేర పలువురి వద్ద అప్పుగా తీసుకొచ్చి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో, అప్పిచ్చిన వాళ్ళు ఒత్తిడి చేయసాగారు. గ్రామాభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు రాకపోవడంతో తెచ్చిన అప్పునకు వడ్డీ పెరగడంతో ఏమి చేయాలో తెలియక సర్పంచ్ లావణ్య మంగళవారం ఉదయం నిద్ర మాత్రలు మింగింది. కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. అయితే, లావణ్య భర్త ప్రసాద్ సంవత్సరం కిందట ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పై హత్యాయత్నం కేసులో అరెస్టు అయ్యి ఇటీవల బెయిల్‌పై విడుదలయ్యాడు. అంతలోనే సర్పంచ్ లావణ్య ఆత్మహత్యాయత్నం చేసుకోవడం జిల్లాలో కలకలం రేపుతోంది.

యావత్ తెలంగాణకే చీమలధరి ఆదర్శం

- వంద శాతం డిజిటలైజేషన్ గ్రామం : చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి
- గ్రామంలో ఉచిత వైఫై సేవలు ప్రారంభం



నవతెలంగాణ-వికారాబాద్ ప్రతినిధి

యావత్ తెలంగాణ రాష్ట్రానికే చీమలధరి గ్రామం ఆదర్శమని చేవెళ్ల ఎంపీ డాక్టర్ జి.రంజిత్‌రెడ్డి అన్నారు. ఎన్నో ఇబ్బందులు, ఇక్కట్లను ఎదుర్కొని చీమలధరి నేడు ఈ ప్రగతిని సాధించిందన్నారు. గ్రామం వంద శాతం డిజిటలైజేషన్ గ్రామం(ఈ-విలేజ్)గా పేరుగాంచిందని కొనియాడారు. మంగళవారం భారత 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట మండలం చీమలధరి గ్రామ పంచాయతీ-బీఎస్ఎన్ఎల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత వైఫై సేవలను ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, సర్పంచ్ నాసన్‌పల్లి నర్సింహ్మారెడ్డితో కలిసి ఎంపీ రంజిత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైన ఈ గ్రామంలో పారదర్శకంగా ఇంటర్నెట్ సేవలందించడంపై హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉచిత వైఫై సేవలు అందించడంలో స్థానిక సర్పంచ్ నరసింహారెడ్డి కృషి ఎనలేదన్నారు. ఎవరు గ్రామంలోకి వచ్చినా తక్షణమే ఇంటర్‌నెట్ ఆన్ చేసి ఉంటే ఓటీపీ వస్తుందని సంబంధిత ఓటీపీ ద్వారా వైఫై కనెక్ట్ అవుతుందని తెలిపారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఈ గ్రామాన్ని రూపొందించినట్టు చెప్పారు. తాను ఐటీ విభాగానికి సంబంధించి పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఉన్నానని అయితే, తన పార్లమెంటరీ నియోజకవర్గంలోనే ఒక ఈ-విలేజ్ ఉండటం గర్వంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని గ్రామాలు చిలమలధరి మాదిరి ఐటీలో ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలను పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని చెప్పారు.

గణపురంలో విజృంభిస్తున్న డెంగ్యూ

- మూడ్రోజుల్లో 16 కేసులు నమోదు
- ప్రభుత్వ ఆస్పత్రిలో టెస్టులు కరువు..ఆర్ఎంపీ వైద్యులే దిక్కు

నవతెలంగాణ-గణపురం

జయశంకర్-భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలో డెంగ్యూ కేసులు భారీగా నమోదవుతున్నాయి. మూడ్రోజుల్లో ఒకే వీధిలో 16 కేసులు నమోదు కావడంతో కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో టెస్టులు కరువవ్వడంతో ప్రయివేట్ ల్యాబ్ సెంటర్‌లో పరీక్షలు చేయించుకుంటున్నారు. నాగవీధి సమీపంలోని ఫైడ్‌బాన్ కాలనీలో విష జ్వరాలు తీవ్రంగా ప్రబలుతున్నాయి. జ్వరాలతో ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రికి వెళితే పరీక్షలు చేయకుండానే గోలీలు ఇచ్చిపంపిస్తుండటంతో ప్రజలు ఆర్ఎంపీ వైద్యులను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రయివేట్ ల్యాబ్ టెస్టులో డెంగ్యూ పరీక్షలు చేయగా మూడ్రోజుల్లో 16 డెంగ్యూ కేసులు నమోదయ్యాయి. వారంతా వరంగల్ ప్రయివేట్ ఆస్పత్రికి వెళ్లి అడ్మిట్ అవుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్లేట్‌లెట్ మిషన్ ఉన్నప్పటికీ పరీక్షలు సక్రమంగా చేయకపోవడం, ములుగు ఆస్పత్రికి పంపించడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్పత్రిలో సీనియర్ వైద్యులను నియమించి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రేవంత్ రెడ్డిపై కేసు నమోదు

- పోలీసులపై అనుచిత వ్యాఖ్యలే కారణం
- జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు గుణవర్ధన్ ఫిర్యాదు





నవతెలంగాణ- కందనూలు

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డితో పాటు ఇద్దరు కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యేలపై నాగర్‌కర్నూల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్టు జిల్లా ఎస్పీ మనోహర్ తెలిపారు. హైదరాబాద్‌లో రేవంత్ రెడ్డి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానకరంగా మాట్లాడినందుకు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు గుణవర్ధన్ ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేశామని తెలిపారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, వంశీచంద్ రెడ్డిపై కూడా కేసులు నమోదు చేసినట్టు చెప్పారు. గుణవర్ధన్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ 313/2023, ప్రకారం సెక్షన్ 153,609 ఐపీసీ ప్రకారం కేసు నమోదు చేసినట్టు పెర్కొన్నారు.



ఎస్‌కే ఎదుట జాతీయపతాకాన్ని ఎగురవేస్తున్న హరగోపాల్


మజ్లిస్ కార్యాలయంలో అసద్


టీజేఎస్ కార్యాలయంలో కోదండరామ్


టీడీపీ కార్యాలయంలో కాసాని జ్ఞానేశ్వర్


బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కిషన్‌రెడ్డి

ఆర్టీసీ కార్మికులకు వెంటనే వేతన సవరణ చేయాలి : ఎస్‌డబ్ల్యూఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ప్రకటిస్తామనీ, ఈలోపు ఐఆర్ ఇస్తామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు ప్రకటన చేయడాన్ని టీఎస్ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర కమిటీ స్వాగతించింది. అయితే ఆర్టీసీ కార్మికులకు 2017, 2021 సంవత్సరాల్లో రావలసిన వేతన సవరణ జరగలేదనీ, దీనితో కార్మికులు తీవ్ర నిరాశలో ఉన్నారని పేర్కొంది. తక్షణం ఆ రెండు వేతన ఒప్పందాలు చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు మంగళవారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ రెండు వేతన ఒప్పందాలు జరక్కుండా ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు రావని వారు అభిప్రాయపడ్డారు. వేతనసవరణతో పాటు ఏడేండ్ల పాతబకాయిలు కూడా చెల్లించేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కంటే ముందు 8 సమస్యలు, విలీన ప్రక్రియలో వచ్చే 11 అంశాలు సహా మొత్తం 72 సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థికశాఖ)కి ఇచ్చామనీ, వాటికి పరిష్కారాలు చూపాలని కోరారు. విలీన ప్రక్రియలో రిజిస్టర్డ్ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

అవకాశాలు నీకోసం ఆగవు. నీవే వాటిని చేజిక్కించుకోవాలి.
- ఆస్కార్‌వైల్డ్

సంపాదకీయం

ఎందుకింత వివక్ష!?

'దేశంలోని పౌరులంతా సమానమే. ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, హక్కులు, బాధ్యతలు ఉన్నాయి. భారతీయ పౌరుడు అనేదే ప్రధాన గుర్తింపు. కులం, జాతి, భాష, లింగం అనేవి కాదు' మన దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపది ముర్ము 77వ స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రజలనుద్దేశించి ఇచ్చిన సందేశమిది.

'మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేస్తారా... లేదా? పిల్‌పై ఎందుకని

> ప్రపంచంలోని 156 దేశాల్లో లింగ వివక్షలో ఒకప్పుడు 112వ స్థానంలో ఉన్న భారత్, ఇప్పుడు 140వ స్థానంలోకి దిగజారిందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2021లోనే చెప్పింది. స్థానిక సంస్థల్లో మహిళల శాతం పెరుగుతున్నా, అదే తరహాలో చట్టసభల్లోనూ అతివలకు సముచిత ప్రాధాన్యం అవసరాన్ని పాలకులు ఎందుకు గుర్తించరు?

అఫిడవిట్ ధాఖలు చేయలేదు... ఎందుకు సిగ్గుపడుతున్నారు' మహిళా రిజర్వేషన్ బిల్లుపై విచారణ సందర్భంగా జస్టిస్ సంజీవ్ ఖన్నా చేసిన వ్యాఖ్యలివి. 'రాజకీయపార్టీలు ఏం చెబుతాయో తెలుసుకోవాలని ఆసక్తిగా ఉన్నాం... ఒక్క సీపీఐ(ఎం) తప్ప ఏ పార్టీ కూడా తమ వైఖరిని స్పష్టం చేయడానికి ముందుకు రాలేదు' అని.

పరస్పరం భిన్నమైనపై రెండు వ్యాఖ్యానాలు దేశంలోని వాస్తవ పరిస్థితులకు అద్దం పడుతున్నాయి. అంతా సమానమే అయినప్పుడు దేశంలో ఈ పరిస్థితులెందుకు తలెత్తినట్టు? చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోక్షం కలగపోవడానికి కారణమేంటి? సమానత్వాన్ని అంగీకరించలేకా? మహిళలపై వివక్షా? దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లయినా భారతీయ మహిళలు ఇప్పటికీ వివక్ష, అసమానతలకు లోనవుతూనే ఉన్నారు. సామాజిక, అభివృద్ధి సూచికల్లో వెనుకబడే ఉన్నారు. చట్టసభల్లో మహిళలకు నిజమైన, న్యాయమైన ప్రాతినిథ్యం కల్పిస్తే ప్రస్తుతం పురుషాధిక్యత ప్రధాన పాత్ర పోషిస్తున్న సమాజంలో మార్పునకు అవకాశం ఉంటుంది. స్త్రీ, పురుష అసమానతలపై కూడా ఆ ప్రభావం పడుతుంది. పంచాయతీరాజ్ సంస్థల్లో మహిళలకు యాభైశాతం రిజర్వేషన్లు అమలై ప్రాథమికస్థాయిలో విధాన నిర్ణయ ప్రక్రియలో మహిళలు ఇప్పటికే భాగస్వాములవుతున్నారు.కానీ, లోక్‌సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు ఇంతవరకు ఆమోదం పొందలేదు. పార్లమెంటు ఉభయసభల్లో మహిళా సభ్యులు ఏనాడూ పది శాతానికి మించకపోవడం గమనార్హం.

మహిళలకు రాజకీయరంగంలో భాగస్వామ్యం తర్వాత ముఖ్యమైనది ఆర్థిక రంగంలో భాగస్వామ్యం. ఆర్థిక స్థిరత్వం చేకూరినప్పుడే వారు తమ హక్కులు, సౌకర్యాల కోసం గట్టిగా డిమాండ్ చేయగలుగుతారు. మహిళలకు సమానావకాశాలు అందుబాటులోకి వస్తే 2025 కల్లా దేశ జీడీపీలో అదనంగా 77 వేల కోట్ల డాలర్ల సంపద చేకూరుతుందని మెకన్సీ గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్-2021లోనే పేర్కొన్నది. లాటిన్ అమెరికా దేశమైన పెరూలో ఇది రుజువైందని చెప్పింది. రాజకీయ ధృడ సంకల్పం ఉంటేనే ఈతరహా పక్కా విధానాలు రూపొందడానికి వీలుంటుంది. స్వాతంత్ర్య భారతా వనిలో కూడా మన పాలకులు



మహిళాభ్యుదయానికి కావాల్సిన సరైన విధానాలను రూపకల్పన చేయకపోవడం విచారకరం. ప్రపంచంలోని 156 దేశాల్లో లింగ వివక్షలో ఒకప్పుడు 112వ స్థానంలో ఉన్న భారత్, ఇప్పుడు 140వ స్థానంలోకి దిగజారిందని వరల్డ్ ఎకనామిక్ ఫోరం-2021లోనే చెప్పింది. స్థానిక సంస్థల్లో మహిళల శాతం పెరుగుతున్నా, అదే తరహాలో చట్టసభల్లోనూ అతివలకు సముచిత ప్రాధాన్యం అవసరాన్ని పాలకులు ఎందుకు గుర్తించరు? ఈ బిల్లు రాజ్యసభలో 2010లోనే ఆమోదం పొందినా, లోక్‌సభలో అది జరగలేదు. 2014, 2019 రెండు లోక్‌సభల్లోనూ ఆమోదం పొందకపోగా, తాజా వర్షాకాల సమావేశాల్లోనూ అదే నిరాశ. 1988లో జాతీయ మహిళా దృష్టికోణ పథకం(నేషనల్ పరస్పెక్టివ్ ప్లాన్ ఫర్ ఉమెన్) కమిటీ, స్థానిక సంస్థల్లో మహిళలకు 30 శాతం స్థానాలను స్థానిక సంస్థల్లో రిజర్వు చేయాలని సిఫారసు చేసింది. 1992-93లో 73, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా మూడో వంతు కనీసంగానూ, తర్వాత ఏ రాష్ట్రమైనా కోరుకుంటే 50శాతం వరకూ పెంచుకునే అవకాశమిచ్చారు.

1996 సెప్టెంబరు 12న అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ నేతృత్వంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం మొదటిసారి లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కాగా ఇది చట్టరూపం దాల్చలేదు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళలకు 33 శాతం స్థానాలను కేటాయించాలనీ, చట్టసభల్లో వారి ప్రాతినిథ్యాన్ని పెంచాలనే లక్ష్యంతో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. 1998, జులై 13న బిల్లును మరోసారి లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తుండగా ఎంపీ సురేంద్ర ప్రసాద్ సభవెల్‌లోకి వెళ్లి స్పీకర్ జీఎంసీ బాలయోగీ వద్ద నుంచి ఈబిల్లు ప్రతులను లాక్కొని చింపేశారు. 2019లో ఎన్డీయే ప్రవేశపెట్టినా, ఆమోదానికి తగిన చర్యలు తీసుకోలేదు. 2019లో పార్లమెంటుకు ఎన్నికైన ప్రజా ప్రతినిధుల్లో 43 శాతం నేరచరితులే కావడం గమనార్హం. ఈ నేరస్థులకు బదులు మహిళలను పార్లమెంటుకు పంపితే, దేశానికి ఎంతో ప్రయోజనమన్నది రాజకీయ, సామాజిక విశ్లేషకుల అభిప్రాయం. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మనదేశంలో మహిళా రిజర్వేషన్ బిల్లును నిర్లక్ష్యం చేయడం మన పాలకపార్టీల స్వభావాలకు నిదర్శనం.

పాకిస్థాన్‌లో అమెరికా కుట్ర - జైలుకు ఇమ్రాన్!

ఆగస్టు పదవ తేదీన పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీని రద్దు చేస్తూ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సిఫార్సు చేశారు. దాన్ని ఆమోదించిన అధ్యక్షుడు అరీఫ్ అల్వీ పద్నాలుగవ తేదీన తాత్కాలిక ప్రధానిగా అన్వార్ ఉల్ హక్ కాకర్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. పాక్ రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీ రద్దు తరువాత ఏర్పడే తాత్కాలిక ప్రభుత్వ ఆధ్వర్యంలో మూడు నెలల్లోగా ఎన్నికలు జరగాలి. ఆ మేరకు నవంబరు ఎనిమిదవ తేదీ లోపు ఎన్నికలు జరిపి కొత్త సభ, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. బలూచిస్థాన్ అవామీ పార్టీ ప్రతినిధిగా గెలిచిన అన్వర్ పేరును అధికార, ప్రతిపక్షం రెండూ సిఫార్సు చేశాయి. గత ఏడాది అవిశ్వాస తీర్మానంతో ప్రధాని పదవి కోల్పోయిన ఇమ్రాన్‌ఖాన్ మీద అవినీతి కేసు మోపి మూడేండ్ల జైలు శిక్ష విధించి ఆగస్టు ఐదవ తేదీన జైలుకు పంపారు. ఐదు సంవత్సరాల పాటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హుడిగా ఎన్నికల సంఘం ప్రకటించింది. మాజీ క్రికెటర్ ఇమ్రాన్‌ఖాన్ పదవీచ్యుతి, అరెస్టు, జైలుకు పంపటం వెనుక పాక్ మిలిటరీని లోబరుచుకున్న అమెరికా కుట్ర ఉన్నట్లు కొన్ని ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. విధించిన శిక్ష మీద ఉన్నత న్యాయస్థానానికి చేసుకున్న అప్పీలు ఎప్పటికి పరిష్కారం అవుతుందో చెప్పలేం. ఎన్నికల లోపు తీర్పు వచ్చే అవకాశం లేదు. తనకు శిక్ష విధించటం ప్రజాస్వామ్యం మీద దాడిగా ఇమ్రాన్ ఖాన్ వర్ణించాడు.ప్రధానిగా విదేశీ పర్యటనలు జరిపినప్పుడు అక్కడ ప్రభుత్వాలు అందచేసిన కానుకల వివరాలను వెల్లడించకుండా అక్రమాలకు పాల్పడినట్లు కేసు దాఖలు చేశారు. తాను చెప్పేది వినకుండా శిక్ష విధించారని ఖాన్ పేర్కొన్నాడు.




ఎం. కోటేశ్వరరావు

2018 జూలై 25న జరిగిన ఎన్నికలలో 31.82శాతం ఓట్లు 342స్థానాలకు గాను 149తెచ్చుకొని పెద్ద పార్టీగా ఎన్నికై స్వతంత్రులు, చిన్న పార్టీల వారి మద్దతుతో ఇమ్రాన్‌ఖాన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. ఈఏడాది మే నెలలో జరిగిన సర్వే ప్రకారం పాక్ ఎన్నికల్లో 45శాతం ఓట్లతో ఇమ్రాన్‌ఖాన్ నేతృత్వంలోని పాకిస్థాన్ తెహరిక్ పార్టీ(పిటిఐ) ముందున్నట్లు తేలింది. తరువాత 22, 13శాతాలతో ముస్లింలీగ్, పీపుల్స్ పార్టీ ఉంది. పాక్ జాతీయ అసెంబ్లీలో ఈ ఏడాది 336 స్థానాలున్నాయి. వీటికి మూడు పద్ధతుల్లో సభ్యులను ఎన్నుకుంటారు. సాధారణ స్థానాల్లో మన దేశంలో మాదిరి 266 నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతాయి. వాటిలో రాష్ట్రాలలో వచ్చిన స్థానాలను బట్టి దామాషా ప్రాతిపదికన మహిళలకు రిజర్వుచేసిన 60స్థానాలను కేటాయిస్తారు. మరో పదింటిని మొత్తంగా వచ్చిన సీట్లలో దామాషా ప్రాతిపదికన ముస్లిమేతరులుకు అవకాశమిస్తారు. గత ఎన్నికలలో మొత్తం 14పార్టీలకు ప్రాతినిధ్యం వచ్చింది. ఇమ్రాన్ ఖాన్‌ను జైలుకు పంపటం, అనర్హుడిగా ప్రకటించటంతో వచ్చే ఎన్నికల్లో ఏం జరగనుందనేది ఆసక్తికరంగా మారింది. ఏ పార్టీ అధికారానికి వచ్చినా అది పాక్ మిలిటరీ కనుసన్నలలో నడవాలనేది గత 76సంవత్సరాల అనుభవం వెల్లడించింది. పాక్ మిలిటరీ అమెరికా కీలుబొమ్మగా ఉందని, అమెరికాను వ్యతిరేకించే శక్తులను సహించరని తాజాగా ఇమ్రాన్‌ఖాన్ పదవీచ్యుతి ఉదంతంలో కూడా తేటతెల్లమైంది. పాకిస్థాన్‌ను పక్కన పెట్టి మనదేశాన్ని అమెరికా చంకనెక్కించుకుందన్న ప్రచారం కూడా వాస్తవం కాదని, చైనాను దెబ్బతీసేందుకు గాను మనతో వ్యవహరిస్తోందని అమెరికాలో పాక్ రాయబారి అసాద్ మజీద్ ఖాన్ తమ ప్రభుత్వానికి పంపిన వర్తమానం వెల్లడించింది.

ఇమ్రాన్ ఖాన్ పదవీచ్యుతి వెనుక అమెరికా హస్తం ఉన్నట్లు అమెరికాకు చెందిన ఇంటరెసెప్ట్ అనే మీడియా సంస్థ తనకు దొరికిన పాక్ అధికారిక పత్రాలను ప్రచురించింది. ఆ పత్రం వాస్తవమైనదే అని ఇమ్రాన్ ఖాన్ తరువాత పదవిలోకి వచ్చిన షెహబాజ్ షరీఫ్ అంగీకరించాడు. ఉక్రెయిన్ సంక్షోభంపై పాకిస్థాన్ తటస్థ వైఖరిని తీసుకోవటాన్ని రష్యా అనుకూల వైఖరిగా అమెరికా పరిగణించింది. ఉక్రెయిన్‌కు మద్దతుగా పాక్ నిలవాలని అంతకు ముందే ఐరోపా దేశాల రాయబారులు బహిరంగంగా పిలుపు నిచ్చారు. గతేడాది మార్చి 6న అమెరికా-పాక్ అధికారుల సమావేశం జరిగింది. దానికి ఒక రోజు ముందే ఇమ్రాన్ ఖాన్ ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఐరోపా రాయబారుల మీద స్పందిస్తూ "మేము మీకేమైనా బానిసలమా? మా గురించి మీరేమనుకుం టున్నారు? మేం బానిసలమని, మీరేమి కోరితే వేమది చేయాలని అనుకుంటున్నారా? మేము రష్యా స్నేహితులం, మేము అమెరికాకూ స్నేహితులమే, మేము చైనా, ఐరోపాకూ స్నేహితులమే, మేము ఎవరి కూటమిలోనూ లేము" అని స్పష్టం చేశాడు. ఈ మాటలు అమెరికా అహాన్ని దెబ్బతీశాయి. దశాబ్దాల తరబడి తమ కనుసన్నల్లో నడుస్తున్న పాకిస్థాన్ ఇలా మాట్లాడటమా అని రగిలిపోయింది. అప్పటికే అమెరికా రంగంలోకి దిగిన అంశం గురించి తెలుసుకున్న కారణంగానే ఇమ్రాన్‌ఖాన్ ఇలా బహిరంగంగా స్పందించారన్నది స్పష్టం.

పాక్-అమెరికా అధికారులు సమావేశమైన నెల రోజుల తరువాత ఖాన్ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు, పదవి నుంచి తప్పించారు. అప్పటి నుంచి కొద్ది రోజుల్లోనే పాక్ విదేశాంగ వైఖరి మారిపోయింది. ఉక్రెయిన్ వివాదంలో అమెరికా, ఐరోపా పక్షాన చేరింది. అంతే కాదు, ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, మందుగుండును తయారు చేసి పంపుతున్నది. ఆగస్టు 13న వచ్చిన వార్తల ప్రకారం అమెరికాతో పాకిస్థాన్ ఒక రక్షణ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. దాని ప్రకారం సంయుక్త మిలిటరీ విన్యాసాలు, శిక్షణ, మిలిటరీ పరికరాల సహకారం ఉంటుంది. గత ఏడాది ఏప్రిల్ పదిన ఇమ్రాన్ ఖాన్ పదవి కోల్పోయారు. అప్పటి వరకు 2018 నుంచి ఉన్న నిషేధాన్ని సడలించి అదే ఏడాది సెప్టెంబరు నెలలో 45 కోట్ల డాలర్లతో పాకిస్థాన్ వద్ద ఉన్న అమెరికా గతంలో అమ్మిన ఎఫ్ 16 యుద్ధ విమానాలను నవీకరించేందుకు అమెరికా ఒప్పందం చేసుకుంది. దానికి ఉగ్రవాదం మీద పోరుకు సిద్ధంగా ఉండేందుకు అని సాకు చెప్పారు. నిజానికి ఉగ్రవాదుల మీద విమానాలతో దాడి చేసి నిర్మూలించిన చరిత్ర పాకిస్థాన్‌కు గానీ అమెరికాకు గానీ లేదు. ఇరుగుపొరుగున ఉన్న దేశాలలో ఒక్క మన మీదనే పాక్ గతంలో యుద్ధానికి దిగింది. ఇప్పుడు ఏ ఇతర దేశం మీద అది పోరుకు దిగే అవసరమూ లేదు, అలాంటి ఆలోచనా లేదు. అవసరమైతే ఆ విమానాలు మన మీద దాడికే అన్నది స్పష్టం. అది అమెరికాకు తెలియందీ కాదు.

ఇక పాక్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం గురించి చూస్తే ఇమ్రాన్ ఖాన్ మీద ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గితే అంతకు ముందు ఖాన్‌కు మద్దతు ఇచ్చిన వారందరినీ క్షమించి వేస్తామని అమెరికా అధికారి చెప్పినట్లు పాక్ రాయబారి పంపిన వర్తమానంలో ఉంది. అవిశ్వాస తీర్మాన సమయానికే పాక్ మిలిటరీతో అధికార పార్టీ వివాదంలో ఉంది. పాక్ రాయబారి అసాద్ మజీద్ ఖాన్‌తో జరిపిన సమావేశానికి దక్షిణ, మధ్య ఆసియా వ్యవహారాల అమెరికా సహాయ మంత్రి డోనాల్డ్‌లు, మరో అధికారి వచ్చారు. ఆ సమావేశంలో డోనాల్డ్‌లు మాటల సారం ఇలా ఉంది. ఉక్రెయిన్ అంశంలో పాక్ వైఖరి అమెరికా, ఐరోపాకు ఆందోళన కరంగా ఉంది. తటస్థం అని చెప్పుకోవచ్చుగాని



> పాక్-అమెరికా అధికారులు సమావేశమైన నెల రోజుల తరువాత ఖాన్ ప్రభుత్వం మీద అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు, పదవి నుంచి తప్పించారు. అప్పటి నుంచి కొద్ది రోజుల్లోనే పాక్ విదేశాంగ వైఖరి మారిపోయింది. ఉక్రెయిన్ వివాదంలో అమెరికా, ఐరోపా పక్షాన చేరింది. అంతే కాదు, ఉక్రెయిన్‌కు అవసరమైన ఆయుధాలు, మందుగుండును తయారు చేసి పంపుతున్నది. ఆగస్టు 13న వచ్చిన వార్తల ప్రకారం అమెరికాతో పాకిస్థాన్ ఒక రక్షణ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. దాని ప్రకారం సంయుక్త మిలిటరీ విన్యాసాలు, శిక్షణ, మిలిటరీ పరికరాల సహకారం ఉంటుంది.

అలా కనిపించటం లేదు. ప్రధాని మీద అవిశ్వాస తీర్మానం నెగ్గితే రష్యా పర్యటనను కేవలం ప్రధాని తీసుకున్న నిర్ణయంగా పరిగణించి మిగతా అందరినీ అమెరికా క్షమించి వేస్తుంది. లేకుంటే గట్టిగా వ్యవహరించాల్సి వస్తుంది. ఐరోపా దీన్ని ఎలా చూస్తుందో చెప్పలేం, నేననుకోవటం వారి స్పందన కూడా ఇలాగే ఉంటుంది. ఖాన్ గనుక అధికారంలో గనుక కొనసాగితే ఐరోపా, అమెరికా అతన్ని ఒంటరిపాటు చేస్తాయి. అమెరికా అధికారి మాట్లాడిన దాని మీద పాక్ రాయబారి స్పందన సారం ఇలా ఉంది. అమెరికా నేతల నుంచి ఎలాంటి స్పందన, సంప్రదింపులు లేవు. దీన్ని బట్టి మారు మాట్లాడకుండా మీకు అవసరమైన వాటన్నింటికీ పాకిస్థాన్ మద్దతు పలుకుతుందనే భావనలో మీరున్నట్లు, మమ్మల్ని ఖాతరు చేయటం లేదని మావారు అనుకున్నారు. ఉక్రెయిన్-రష్యా పోరు మన సంబంధాల మీద ప్రభావం చూపదు. దీని మీద లూ మాట్లాడుతూ మీరు అనుకుంటే అనుకున్నారు కొంత నష్టం జరిగినా అదేమీ పెద్దది కాదులే. ఖాన్‌ను సాగనంపిన తరువాత మన సంబంధాలు తిరిగి మామూలు స్థితికి చేరతాయి. ఇప్పటికే కొంత దెబ్బ తగిలింది. కొద్ది రోజుల్లో మీ దేశ రాజకీయ పరిస్థితి మారుతుందో లేదో చూద్దాం. మారితే ఈ సమస్య గురించి మాకు పెద్ద విబేధాలేమీ ఉండవు, లేదో దీని సంగతి తేల్చుకోవాల్సి ఉంటుంది. ఎలా అదుపులోకి తేవాలో నిర్ణయిస్తాం అన్నాడు. ఈ సమావేశం జరిగిన తరువాత మార్చి 8న అవిశ్వాస తీర్మానం పెట్టారు. నెల రోజుల తరువాత అమెరికా జోక్యం గురించి ఇమ్రాన్ ఖాన్ బహిరంగంగానే తన మద్దతుదారులతో సభలో చెప్పాడు. అయితే తమ జోక్యం అన్నది ఆరోపణ తప్ప వాస్తవం కాదని అమెరికా ఖండించింది.

పాక్ రాయబారి పంపిన వర్తమానం గురించి అనధికారికంగా వెల్లడి కావటంతో పత్రికల్లో చర్చ మొదలైంది. ఇమ్రాన్ ఖాన్‌కు జనంలో ఆదరణ పెరిగింది, అమెరికా, ఐరోపా వ్యతిరేకత కనిపించింది. దాంతో మిలిటరీ రంగంలోకి దిగింది. అధికారిక రహస్యాలను వెల్లడించినా, ప్రచురించినా, మిలిటరీని విమర్శించిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ఎలాంటి వారంట్లు లేకుండానే తనిఖీలు చేస్తామని, దీర్ఘకాల జైలు శిక్షలుంటాయని, రాజకీయ, పౌర అంశాల్లో మిలిటరీ అధికారులకు అపరిమిత అధికారాలను ఇస్తున్నట్లు హెచ్చరికలను జారీ చేసింది. ఇమ్రాన్ ఖాన్‌కు మద్దతుగా రాసినా, చివరికి అతని పేరును పదే పదే ప్రస్తావించినా సంగతి తేలుస్తామని మీడియా సంస్థలకు వర్తమానాలు పంపినట్లు వార్తలు వచ్చాయి. అంతే కాదు ఖాన్ మద్దతుదారుగా భావిస్తున్న ఒక ప్రముఖ జర్నలిస్టు అర్షాద్ షరీఫ్ ఈ ఆంక్షలతో దేశం విడిచి వెళ్లాడు. అక్టోబరు నెలలో నైరోబీలో అతన్ని కాల్చి చంపారు. ఎలా, ఎందుకు జరిగిందో ఇంతవరకు వెల్లడికాలేదు. మరో జర్నలిస్టు ఇమ్రాన్ రియాజ్ ఖాన్‌ను మే నెలలో ఒక విమానాశ్రయంలో అరెస్టు చేశారు. అతని ఆచూకీ ఇంతవరకు వెల్లడి కాలేదు. గతేడాది నవంబరులో అసలు ఇమ్రాన్ ఖాన్ మీదనే జరిగిన హత్యాయత్నంలో ఒక మద్దతుదారు మరణించిన సంగతి తెలిసిందే.

పాక్ రాయబారి వర్తమానంలో మన దేశం గురించి కూడా అమెరికా-పాక్ మధ్య జరిగిన సంభాషణల్లో కొన్ని అంశాలు చోటుచేసుకున్నాయి. పాక్ రాయబారి డోనాల్డ్ లూ తో దీని గురించి మాట్లాడిన అంశాలు ఇలా ఉన్నాయి... అమెరికా-భారత్ సంబంధాల గురించి సెనెట్ సబ్ కమిటీ సమావేశంలో మీరు మాట్లాడిన తీరు చూస్తే భారత్, పాకిస్థాన్ పట్ల భిన్న ప్రాతిపదికలను అనుసరిస్తున్నట్లు ఉంది. భద్రతా మండలి, ఐరాస సమావేశానికి భారత్ గైర్హాజరు గురించి ఈ వైఖరి స్పష్టంగా కనిపించింది. వారి పట్ల ఒక వైఖరి మా పట్ల మరో వైఖరి ఎందుకు? భారత్ కంటే మా నుంచి మీరు ఎక్కువ ఆశిస్తున్నట్లు, ఎక్కువ ఆందోళన చెందినట్లు కనిపిస్తోంది. దీని మీద డోనాల్డ్ స్పందిస్తూ చైనాలో ఏం జరుగుతోందనే దాన్ని బట్టి అమెరికా-భారత్ సంబంధాలు ఉంటాయి. దానితో పాటు మాస్కోతో భారత్‌కు సన్నిహిత బంధం ఉంది. ఉక్రెయిన్ నుంచి భారత విద్యార్థులు వెలుపలికి వచ్చిన తరువాత భారత వైఖరిలో మార్పు ఉంటుందని నేను అనుకుంటున్నాను అన్నాడు. మొత్తం మీద చూస్తే అమెరికా తన అవసరాలకోసం ఎంతకైనా తెగిస్తుందని, ఏ దేశ అంతర్గత వ్యవహారాల్లోనైనా జోక్యం చేసుకుంటుందని పాక్ పరిణామాలు వెల్లడి స్తున్నాయి. వాటి నుంచి మనం పాఠాలు నేర్చుకుంటామా?

సెల్:8331013288



మొగలుల పాలన అనంతరం ఈస్ట్ ఇండియా కంపెనీ... తదుపరి బ్రిటిష్ పాలనలో బానిసత్వం... దేశంలో అనేక మంది ప్రాణ త్యాగం... ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం. అది ఏడున్నర దశాబ్దాలు దాటి దేశం 77వ స్వాతంత్ర్య దినోత్సవంలోకి నిన్న అడుగుపెట్టింది. అయితే తెల్లదొరల నుంచి పోరాడి సాధించుకున్న దేశంలో మన స్వాతంత్ర్య సమర యోధుల ఆశయాలు, స్వాతంత్ర్య లక్ష్యాలు నెరవేరాయా...! అందరికీ రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయా...! దేశం దేదీప్యమానంగా వెలుగొందిపోతుందనే కేంద్ర పాలకులు చెబుతున్న మాటలు వాస్తవమేనా...! దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని ఊకదంపుడు ఉపన్యాసాల నిజ స్వరూపం ఏమిటి..!? ఇవన్నీ దేశ ప్రజలు ఇప్పుడు చర్చించాల్సిన అంశాలే.

దేశం వెలిగిపోతుందా..?

తాజాగా 2022-23 సంవత్సర కాలంలో అనేక అంతర్జాతీయ సంస్థలు అనేక అంశాలపై అధ్యయనం చేసి, ర్యాంకులు ప్రకటించారు. 'ఆకలి సూచీ'లో 107వ స్థానంలో భారత్ నిలుచుట బాధాకరమైన విషయం. మూడు పూటలా తిండిలేని వారు దేశంలో కోకొల్లలు. నేటి కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేండ్ల పాలనలో పౌరహక్కుల ఉల్లంఘనలు పెరిగిపోయాయని "ఆమ్నెస్టీ" వంటి అంతర్జాతీయ సంస్థలు తరచూ పేర్కొంటున్నాయి. 'పౌర స్వేచ్ఛ సూచీ'లో నేడు 150వ స్థానంలో ఉండటం గమనార్హం. కనీసం భారత రాజ్యాంగం ప్రకారం మన హక్కులను, సాధక బాధకాలు ప్రభుత్వాలకు చెప్పుకునే ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా నేటి ప్రభుత్వాలు ఉండటం శోచనీయం 'లింగ సమానత్వం సూచీ'లో 135వ స్థానంలో, 'ఆరోగ్యం, మనుగడ' సూచీలో 146వ స్థానంలో ఉన్నాం. ఇక ప్రపంచంలో సుమారు ఐదు కోట్ల మంది బానిసత్వంలో మగ్గిపోతున్నారు అని సర్వేలు చెబుతుండగా, వీరిలో సుమారు 1.1కోట్లమంది భారతదేశంలోనే ఉన్నట్టు తెలుస్తోంది. అభివృద్ధి అంటే కంటికి కనపడే నాలుగు విమానాశ్రయాలు, ఆరు జాతీయ రహదారులు, వందేభారత్ రైళ్లు కాదని, ప్రతీ ఒక్కరికీ 'కూడు, గుడ్డ, నివాసం' అందించుటయే అని ఇకనైనా పాలకులు గ్రహించాలి. నేటికీ కనీసం తాగేందుకు మంచినీరులేని ఆవాసాలెన్నో ఉన్నాయి. అవి మన దారిద్ర్యాన్ని పదేపదే గుర్తుచేస్తున్నాయి. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే వారధిగా ఉన్న పత్రికలు కూడా నేడు సమాజంలో స్వేచ్ఛగా లేవు. 'పత్రికా స్వేచ్ఛ' సూచీలో 161వ స్థానంలో దేశం నిలిచింది.

విదేశాల్లో మగ్గుతున్న నల్లధనాన్ని వెలికితీసి ప్రతీ ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు జమచేస్తామని అధికారంలోకి వచ్చిన నేటి కేంద్ర పాలకులు, ఆ దిశగా ఏ చర్యలు తీసుకున్నారో దేశానికి తెలపాలి. అవినీతిని నిర్మూలించి స్వచ్ఛ పాలన అందిస్తామని చెప్పి అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని అక్కున చేర్చు కుంటున్నారు. ఎదురు ప్రశ్నించేవారిని, ప్రతిపక్ష పార్టీలు, నాయకులపై తమ ఆధీనంలో ఉన్న ఈడి, ఐటి, సిబిఐ వంటి సంస్థలతో దాడులు చేయడం జరుగుతుంది. అందుచేతనే 'అవినీతి సూచీ'లో దేశం 85వ స్థానం, దుర్భరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్న 157 దేశాల్లో 'దయనీయ సూచీ'లో 103వ స్థానంలో ఉండుట గమనార్హం. సైన్యానికి కేటాయించే నిధుల్లోనూ కోత విధిస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగ స్థానంలో కాంట్రాక్టు (ఫిక్స్ టైం) ఉద్యోగ నియామకాలు 'అగ్నివీర్' ప్రవేశపెట్టారు. సైన్యానికి అవసరమైన బూట్లు, వస్త్రాలు కూడా అందరికీ అందటం లేదనే వార్తలు వస్తున్నాయి. అందుచేతనే 33వ స్థానంలో నిలిచింది. దేశం అభివృద్ధి చెందాలంటే ఎగుమతులు పెరగాలి. పరిశ్రమలు స్థాపించాలి. దీనికి విరుద్ధంగా భారతదేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను పరిశ్రమలను దశల వారీగా మూసేస్తూ, కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయటం యథేచ్ఛగా కొనసాగుతోంది.

మానవ వికాసం, నైపుణ్యాలు అంశాలు ఆధారంగా ఇచ్చే 'మానవ అభివృద్ధి సూచిక(హెచ్‌డిఐ)'లో 132వ స్థానంలో మన భారత్ నిలిచింది. ఇదే అంశంలో దాదాపు మన దేశ జనాభా కలిగిన చైనా 79వ స్థానంలో ఉండటం గమనార్హం. పనిచేయగల సామర్థ్యం, ఉత్సాహం ఉన్న మన యువతికి, తగినన్ని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకపోవడం వల్ల, ప్రస్తుతం 8.11నిరుద్యోగ రేటుతో 'ప్రపంచ నిరుద్యోగిత' సూచీలో 117వ స్థానంలో నిలిచింది. అధికారంలోకి వస్తే ఏడాదికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న హామీ ఏమైంది? ఈ తొమ్మిదేండ్ల పాలనలో దేశంలో ఎంత మందికి రెగ్యులర్ ఉద్యోగాలు ఇచ్చారో పంద్రాగస్టు వేడుకల సందర్భంగా వాస్తవాలు తెలియజేస్తే మంచిదే కదా! భవిష్యత్తులో ప్రపంచంలోనే అతిపెద్ద 3 లేదా 4వ ఆర్థిక వ్యవస్థగా, 500 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ రూపొందుతుందని నోరూరించే మాటలు ఎంత వరకూ సాధ్యమో వేచి చూడాలి...!? 'ఎక్స్‌పోర్ట్ సూచీ'లో ఎగుమతులు కూడా బలహీనంగా ఉండటం వల్ల భారత్ 15వ స్థానంలో ఉంది. ప్రస్తుతం దేశ జీడీపీ 277లక్షల కోట్ల రూపాయలని అంచనా. అయినా తలసరి జీడీపీ రూ.6లక్షలు దాటకపోవడంతో 'తలసరి జీడీపీ సూచీ'లో భారత్ 127వ స్థానంలో నిలిచింది.

142 కోట్ల పైబడి జనాభా ఉన్న నేటి భారతదేశంలో సుమారు 40కోట్ల మంది ప్రజలు పేదరికంలో బతుకులీడుస్తున్నారు. ప్రభుత్వాలు ఓట్లు దండుకునే క్రమంలో అనేక హామీలు గుప్పిస్తున్నారు తప్పా పేద, మధ్య తరగతి ప్రజల జీవితాలు మెరుగుపడే విధానాలకు పునాదులు వేయడం లేదు. అందరికీ విద్య, వైద్యం అందించేందుకు ప్రభుత్వాల కృషి నామమాత్రంగా ఉంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలే పాలకులు ఆలోచించాలి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి. లేనట్లయితే ఇప్పుడు భారత్ పేదరికం సూచిలో 79వ స్థానంలో ఉన్న విధంగానే మళ్లీ ఉంటుంది. మనం 77వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపు కుంటున్నట్టుగానే 78లోకి అడుగుపెడతాం. మార్పు ఏమీ ఉండదు.

- ఐ.ప్రసాదరావు, సెల్:6305682733

76ఏండ్ల స్వాతంత్ర్య ఫలాలు ఎవరివి?

'తీరని ప్రాథమిక అవసరాలు, పేదరికం, అసమానతల మధ్య ఏ ప్రజాస్వామ్యమైనా ఎక్కువ కాలం మనలేదు' అని నెహ్రూ అన్నారు. మనం ప్రతినిత్యం ఒక మాట వింటుంటాం 'మనది ఘనత వహించిన ప్రజాస్వామ్యం' అనే మాట. పాలక వర్గాల అనుకూల కుహన మేధావులు అలసిపోకుండా ఈ ప్రజాస్వామ్యాన్ని పొగుడు తూనే ఉంటారు. ఇది నిజంగా ప్రజాస్వామ్య మేనా? అని నిశితంగా పరిశీలిస్తే ఇది ధనవంతులు, పెద్ద పెద్ద కార్పొరేట్లకే ప్రజాస్వామ్యమని తేలిపోతుంది. ఒక కఠినమైన వాస్తవం ఏమిటంటే... ఎవరి సేద్యంతో ఈ భూమి తడిసి దేశం నిర్మాణమైందో ఆ ప్రజల్ని దోచుకుంటూ, దోపిడీ వర్గాలు, పాలక వర్గాలు అనుభవిస్తున్న స్వతంత్రం, దశాబ్దాలుగా వ్యవస్థీకృతం చేస్తూ వచ్చిన హింసను అహింసగా చెలామణి చేస్తున్న స్వతంత్రం. చిన్న పాట ప్రశ్నను, ధిక్కారాన్ని, సంఘాన్ని, సమరాన్ని అసలు అడగటానికి ఒక చోట కలుసుకోవటాన్ని కూడా సహించలేని స్వాతంత్ర్యం మనది. ఉఛ్వాస నిశ్వాసలకు పరిమితులు విధించి భయకంపితం చేసి మానవ సారాన్ని నిస్సారం చేసే స్వతంత్రం మనది. అందుకే మహా శ్వేతాదేవి ఈ ప్రజాస్వామ్యాన్ని 'విధ్వంస స్వామ్యం' అన్నారు. పాలకుల విధ్వంసక విధానాలను ప్రశ్నించే వారికి దేశంలో రక్షణ లేకుండా పోయింది. గోవుకు ఉన్న రక్షణ మనిషి బతుక్కి లేకుండా పోయింది. గోవు జాతియత, దేశభక్తి, సంస్కృతి పేరుతో రాజకీయాలు నడుస్తున్నాయి. కులం, మతం ఓట్లు రాల్చే సాధనాలుగా మారిపోయాయి. స్వతంత్ర రాజ్యాంగ వ్యవస్థలు (ఉదా:న్యాయవ్యవస్థ) స్వతంత్రంగా పనిచేసే పరిస్థితి కోల్పోయాయి. దేశంలో సైన్స్‌పై దాడి జరుగుతోంది. అయినా శాస్త్రవేత్తలు దీనిపై నోరుమెదపలేని స్థితి. కల్బుర్గీ, గోవింద పన్సారే, దభోల్కర్, గౌరి లంకేశ్ లాంటి హేతువాదులు, మేధావులు, జర్నలిస్టులు హత్యలకు గురయ్యారు. ఈ ఉదంతాలపై దర్యాప్తుల్లో పురోగతి లేకపోవటాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన పిటీషన్లను విచారిస్తూ ముంబాయి హైకోర్టు ఘాటుగా స్పందిస్తూ ఇలా వ్యాఖ్యానించింది... "ఎవరు మాట్లాడ లేని, ఎవరూ స్వేచ్ఛగా సంచరించలేని ఒక విషాదకర దశను దేశం చూస్తున్నదని న్యాయస్థానం మాట్లాడిందంటే పరిస్థితి ఎంత దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో జరుగుతున్న ఎన్‌కౌంటర్లు, లాకప్‌డెత్‌లు తెంపు లేకుండా మహిళలు, చిన్నపిల్లలపై జరుగుతున్న లైంగిక దాడులు మనదేశ ప్రతిష్టను మసక బారుస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చి నిన్న ఆగష్టు15కి 76సంవత్సరాలు పూర్తవుతాయి. ఇప్పటికి సమాజంలో ప్రజల కోణంలో అభివృద్ధి జరిగిందా? అంటే లేదని చెప్పాలి. ఇన్నేండ్లుగా మన మువ్వెన్నల జెండా రెపరెపలాడుతూ ఎగురుతూనే ఉంది. చెయ్యెత్తి జైకొడుతున్నాం. సెల్యూట్ చేస్తున్నాం, నిండుగా మనసులో గౌరవం నింపుకున్నాం, జాతీయగీతం ఆలపిస్తున్నాం. సగర్వంగా జాతీయోద్యమం గురించి, భగత్‌సింగ్ సుఖదేవ్, రాజ్‌గురు, ఆజాద్, అల్లూరి సీతా రామరాజు లాంటి త్యాగధనుల దేశ భక్తి గురించి, వారి వీరోచిత పోరాటాల గురించి పిల్లలకు చెబుతున్నాం. ఎంతో సాధించామని, ఇంకెతో సాధించాల్సినది ఉందని చెప్పుకుంటున్నాం.



ఎల్. అరుణ
9705450705

మిఠాయిలు పంచుకొని మువ్వెన్నల జెండాను గుండెకు హత్తుకొని సంబరపడుతున్నాం. కాని స్వాతంత్ర్య ఫలాలు అందరికి అందలేదనే విషయం గుర్తుకొస్తే గుండె బరువెక్కుతుంది. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, దేశ సంపదంతా కొద్దిమంది దగ్గర కేంద్రీకృతం కావటం, కోట్లాది మందికి కనీసం ప్రాథమిక అవసరాలు కూడా దక్కని స్థితి. జల్, జమీన్, రోటీ, కపడ, మకాన్, విద్య వైద్యం, ఉద్యోగం వంటి మౌలిక అవసరాలు ప్రజలకు



దక్కులేదు. ఇది మన కండ్లముందు కనిపిస్తున్న దృశ్యం. ఏడున్నర దశాబ్దాల స్వతంత్ర భారతం అంగీకరించి తీరాల్సిన చేదునిజం.

రాజకీయ పార్టీలు మారుతున్నాయి. నాయకులూ మారుతున్నారు. కానీ ప్రజల బతుకులు మారటం లేదు. సామాన్యుడు బతుకుపోరులో నిత్యం ఓడిపోతూనే ఉన్నాడు. నాటి ఇందిరా నినాదం 'గరీబీ హఠావో' మొదలు నేటి మోడీ నినాదం 'సబ్ కా సాద్ సబ్‌కా వికాస్' వరకు ఆకర్షణీయ నినాదాలే తప్ప ప్రజలకు జరిగేదేమీ లేదు. ప్రపంచంలోనే పోషకాహారం లభించని జనాభా భారతదేశంలోనే అధికంగా ఉన్నదని ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయ సంస్థ తేల్చి చెప్పింది. మన జనాభాలో 14.5శాతం జనాభాకు పోషకాహారం అందటం లేదని, 19కోట్ల మంది ప్రతిరోజూ ఆకలితో నిద్రిస్తారని, ఐదేండ్లలోపు వయస్సున్న మన పిల్లలు 25శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. పోషకాహార లోపంతో ఉంటూ వ్యాధుల భారిన పడుతున్నారని, కొందరు మరణిస్తున్నారని సంస్థల గణాంకాలు పేర్కొంటున్నాయి. మోడీ ప్రభుత్వం శివాజీ విగ్రహానికి పెడుతున్న ఖర్చు రూ.3,600కోట్లు కాగా, పిల్లల పోషకాహారం కోసం పెడుతున్న ఖర్చు 126కోట్లు అంటే విగ్రహాలకు ఇస్తున్న ప్రాధాన్యత ఈ దేశ భావిపౌరులకు లేదన్నమాట.

దేశంలో పట్టణ పేదల బతుకులు నానాటికి దుర్భరమవుతున్నాయి. ప్రభుత్వాలు, విద్య, ప్రజారోగ్యం, ఉపాధి రంగాలకు తగిన కేటాయింపులు చేయనందున సామాన్య ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందటం లేదు. నిప్పులు చిమ్ముతూ నింగికి దూసుకెళు తున్న రాకెట్లు, వాయువేగంతో పరుగులెడుతున్న బుల్లెట్ రైళ్లు, వైఫై హంగులతో మిరుమిట్లు గొలుపుతున్న ఆకాశ హర్మ్యాలు మోడీ, కేంద్ర మంత్రులు పలుకుతున్న అభివృద్ధి ప్రగల్భాలు. ఇవన్నీ ఉత్తర కుమార ప్రగల్భాలేనని గణాంకాలు, సర్వేలు తెలియ జేస్తున్నాయి. దేశ వాస్తవ ఆర్థిక స్థితి సంక్షోభంలో ఉందని, అంతులేని అరాచకం... తిరోగమనంలో ఆర్థిక వ్యవస్థ, ఆర్థిక నేరస్తులకే 'అచ్చేదిన్' అని దేశంలో మెజారిటీ ప్రజానీకం మనోగతం కూడా ఇదేనని రిజర్వుబ్యాంకు ఇటీవల నిర్వహించిన వినియోగదారుల విశ్వాస సర్వే తేల్చి చెప్పింది. భారతదేశంలో 69శాతం ప్రజానీకం గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. 60శాతం పైగా ప్రజలు మన ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన వ్యవసాయరంగంపై ఆధారపడి ఉన్నారు. 1991 నుంచి అమలులోకి వచ్చిన ప్రపంచీకరణ (సరళీకరణ) విధానాల వలన వ్యవసాయరంగం క్రమేపీ సంక్షోభంలోకి నెట్టబడుతోంది. లక్షల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశం క్రమంగా ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్‌ల కబంధ హస్తాల్లోకి కూరుకుపోయింది. ఫలితంగా విదేశీ బహుళ జాతి సంస్థలు, మరోవైపు దేశీయ కార్పొరేట్లు రైతును నిలువునా దోచేస్తున్నారు. కౌలు దారులు, వ్యవసాయ కూలీలకు పనులులేక పస్తులతో పొట్ట చేతపట్టుకొని సొంత ఊర్లు వదిలి, పట్టణాలకు వలసపోయి అడ్డకూలీలుగా మారి అర్థాకలితో పట్టణ మురికివాడల్లో కునారిల్లు తున్నారు.

హిందూ, ముస్లింల మధ్య విద్వేషాన్ని రాజేయటం ద్వారా మోడీ సర్కార్ ఈ ఆర్థిక సంక్షోభ సవాళ్లను కప్పిపుచ్చుకోవాలని చూస్తోంది. కాబట్టి ఈ విద్వేష రాజకీయ కుట్రలను ప్రజలు సమగ్రంగా అర్థం చేసుకోవాలి. ఈ విషయాలన్ని తెరచిచూస్తే ఈ దేశ ప్రజలకు నిజమైన స్వేచ్ఛ, స్వతంత్ర్యాలు రాలేదనేది వాస్తవం. నిజానికి భారతదేశం పేదదేశం కాదు. కానీ తీరని దారిద్ర్యం అనుభవిస్తున్న పేద ప్రజల దేశం. అపారమైన వనరులు, జీవనదులు, కష్టించి పనిచేసే ప్రజలు ఉండి కూడా ఈ దేశం ఇంత వెనుకబడి ఉండటానికి ప్రధాన కారణం ప్రజలకు కావలసిన రాజకీయ, ఆర్థిక వ్యవస్థలు ఇక్కడ మొదటి నుండి లేకపోవటం. ప్రజలకు కావలసిన ప్రజా ప్రత్యామ్నాయ విధానాలు ఇక్కడ అభివృద్ధి కావాలి. ప్రగతిశీలక శక్తులు, చోదక శక్తులైన రైతాంగం, కార్మిక, విద్యార్థి శక్తులను ఒక్కతాటిమీదకు తెచ్చి ప్రజల్ని ఎడ్యుకేట్ చేసుకుని, మరో నూతన స్వాతంత్ర్య పోరాటం ద్వారా మనిషిని మనిషి దోచుకొని, వ్యక్తిగత ఆస్తికి తావులేని నవభారత్‌ను నిర్మించుకోవాలి.

అవన్నీ సమకూరాయా?



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్వాతంత్ర్యం వస్తే లభిస్తాయనుకున్నవన్నీ సమకూరాయా? లేదా? అనే విషయాలను సమీక్షించుకోవాల్సిన అవసరముందని తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఆనందాచారి సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో 'లౌకిక భారతం - మత సామరస్యం' అనే అంశంపై మంగళవారం కవి సమ్మేళనం నిర్వహించారు. తెలంగాణ సాహితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తంగిరాల చక్రవర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆనందాచారి మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి 76 ఏండ్లు పూర్తవుతున్న సందర్భంలో, విజయోత్సవం ఆనందంగా

- సమీక్షించుకుందాం... :

కవి సమ్మేళనంలో కె.ఆనందాచారి

జరుపుకుంటూనే సమీక్ష జరుపుకోవడం, పున:సమీక్ష చేసుకుని కర్తవ్యాన్ని నిర్దేశించుకోవడం చాలా ముఖ్యమైన అవసరమని నొక్కి చెప్పారు. స్వాతంత్రం వస్తే లభిస్తాయనుకున్న స్వేచ్ఛ, భద్రత, ప్రజాస్వామ్యం, ఆకలి లేకపోవడం, సమానత్వం, అవసరాలు తీరడం, విద్య, వైద్యం అన్నీ సమకూరాయా? లేదా? అనే విషయాలపై ఆలోచించాలని సూచించారు.

హైదరాబాద్ నగర అధ్యక్షులు ఏబూషి నరసింహ మాట్లాడుతూ మణిపూర్ మండిపోతుంటే మన పాలకులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు. ఇలాంటి సమయాల్లో కవులు , రచయితలు బాధితుల పక్షాన నిలబడాల్సిన అవసరం ఉందని సూచించారు. తెలంగాణ సాహితి రాష్ట్ర నాయకులు అనంతోజు మోహన్ కృష్ణ, సలీమ, ప్రభాకరా చారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కవి సమ్మేళనంలో తుర్లపాటి లక్ష్మి, శాంతా రావు, రామకష్ణ చంద్రమౌళి, శరత్ సుదర్శి, ఎం.రేఖ, మహేష్ దుర్గే, రాజశేఖర్, కౌశిక్, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

జీవితాంతం ప్రజల కోసం పోరాడిన గద్దర్

- టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు
- గద్దర్ కుటుంబ సభ్యులకు పరామర్శ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తన జీవితాంతం ప్రజల కోసం పోరాడిన ప్రజాయుద్ధ నౌక గద్దర్ అని ఆయన మరణంతో తెలుగు రాష్ట్రాల ప్రజలు ఓ మంచి నాయకున్ని కోల్పోయారని టీడీపీ జాతీయ అధ్యక్షులు, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్‌లో గద్దర్ నివాసం ఆయన కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు. అంతకు ముందు గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గద్దర్ తన పాటల ద్వారా ప్రజల కోసం పోరాడారన్నారు. మేం రాజకీయాల్లో ఉండి ప్రజల కోసం పోరాడుతున్నామన్నారు. గద్దర్ తన పాటల ద్వారా ప్రజల సమస్యలపై గళమెత్తారని తెలిపారు. 1997లో గద్దర్‌పై జరిపిన కాల్పుల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేశారని, అది వాస్తవం కాదన్నారు. కాల్పుల అనంతరం గద్దర్ తనను పలుమార్లు కలిశారని చెప్పారు. అప్పట్లో ఆయనకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారాన్ని కావాలన్నా అందించామని తెలిపారు. ఎల్లవేళలా గద్దర్ కుటుంబానికి తాను అండగా ఉంటానన్నారు. ఆయన వెంట టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, అధికార ప్రతినిధి జోష్న, మల్కాజిగిరి కోఆర్డినేటర్, రాష్ట్ర నాయకులు చిత్రాల సంతోష్ సాగర్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, ఐటీడీపీ నాయకులు రవీందర్, హరి కృష్ణ, మల్కాజిగిరి నాయకులు బత్తి నరసింహ గౌడ్, నరేష్ ముదిరాజ్, సందీప్ సాగర్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

దేశానికి ఆదర్శంగా ద.మ.రైల్వే

జీఎమ్ అరుణ్‌కుమార్ జైన్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

దక్షిణ మధ్య రైల్వే దేశానికి ఆదర్శంగా ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందిస్తూ, ఆర్థికంగా పురోగతి సాధిస్తున్నదని జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తెలిపారు. మంగళవారం నాడిక్కడి రైల్ నిలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. జోన్ పరిధిలో భద్రతకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కోవిడ్ తర్వాత దక్షిణ మధ్య రైల్వే సాధించిన విజయాలను వివరించారు.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 59,510	▼	110
22 క్యారెట్లు	- 54,550	▼	100
కిలో వెండి	- 76,000	▼	-----



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 116
రిటైల్ (లైవ్)	రూ. 138
స్కిన్‌తో	రూ. 200
స్కిన్‌లెస్	రూ. 228

ప్రపంచం డిజిటలైనా పుస్తక ప్రాధాన్యం తగ్గదు

- పురోగతికి పుస్తక పఠనం అవసరం : వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- వనపర్తిలో నవతెలంగాణ పబ్లిసింగ్ హౌస్ ప్రారంభం



నవతెలంగాణ- వనపర్తి

ఆధునిక యుగంలో ప్రపంచం మొత్తం డిజిటలైనా పుస్తకం ప్రాధాన్యం తగ్గదని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మంగళవారం నవ తెలంగాణ పబ్లిషంగ్ హౌస్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సాహితీ ప్రియులు తెలంగాణ ఉద్యమంలో ముందు వరుసలో ఉండి ఉద్యమాన్ని నడిపించారన్నారు. పుస్తక పఠనం ద్వారానే ప్రజలకు రాష్ట్ర ప్రత్యేకతపై అవగాహన కలిగిందని చెప్పారు. ఏ దేశమైనా పురోగతి సాధించాలంటే గత చరిత్రను నేటి ఆధునికతను ప్రజలు అర్థం చేసుకోవాలని, అందుకు ఇలాంటి పుస్తక ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని అన్నారు. నేడు యువతీ యువకులు, విద్యావంతులు, శాస్త్రవేత్తలు, సాహితీప్రియుల్లోనూ పుస్తక పఠనం తగ్గిందని, దాన్ని పెంచుకోవడం ద్వారానే నేటి సమాజ స్థితిగతులను, చరిత్రను అర్థం చేసుకోగలమని చెప్పారు. పరిశోధన ఫలాలు, శాస్త్ర సాంకేతిక రంగాల విజ్ఞానాన్ని మరొకరికి చేర్చే సాధనమే పుస్తకమన్నారు. చదువు అంటే కేవలం మార్కులు పట్టాలు గుర్తింపు కోసమే అని చాలామంది భావిస్తున్నారన్నారు. కానీ పుస్తకాల ద్వారా నేటి సమాజాన్ని చదివేవారు, అందులోనూ పుస్తక పఠనం చేసేవారు చాలా తక్కువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో నవ తెలంగాణ పబ్లికేషింగ్ హౌస్ శ్రమకోర్చి సమాజాన్ని ఎంతో కొంత మేల్కొల్పాలన్న లక్ష్యంతో ఈ పుస్తకాల ప్రదర్శన ద్వారా ముందుకెళ్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలు ఏవైనా చిన్న పెద్ద తేడా లేకుండా పుస్తకాల పఠనం చేయాలని సూచించారు. నవ తెలంగాణ పబ్లిషింగ్ హౌస్‌కు మంచి ఆదరణ లభించాలన్నారు. ఎన్నికల తరువాత విద్యావంతులు, మేధావులు, కవులు, కళాకారులు అందర్నీ ఒక చోటికి చేర్చి పుస్తక పఠనంపై అవగాహన కల్పించడంతోపాటు పుస్తకాల కొనుగోలుకు కూడా ప్రయత్నం చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టా అంజనేయులు, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.కృష్ణయ్య, కవి రచయిత జనజ్వాల, నవ తెలంగాణ జనరల్ మేనేజర్ వాసు, మహబూబ్‌నగర్ రీజియన్ మేనేజర్ కార్తీక్, స్టాపర్ పరిపూర్ణం, బాబు, రాము, మన్మోహన్, జితేందర్ గౌడ్ రాధాకృష్ణ, మన్మోహన్, మద్దిలేటి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం

- ఆశ్రమ పాఠశాలలో తలకిందులుగా జెండా..



నవతెలంగాణ- ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్ జిల్లాలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని మామిడిగూడ ఆశ్రమ పాఠశాలలో మామిడిగూడ ఆశ్రమ పాఠశాలలో హెచ్‌ఎం జాతీయ పతాకాన్ని తలకిందులుగా ఎగుర వేశారు.

రైతును ఈడ్చుకెళ్లిన గేదెలు

- తీవ్రంగా గాయపడి మృతి
- గేదెల తాళ్లు కాళ్లకు చుట్టుకోవడంతో..

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ప్రమాదవశాత్తు గేదెల తాళ్లు రైతు కాళ్లకు చుట్టుకోగా.. అవి ఈడ్చుకెళ్లడంతో తీవ్రంగా గాయపడిన రైతు ప్రాణం కోల్పోయాడు. ఈ ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్‌లో మంగళవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన చిట్యాల దేవయ్య(62) వ్యవసాయ పొలం వద్ద గేదెలను కొట్టంలో కట్టేసేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో గేదెల తాళ్లు దేవయ్య కాలుకు చుట్టుకున్నాయి. గేదెలు పరిగెత్తుతూ దేవయ్యను ఈడ్చుకెళ్లాయి. తీవ్రంగా గాయపడిన దేవయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ముల్కనూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆ బిల్లుల పరిస్థితేమిటో..?

(మొదటిపేజీ తరువాయి)

మోదించారు. సదరు బిల్లులను గవర్నర్ ఆమోదం కోసం పంపారు. కానీ ఇంతవరకూ ఆమె స్పందించకపోవటం గమనార్హం. దీనిపై సర్కారు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి. అయితే కొంత సమయం తీసుకున్నా.. అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపిన బిల్లుల్ని గవర్నర్ అనివార్యంగా ఆమోదించాల్సిందేనని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. కాగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే బిల్లులపై వైఖరి చెప్పకుండా రాజ్‌భవన్ దాట వేస్తోందనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి.



ఏఐకేఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసిన బి. వెంకట్



సీఐటీయూ కార్యాలయంలో పీ. రాజారావు



ఐలూ కార్యాలయంలో రామచంద్రారెడ్డి



ఎస్.ఆర్. శంకరన్ ఐఏఎస్ అకాడమీలో...

పిల్లలకు వైషమ్యాలు ఎక్కించటం దేశభక్తా..?

ఐక్యతకు విఘాతం కలిగిస్తే అభివృద్ధి ఎలా సాధిస్తాం?

- సమాజ ఐక్యత, దేశభవిష్యత్ కోసం పోరాడాలి : ఏఐఐఈఏ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి కె . వేణుగోపాల్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజలంతా ఐక్యంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, బ్రిటీషోడిని తరిమికొట్టి స్వాతంత్రాన్ని సాధిస్తే..ప్రస్తుత బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల మధ్య అనైక్యతను సృష్టించి దేశభక్తిని రగిలిస్తున్నట్టు ఉపన్యాసాలు ఇవ్వటం విడ్డూరంగా ఉందని 10టీవీ మాజీ ఎమ్‌డీ, ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంపాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.వేణుగోపాల్ విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం హైదరాబాద్‌లోని నవతెలంగాణ కార్యాలయం (ఎంహెచ్ భవన్) ముందు పత్రిక ఫీచర్స్ ఎడిటర్ కె ఆనందాచారి జాతీయ జెండాను



ఎగరేసారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీజీఎం ప్రభాకర్, ఇన్‌చార్జి ఎడిటర్ రాంపల్లి రమేష్, జనరల్ మేనేజర్లు, మేనేజర్లు, బోర్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ 1947 ఆగస్టు 15కు ముందు బ్రిటీషు వాళ్ల నుంచి విముక్తి కోసం ప్రజలంతా ఐక్యమత్యతతో పోరాడారని గుర్తు చేశారు. ఆ ఐక్యతను ఇప్పుడు కొనసాగించాల్సిన మరింత అవసరం ఉందన్నారు. అప్పుడు మాత్రమే దేశం అభివృద్ధి వైపు పురోగమిస్తుందని చెప్పారు.'ఈ దేశం నాది.దేశంలోని ప్రజలంతా అన్నదమ్ముల వలే కలిసుంటాం'అంటూ, 'సారే జహాసే అచ్చా..హిందుస్థానీ హమారా, హమారా' అంటూ వెంకటపర్తి సుబ్బారావు, మహ్మద్ ఇగ్బాల్ రాసిన గీతాలను రోజూ విద్యార్థి స్థాయి నుంచే ప్రతిజ్ఞ ద్వారా చెబుతూ గతంలో స్ఫూర్తిని నింపే వారని వివరించారు. కానీ..ప్రస్తుత ప్రభుత్వం సీబీఎస్ఈ సిలబస్‌ను మార్చి స్వాతంత్రోద్యమ పోరాటాన్ని మసక బార్చే విధంగా పాఠ్యాంశాలను జొప్పిస్తున్నారని ఆరోపించారు. ప్రజల మధ్య జరిగిన ఘర్షణలను, దేశ విభజన ఘోరాలను ఆగస్టు 14నే విద్యార్థులకు చూపించాలని నిర్ణయించటంలో ఉద్దేశమేంటని ప్రశ్నించారు. దేశంలో శాంతిని నెలకొల్పటమంటే..నిరుద్యోగ సమస్యను నిర్మూలించటం, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించటం, కార్మికుల కష్టానికి తగిన ఫలితం దక్కేలా చూడటమని వివరించారు. అందుకు తగిన విధానాలుండాలన్నారు. ఉద్యోగ కల్పన లేకుండా..ప్రజల వెతల్ని పట్టించుకోకుండా ఐక్యత ఎలా సాధిస్తారని ప్రశ్నించారు. రైతుల్ని, కార్మికులను ప్రశంసించి, వీరంతా విశ్వకర్మలని సరిపెట్టుకుంటే సరిపోదని హితవు పలికారు. బ్యాంకుల నుంచి బడా కార్పొరేట్లు సుమారు 14.5లక్షల కోట్లు తీసుకుని ఎగ్గొట్టిన దాంట్లో సంక్షేమానికి ఖర్చు చేసేది పిసరంతేనని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామనీ, సమాజ ఐక్యతను దేశ ఐక్యతను కాపాడుకునేందుకు అందరమూ ప్రతిన బూనాలన్నారు. రాంపల్లి రమేష్ మాట్లాడుతూ జాతీయోద్యమ స్ఫూర్తితో దేశ ఐక్యత కోసం భావాజాల వ్యాప్తిని చేయాల్సిన అవశ్యత ప్రస్తుత పరిస్థితుల్లో పెరిగిందని గుర్తు చేశారు. సాధించిన పురోగతిని వెనక్కి నెట్టేస్తున్న తరుణమిదని తెలిపారు. వైషమ్యాలను సృష్టించి, తమ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందన్నారు.

పార్లమెంటు కన్నా కుంభమేళాకే ప్రాధాన్యం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

'రాజ్యాంగ వ్యవస్థలను తొలుత నిర్వీర్యం చేస్తున్నారు. ఆ తర్వాత రాజ్యాంగాన్నే మార్చేయొచ్చు అన్నది నేడు అధికారంలో ఉన్న పాలకుల ఆలోచన. పార్లమెంటు కన్నా కుంభమేళాయే వారికి ప్రధానం. 2024లో వచ్చే ఎన్నికల్లో బీజేపీ మళ్లీ గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తుంది. కొత్త రాజ్యాంగాన్ని అమల్లోకి తెస్తుంది. అందుకోసం 30 మంది సాధువులు అలహాబాద్‌లో కూర్చుని ప్రత్యామ్నాయ రాజ్యాంగాన్ని రూపొందించారు. భారతదేశం భవిష్యత్తు ప్రమాదంలో పడనుంది. సమసమాజం, సామాజిక న్యాయం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ప్రజల్లో చైతన్యం పెంపొందించాలి. ప్రజలే వాటిని కాపాడుకోవాలి'అని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం (ఎస్వీకే) ఆధ్వర్యంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయజెండాను హరగోపాల్ ఆవిష్కరించారు. అనంతరం 'నీరుకారుతున్న స్వాతంత్ర్య విలువలు-నిలువరించాల్సిన ఆవశ్యకత' అంశంపై సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పాలకుల తీరును చూస్తుంటే భారతదేశ భవిష్యత్తు ఏంటీ, రాజ్యాంగం ఉంటుందా? ఉండదా?అన్న ఆందోళన కలుగుతున్నదని చెప్పారు. ఆదర్శాలు, ఆశయాల్లేకుండా యువతరం గాలిలో కొట్టుకుపోతున్నదని అన్నారు. సమాజంలో అన్ని రకాల అసమానతలను తొలగించాలంటూ ఆర్టికల్ 38 చెప్తున్నదన్నారు. దేశ సంపద ఎవరి చేతిలోనూ కేంద్రీకృతం కావొద్దనీ, సర్వ ప్రయోజనానికి వినియోగించాలంటూ ఆర్టికల్ 39ఓ ఉందని వివరించారు. 'మనకు స్వాతంత్ర్యం రాలేదన్నారు. రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను, జాతీయ గీతాన్ని గౌరవించలేదు. ఆ వర్గం ఇప్పుడు అధికారంలో ఉంది'అని హరగోపాల్ అన్నారు. స్వాతంత్ర్యోద్యమ త్యాగాలను గుర్తించని వారు, రాజ్యాంగ విలువలను గౌరవించని వారు అధికారంలో ఉండడం దేశానికే ప్రమాదకరమని చెప్పారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల కమిషనర్‌ను నియమించే కమిటీ నుంచి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిని కేంద్రం తొలగించిందన్నారు. ఆ స్థానంలో కేంద్ర మంత్రిని చేర్చారని అన్నారు. దీంతో ఈసీ కేంద్రం గుప్పెట్లో ఉంటుందన్నారు. న్యాయమూర్తుల నియామకానికి కొలీజియం అవసరం లేదనీ, కేంద్రమే సిఫారసు చేస్తుందంటూ పాలకులు చెప్తున్నారని చెప్పారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్సీ) స్వతంత్రంగా వ్యవహరించాలన్నారు. ప్రధాని, హోంమంత్రి వంటి వారు తప్పు చేసినా విచారణ చేపట్టాల్సిన సంస్థ అని వివరించారు. కానీ ఎన్‌హెచ్‌ఆర్సీ కార్యక్రమాలకే ముఖ్య తిథిగా కేంద్ర హోంమంత్రి హాజరైతే ఇక ఆ సంస్థ స్వతంత్రత ఏముంటుందని ప్రశ్నించారు. యూపీఎస్సీని నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఆర్‌ఎస్‌ఎస్‌కు సంబంధమున్నవారినే కేంద్రీయ విశ్వవిద్యాలయాలకు వీసీలుగా, ఇతర పదవుల్లో నియమిస్తున్నారని చెప్పారు. దేశంలో త్యాగాలు, స్వప్నాలు, విలువలు తలకిందులయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ పీఠికలో ఉన్నతమైన విలువలున్నాయని అన్నారు. దాన్ని నిర్వీర్యం చేస్తున్నారని హరగోపాల్ విమర్శించారు. మార్కెట్‌పై ఉన్న ఆంక్షలన్నీ ఎత్తేశారనీ, విదేశీ వస్తువులను వాడుతున్నామనీ, ఆత్మనిర్భర్ భారత్ అంటున్నామని ఎద్దేవా చేశారు. సమసమాజం, సామాజిక న్యాయం, కొత్త సమాజం, స్వాతంత్ర్యం, స్వేచ్ఛ కోసం వామ పక్షాలు ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు. నిజమైన స్వాతంత్ర్యం, స్వేచ్ఛ, మనిషిని మనిషి గౌరవించే సమాజం, రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అలాంటి సమాజం కోసం ప్రజలందరూ కృషి చేయాలని కోరారు.

హిందూత్వ రాజ్యంగా చేయడమే బీజేపీ లక్ష్యం

హిందూత్వ రాజ్యంగా చేయడమే బీజేపీ లక్ష్యమని సెమినార్‌లో పాల్గొన్న నవతెలంగాణ పబ్లిషింగ్ హౌజ్ సంపాదకులు కె ఆనందాచారి అన్నారు. 2025 నాటికి ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి వందేండ్లు నిండుతాయని చెప్పారు. అమృతోత్సవాల మదనంలో కేంద్రం విషం చిమ్మిందన్నారు. అందుకే అది అసత్యాలతో కూడిన ప్రచారాన్ని పెద్దఎత్తున సాగించిందని అన్నారు. దాన్నుంచి యువతరాన్ని కాపాడుకోవాలని సూచించారు. అధ్యక్షత వహించిన ఎస్వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం, లౌకికత్వం, సౌభ్రాతృత్వం, అవినీతి రహిత పాలన, రాష్ట్రాలకు హక్కులుండడం, కేంద్రం పెత్తనం ఉండకపోవడం వంటి అనేక అంశాలు రాజ్యాంగంలో ఉన్నాయని వివరించారు. కానీ అవి నిర్వీర్యమై ఏకవ్యక్తి నియంతృత్వంలో అధ్యక్ష తరహా పాలన కనిపిస్తున్నదని విమర్శించారు. పార్లమెంటు అంటే ప్రధానికి లెక్కలేనితనం ఉందన్నారు. మణిపూర్‌లో హింసపై దేశమంతా అట్టుడుకుతుంటే ప్రధాని అపహాస్యం చేశారని విమర్శించారు. ఆ ధోరణిని నిలువరించాల్సిన ఆవశ్యకత ప్రజలపైనే ఉందన్నారు. లేదంటే నియంత పాలనను చూస్తామని చెప్పారు. పిబి చారి రచించిన 'ఫాసిస్టు ఆర్‌ఎస్‌ఎస్ స్వభావం-స్వరూపం'అనే పుస్తకాన్ని హరగోపాల్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీకే బాధ్యులు జి బుచ్చిరెడ్డి, ఎస్ సోమయ్య, టీపీఎస్‌కే నాయకులు భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆనందాచారి

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన కాంట్రాక్ట్ ఏఎన్‌ఎంల సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

వరంగల్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదా నాయక్, నాగర్‌కర్నూల్‌లో రాష్ట్ర అధ్యక్షులు ఎండి.ఫసియుద్దీన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఐటీయూ సహాయ కార్యదర్శి డి.వీరన్న, నిజామాబాద్ జిల్లాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్, ములుగు జిల్లాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జే సుధాకర్, మంచిర్యాల జిల్లాలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రంజిత్ కుమార్, ఆదిలాబాద్ జిల్లాలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నవీన్ కుమార్, కరీంనగర్ జిల్లాలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మిగత జిల్లాల్లో స్థానిక సీఐటీయూ, మెడకల్ అండ్ హెల్త్ నాయకులు పాల్గొని సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు.

సమ్మెలోకి రండి : యాదా నాయక్

రాష్ట్రవ్యాప్తంగా సమ్మె ప్రారంభమైనందున రేపటినుండి వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్‌ఎంలు అందరు యూనియన్లకు అతీతంగా ఐక్యంగా సమ్మెలో రావాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదనాయక్ విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వైద్య ఆరోగ్యశాఖలోని ట్రేడ్ యూనియన్లు, క్యాడర్ యూనియన్లు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రజలు అన్ని విధాల సహకరించాలని కోరారు.

సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మరో పోరాటం : చాడ వెంకటరెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

హామీలివ్వడం, మోసగించడంతోనే సరిపోయిందనీ, ఇప్పటికీ అణచివేత పోలేదని చెప్పారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక పౌర హక్కులు హరించబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయనీ, సభ్య సమాజం తలదించుకునేలా మణిపూర్ ఘటనలున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం అవసరమని ఆనాడే పిలుపునిచ్చిన పార్టీ సీపీఐ అని గుర్తుచేశారు. దాని కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాం గాన్ని, లౌకికవాదాన్ని కాపాడుకునేందుకు పోరాటం సాగాలని కూడా ఈ సందర్భ ంగా సూచించారు.వేడుకల్లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పశ్యపద్మ, వీ.ఎస్.బోస్, నాయకులు కె.శ్రీనివాస్ రెడ్డి, బొమ్మగాని ప్రభాకర్, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్ రాజ్, నాయకులు బి.వెంకటేష్, గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన, ఐప్సో సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్, ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, డీహెచ్‌పీఎస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

త్వరలో సింగరేణీయులకు రూ.700 కోట్ల లాభాల బోనస్ చెల్లింపు

- సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కార్మికులు, ఉద్యోగులకు ఈ ఏడాది రూ.700 కోట్ల లాభాల బోనస్‌ను త్వరలో చెల్లించనున్నట్టు ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ తెలిపారు. మంగళవారంనాడిక్కడి సింగరేణి భవన్‌లో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. సంస్థ సాధించిన అభివృద్ధి, ముందున్న లక్ష్యాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా మూడున్నర దశాబ్దాలుగా వివిధ ఏరియాల్లో జీఎంగా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ప్రస్తుత జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎమ్ సురేశ్‌ను సన్మానించారు. లైజన్ అండ్ ప్రొటోకాల్ ఆఫీసర్ ఎస్.హరినాథ్, ఎన్‌సీడబ్ల్యుఏ ఉద్యోగుల తరఫున డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీమతి కరుణశ్రీ, ఆఫీస్ అటెండెంట్ కొప్పుల సాయిబాబాను ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో అడ్వైజర్లు డి.ఎన్.ప్రసాద్(మైనింగ్), సురేంద్ర పాండే(ఫారెస్ట్రీ), ఈడీ(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీఎం(మార్కెటింగ్) జి.దేవేందర్, అడ్వైజర్ (లా) లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అంటే.... బ్రిటీష్ జనతా పార్టీ

(మొదటిపేజీ తరువాయి)

నింపారని గుర్తు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఆయన మాట్లాడారు. అంతకు ముందు జాతీయ జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా రేవంత్ మాట్లాడుతూ మొదటి ప్రధాని నెహ్రూ నుంచి మన్మోహన్ వరకు 60 ఏండ్లలో చేసిన అప్పు కంటే ఎనిమిదేండ్లలో మోడీ రెండింతలు ఎక్కువగా అప్పులు చేశారని ఆరోపించారు. దేశం కోసం వీర వనిత ఇందిరా గాంధీ ప్రాణాలు అర్పిస్తే ఐటీ రంగం ద్వారా సాంకేతికంగా దేశాన్ని రాజీవ్ గాంధీ మరింత ముందుకు తీసుకెళ్లారని అన్నారు. మాజీ ప్రధానులు పీవీ నరసింహరావు, మన్మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థిక పురోగతివైపు నడిపించారని గుర్తు చేశారు. అందుకు భిన్నంగా దేశాన్ని బీజేపీ దివాళా తీయించిందని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు హామీ ఏమైందని ప్రశ్నించారు. 'దేశంలో నిరుద్యోగం తాండవిస్తోంది.బీజేపీ వస్తే జీడీపీ పెరుగుతుందన్నారు. కానీ గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. మణిపూర్ మండుతుంటే మోడీ, అమిత్ షా కర్ణాటకలో ఓట్ల వేటకు వెళ్లారు.

మణిపూర్‌లో సైన్యాన్ని పంపి నిలువరించాల్సింది పోయి. కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఈడీ, సీబీఐని పంపించారు. నియంతల కంటే నికృష్టంగా మోడీ వ్యవహరిస్తున్నారు' అని విమర్శించారు. ఇండియా కూటమి ద్వారానే మళ్లీ దేశానికి మంచిరోజులు వస్తాయన్నారు. కాంగ్రెస్ హామీలు ఇస్తుంటే, సీఎం కేసీఆర్ అదే పని చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతోనే ఆయన రుణమాఫీ, ఉద్యోగ నోటిఫికేషన్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తానంటున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యశ్రీని సీఎం నిర్వీర్యం చేశారని తెలిపారు. రాష్ట్రంలో గడిచిన తొమ్మిదేండ్లలో నోటిఫికేషన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలకు మేలు జరుగుతున్నదంటే, అది కాంగ్రెస్ వల్లే...అయితే కేసీఆర్ ఏది చేసినా ప్రజలు నమ్మబోరని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలిపారు. రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చి ఆడబిడ్డలను ఆదుకుంటామన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రతీ పేదవాడికి రూ.5లక్షలు అందిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందన్నారు. కేసీఆర్ కుటుంబం లక్షకోట్ల అవినీతికి పాల్పడిందని రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా ఆరోపించారు. 10వేల ఎకరాలు దోచుకున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడిగా అమ్మిన భూములపై తాము అధికారంలోకి వచ్చాక సమీక్షిస్తామని రేవంత్ వ్యాఖ్యానించారు.

న్యాయవ్యవస్థ చరిత్ర అంటే జీవన పోరాటమే

(మొదటిపేజీ తరువాయి)

ఆయన వెల్లడించారు. ప్రస్తుతం సుప్రీం కోర్టుకు 16 కోర్టు రూమ్‌లు, రెండు రిజిస్ట్రార్ కోర్టులు వున్నాయి. న్యాయమూర్తుల సంఖ్య 32గా వుంది. న్యాయస్థానాలు మరింత అందుబాటులోకి వచ్చేలా చూసేందుకు, అందరినీ కలుపుకుని పోయేందుకు ప్రాధాన్యతా ప్రాతిపదికన న్యాయస్థానాల మౌలిక సదుపాయాల వ్యవస్థను ప్రక్షాళన చేయడం అవసరమని అన్నారు. జ్యుడీషియల్ వ్యవస్థను ఆధునీకరించడమే కొత్త ప్రాజెక్టు ముఖ్యోద్దేశమని చెప్పారు. "27 అదనపు కోర్టులు, 51 న్యాయమూర్తుల ఛాంబర్లు, నాలుగు రిజిస్ట్రార్ కోర్టు రూమ్‌లు, 16 రిజిస్ట్రార్ ఛాంబర్లు, న్యాయవాదులు, కక్షిదారులకు అవసరమైన ఇతర సదుపాయాలకు వెసులుబాటు కల్పిస్తూ కొత్త భవనాన్ని నిర్మించడం ద్వారా అత్యున్నత న్యాయస్థానాన్ని విస్తరించాలన్నది మా ప్రణాళికగా వుంది" అని చంద్రచూడ్ తెలిపారు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రకటనకే తన ప్రసంగాన్ని పరిమితం చేయకుండా జ్యుడీషియరీ పోషించే ముఖ్యమైన పాత్ర గురించి కూడా ఆయన మాట్లాడారు. రాజ్యాంగ పరిమితులకు లోబడే పాలనా వ్యవస్థల కార్యకలాపాలకు' హామీ కల్పించడంలో న్యాయవ్యవస్థ ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు.

తమ హక్కులు, స్వేచ్ఛలకు రక్షణ కల్పించాలని కోరే వ్యక్తులకు సురక్షితమైన ప్రజాస్వామ్య స్థలాన్ని కోర్టులు అందిస్తాయని చెప్పారు. న్యాయాన్ని ఆకాంక్షిస్తూ ప్రజలు రావడానికి తగిన అవకాశాలను కల్పించడంతో పాటూ భారత ప్రజల రాజ్యాంగ ఆశయాలు, నమ్మకాలు, ప్రాధాన్యతలను కొత్త భవనం ప్రతిబింబిస్తుందని చంద్రచూడ్ చెప్పారు. న్యాయావకాశాలను మెరుగుపరచడం, రాజ్యాంగ విలువలను పెంపొందించడం ద్వారా వ్యవస్థాగత పాలనలో సుప్రీం కోర్టు అగ్రగామిగా వుందన్నారు.

సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు బిందేశ్వర్ పాఠక్ ఇకలేరు

న్యూఢిల్లీ:సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు, పద్మ భూషణ్ అవార్డు గ్రహీత, సామాజిక కార్యకర్త బిందేశ్వర్ పాఠక్ (80) మంగళవారం గుండెపోటుతో మరణించారు. మంగళవారం మధ్యాహ్నం 1.15 గంటలకు బిందేశ్వర్‌ను కుటుంబ సభ్యులు ఎయిమ్స్‌కు తరలించగా, కొద్ది సేపటికే ఆయన తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు తెలిపారు. బహిరంగ మల విసర్జన, మాన్యువల్ స్కావెంజింగ్‌ను తగ్గించడంలో గణనీయంగా దోహదపడిన విప్లవాత్మక సులభ్ కాంప్లెక్స్ వ్యవస్థను స్థాపించడంతో బిందేశ్వర్ విశేష గుర్తింపు పొందారు.

హింసాకాండకు కుకీ శరణార్థులను నిందించొద్దు

అమిత్ షాకు మిజోరం ఎంపీ కౌంటర్



న్యూఢిల్లీ : సమీప మయన్మార్ నుంచి వలస వచ్చిన 40 వేల మందికి పైగా కుకీ శరణార్థులకు మిజోరం ఆశ్రయం కల్పిస్తుందని, వాళ్లతో ఎలాంటి సమస్యా లేదని ఆ రాష్ట్రానికి చెందిన రాజ్యసభ సభ్యులు కె. వన్లాల్వెనా మంగళవారం ఒక మీడియా సంస్థకు తెలిపారు. మణిపూర్‌లో హింసాకాండకు మయన్మార్ నుంచి వచ్చిన కుకీలే కారణమని గతవారంలో పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు ప్రతిగా ఎంపి ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఎంపి బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎలో ఒక భాగస్వామి అయిన మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్)కు చెందిన వారు కావడం విశేషం. ఎన్‌డిఎ కూటమిలోని పార్టీకి చెందిన ఎంపి అయినా వన్లాల్వెనాకు ఇటీవల ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. 'ఈ సమావేశాలు ప్రారంభమైన జులై 20 నుంచి ప్రతిరోజూ నేను మణిపూర్ అంశంపై చర్చకు నోటీసు ఇచ్చేవాడిని. అధ్యక్ష స్థానంలో ఉన్న వారు దానిని అనుమతించేవారు కాదు. కుకీలపై అమిత్ షా విమర్శలు చేసిన తరువాత రోజున, అంటే ఈ నెల 11న నేను మాట్లాడాలని కోరుకున్నాను. కానీ నా మైక్రోఫోన్ స్విచ్ ఆఫ్ చేశారు' అని ఎంపి చెప్పారు.

మే 3 నుంచి మణి పూర్‌లో హింసాకాండ కొనసాగుతు న్న నేపథ్యంలో ఆ రాష్ట్రం నుంచి సుమారు 12 వేల మంది మిజోరంలో శరణార్థులుగా ఉంటున్నారని, వీరి పునరావాసం కోసం కేంద్రాన్ని మిజోరం ప్రభుత్వం రూ.10 కోట్ల సహాయం కోరితే రూ.3 కోట్లు మాత్రమే విడుదల చేసిందని చెప్పారు. మణిపూర్ హింసాకాండకు శరణార్థులను నిందించడం సరికాదని ఎంపి విమర్శించారు.




ప్రైమరీ బోధనకు బీఈడీలు అర్హులు కాదు : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : బీఈడీ అభ్యర్థులు ప్రాథమిక పాఠశాలల్లో బోధించడానికి అర్హులు కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. చిన్న పిల్లలకు ప్రాథమిక విద్య బోధించడానికి ప్రత్యేక శిక్షణ ఉంటుందని, ఆ శిక్షణ పొందిన వాళ్లే అర్హులని స్పష్టం చేసింది. బీఈడీ చదివిన వాళ్లు కూడా ప్రాథమిక తరగతుల బోధనకు అర్హులేనంటూ ఉపాధ్యాయ విద్య జాతీయ మండలి (ఎన్‌సిటిఇ) 2018లో ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. తాజాగా ఆ నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు రద్దు చేసింది. రాజస్థాన్ హైకోర్టు ఇప్పటికే మండలి నోటిఫికేషన్‌ను కొట్టేయగా, కొంతమంది బిఇడి అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

సుప్రీంకోర్టు కూడా రాజస్థాన్ హైకోర్టు తీర్పును సమర్థించింది. సుప్రీంకోర్టు తీర్పుతో ఆంధ్రప్రదేశ్‌తో సహా అనేక రాష్ట్రాల్లో ప్రాథమిక పాఠశాలల్లో టీచర్ల నియామకాలు వివాదాస్పదం అయ్యే అవకాశం ఉంది.

చట్టసభల్లో వామపక్షాల ప్రాతినిధ్యం అవసరం

రాగిరెడ్డి వీరారెడ్డి ఆశయాలను సాధించాలి : వర్ధంతి సభలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజా సమస్యను ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు వామపక్షాలు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. రాగిరెడ్డి వీరారెడ్డి 42వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. వీరారెడ్డి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు రాజకీయాలు కార్పొరేట్ రాజకీయాలుగా మారిపోయాయని, డబ్బున్న వారే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులు కరువయ్యారని, చట్టసభల్లో ప్రజా గళం వినిపించే నాయకుడు లేకపోవడంతో ప్రజాసమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని అన్నారు. నిత్యం ప్రజల కోసం ఉద్యమాలు చేసే కమ్యూనిస్టు పార్టీలు చట్టసభల్లో ఉండాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వామపక్షాల నాయకులు అసెంబ్లీ, పార్లమెంటులో అడుగు పెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

పేదలకు భూమి ఇవ్వాలని రాగిరెడ్డి వీరారెడ్డి వీరోచితమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. గ్రామంలో పేదల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేశారని చెప్పారు. భూస్వాములు అతనిని హతమార్చి ఉద్యమాన్ని అణగదొక్కాలని చూశారన్నా రు. వీరారెడ్డి చూపిన మార్గంలో నేడు కార్యకర్తలు నడుస్తున్నారని, ఆయన ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం మత రాజకీయాలు చేస్తూ ప్రజల



మధ్య విద్వేషాలు సృష్టిస్తోందని, రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తోంద ని ఆరోపించారు. మనుషులు, జాతులు, తెగల మధ్య చిచ్చు పెడుతూ దేశాన్ని నాశనం చేస్తోందని వాపోయారు. పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు జీవించలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పు తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. గ్రామస్థాయిలో సీపీఐ(ఎం) నిర్మాణం కోసం రాగిరెడ్డి వీరారెడ్డి ఎంతో కృషి చేశారనితెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్ అన్నారు. ఆయన సేవలు మరువలేనివని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి మూడవ త్ రవి నాయక్, జిల్లా కమిటీ సభ్యులు బావాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమిడల పరుశరాములు, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి, వినోద్‌నాయక్, ఎండీ.అంజద్, సీనియర్ నాయకులు గాదె పద్మ, పగిదోజు రామ్మూర్తి, వేములపల్లి వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన పాల్గొన్నారు.

కులవ్యవస్థ ఉన్నంతకాలం దేశానికి స్వాతంత్ర్యం వచ్చినట్టు కాదు…

- కులాన్ని ప్రశ్నిస్తున్నట్టుగానే...కింది కూలాలను గౌరవించాలి
- కేవీపీఎస్ సదస్సులో ప్రొఫెసర్ హరగోపాల్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దేశంలో కులవ్యవస్థ ఉన్నంత కాలం స్వాతంత్ర్యం వచ్చినట్టు కాదని ప్రొఫెసర్ హరగోపాల్ అభిప్రాయపడ్డారు. అది నాశనం కాకపోగా, అనేక రూపాల్లో పెరుగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. 1980 తర్వాత అది మరింతగా బలపడుతున్నదని వివరించారు. కొన్ని సందర్భాల్లో దళితులపై దాడులు, దౌర్జన్యాలు భయానకంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కులవివక్ష వ్యతిరేక పోరాటం సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో '76 ఏండ్ల స్వాతంత్ర్యం ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు అధ్యక్షతన మంగళవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. అ సందర్భంగా హరగోపాల్ మాట్లాడుతూ కుల వ్యవస్థను రక్షించే బాధ్యతను మనుస్మృతి తీసుకుందని వివరించారు. అదే విధానాన్ని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్నాయని విమర్శించారు. అది మహిళలను సేవకులుగానే భావిస్తున్నదని తెలిపారు. సమాజంలో కులం పాతుకుపోయిందనీ, చివరకు చంద్రమండలం పోయినా దాన్ని పట్టుకుపోతున్నారని ఎద్దేవా చేశారు. మధ్యస్థ కులాలు కులాన్ని ప్రశ్నిస్తున్నాయనీ, అదే సందర్భంలో కింది కులాలను గౌరవించడం లేదని చెప్పారు. ఈ పరిణామాల దృష్ట్యా కుల నిర్మూలన జరగడం లేదని స్పష్టం చేశారు. పూర్వజన్మలో చేసిన పాపాలతోనే దళితులు ఈ పరిస్థితుల్ని ఎదుర్కొటున్నారంటూ ఆధిపత్యశక్తులు ప్రచారం చేస్తున్నాయని అన్నారు. మరోవైపు దేవుడు ఉన్నాడనే బలమైన విశ్వాసాలు నెలకొన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సమాజాన్ని మార్చడం చాలా కష్టతరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒత్తిడిమేరకు గాంధీ కుల నిర్మూలన అనకపోయినా అంటరానితనం ఉండకూడదని చెప్పినట్టు వివరించారు. కులవ్యవస్థను పని విభజనగా అంటున్నారనీ, కానీ అది మనుషుల విభజన అని తెలిపారు. అందుకే బీజేపీ, ఆర్ఎస్ఎస్ మనుషులపై పెత్తనం చెలాయిస్తున్నాయని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక రాజ్యాంగ విలువలు ప్రశ్నార్థకంగా మారాయని తెలిపారు. మెజార్టీ, మైనార్టీ అనే భావనను సృష్టిస్తున్నారని విమర్శించారు. మతాల మధ్య చిచ్చుపెట్టి వైషమ్యాలు పెంచుతున్నారని చెప్పారు. మానవ సంబంధాల్లో స్నేహ భావం అనేది లేకుండాపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీకి దేశాన్ని రెచ్చగొట్టడం చాలా సులువుగా మారిందన్నారు. కొన్ని లక్షల మంది దేశాన్ని వదిలి ఇతర దేశాల్లో స్థిరపడిపోతున్నారనీ, ఇదెక్కడి దేశ భక్తో అర్థం కావడం లేదని వాపోయారు. ఆదివాసీల కోసం నిత్యం పని చేస్తున్న సుధా భరద్వాజ్ దేశద్రోహి ఎలా అయ్యారని ప్రశ్నించారు. కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్‌వెస్లీ మాట్లాడుతూ బ్రిటీష్ పాలకులపై కొట్లాడి దేశం నుంచి వెళ్లగొట్టాం...కానీ అంటరానితనాన్ని, కుల నిర్మూలనను పారద్రోలడం మాత్రం సాధ్యం కావడం లేదన్నారు. దళితులపై అత్యాచారాలు, హత్యలు, దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. విద్యా, ఉద్యోగరంగాలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు, భూములతోపాటు సంక్షేమ పథకాల్లోనూ దళితులకు సరైన వాటా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ సర్కారు పౌర హక్కులను కాలరాస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాద చర్యలతో సామాజిక న్యాయం అనే ఎజెండా పక్కకు పోతున్నదని చెప్పారు. అందుకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక వాదులు, అభ్యుదయవాదులు, వామపక్ష శక్తులు ఐక్యమై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కేవీపీఎస్ హైదరాబాద్ సెంట్రల్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు, ఎం.దశరథం, బి. సుబ్బారావు, సీనియర్ నాయకులు కృపాసాగర్ తదితరులు ఉన్నారు.

మెగా రెడ్డిని పరామర్శించిన గోవింద్ సాగర్



నవతెలంగాణ- సంతోష్ నగర్
ఎల్బీనగర్ నియోజకవర్గం సరస్వతి నగర్ కాలనీ అధ్యక్షులు మెగా రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, కమిటీ సభ్యులు మహమ్మద్ సలీం ఖాజాలు మంగళవారం నాయకులతో కలిసి మెగారెడ్డి ఇంటికెళ్లి అతన్ని పరామర్శించారు. తర్వాత వారు ఆయనకు ధైర్యం చెప్పారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మీడియా ఇంచార్జి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

పాపన్న జయంతి మహాసభ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-హయత్ నగర్
సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా ఈ నెల 18న ఢిల్లీలో నిర్వహించనున్న మహాసభ వాల్ పోస్టర్‌ను మంగళవారం హయత్ నగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పాపన్న గౌడ్ సంఘం నేషనల్ సమత లాయర్స్ ఆర్గానైజేషన్స్, పూలే అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ నాయకులు పెద్దగోని ముత్యాలు, బోయ పల్లి లింగ స్వామి,రవీందర్ గౌడ్, నేలపట్ల యాదగిరి, బోడ రమణ గౌడ్, వాసు గౌడ్, గ్యారా నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ప్రయత్నం వెలకట్టలేనిది



- సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్
- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో
అవినీతి లేని ఒక సమాజం కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న ప్రయత్నం వెలకట్టలేనిదని సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ అన్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సలహాదారులు, ప్రముఖ సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్ ముఖ్య అతిథిగా హజరై, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటితో కలిసి జాతీయ పతాకవిష్కరణ చేశారు. అనంతరం ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ అవినీతి లేని సమాజం ఉంటేనే దేశం ముందుకు పోతుందన్నారు. మన దేశంలో అవినీతి తగ్గితే అభివద్ధిలో చైనా, అమెరికాను దాటిపోతామన్నారు. అవినీతి రహిత సమాజం కోసం మనమంతా కలిసి ముందడుగు వేయాలన్నారు. ఈ పతాక ఆవిష్కరణలో తెలంగాణ సలహాదారులు డా.స్రవంతి, కానుగంటి రాజు, రాష్ట్ర కార్యదర్శి కొన్నె దేవేందర్, స్నిగ్ధ, జాతీయ కార్యవర్గసభ్యులు మూడావత్ రమేశ్ నాయక్, జి.హరిప్రకాశ్, పంతగాని లక్ష్మికళ, మారియా అంతోని, కొమటి రమేశ్ బాబు, చింతల రమేశ్, వరికుప్పల గంగాధర్, మండవ రాజ్‌కుమార్, శివనాగరాజు, నాగేంద్ర, నరేష్, ముందడుగు బందం సభ్యులు పాల్గొన్నారు.

మరింత సమర్థవంతంగా సేవలందించాలి

- హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె.వెంకటి



నవతెలంగాణ-సిటీబ్యూరో
పేద ప్రజలకు వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండాలంటే వైద్యులు, ఆరోగ్య సిబ్బంది ఇంకా సమర్థవంతంగా సేవలు అందించాలని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎఅండ్‌హెచ్ఓ మాట్లాడుతూ నిరంతర సేవలతో హైదరాబాద్ జిల్లా అగ్ర స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశ్రీ, డాక్టర్ శ్రీకళ, డాక్టర్ రుక్మారెడ్డి, డాక్టర్ సుధా మాధవి, డాక్టర్ ఆనంద్ కుమార్, నాగరాజు, సునీల్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నిరంజన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దళిత సంఘీభావ సభను జయప్రదం చేయండి



- సమన్వయకర్త కిన్నెర సిద్దార్థ

నవతెలంగాణ-చైతన్యపురి
తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 16న కొత్త పేట బీజేఆర్ భవన్‌లో నిర్వహించనున్న దళిత సంఘీభావ సభను జయప్రదం చేయాలని తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కిన్నెర సిద్దార్థ పిలుపునిచ్చారు. మంగళవారం కరపత్రాన్ని విడుదల చేసి, విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు తెలంగాణ సమాజ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుంజాల వినయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, వాటిని అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో బీసీని సీఎం చేస్తే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ..అందుకే బీసీ వర్గానికి దళిత సంఘీభావ సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రాపోలు సురేష్, పుష్ప లత తదితరులు పాల్గొన్నారు.

అదృశ్యం కేసులు నమోదు

నవతెలంగాణ - సంతోష్ నగర్



ఓ మహిళ, ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటన మాదన్నపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ యాకూత్‌పురా నియోజక వర్గం కుర్మగూడ డివిజన్ మాదన్నపేట్ షా కాలనీకి చెందిన మహమ్మద్ ఖలీద్ గత నెల 21న ఇంటి నుండి బయటకు వెళ్లాడు. మళ్లీ తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



హైదరాబాద్ జిల్లా కుర్మగూడ డివిజన్ మాదన్నపేట్ పరిధిలోని చందూలాల్ బారాదరికు చెందిన ఆలియా భేగం ఉపాధ్యాయులుగా పని చేసింది. కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ మతిస్థిమితం కోల్పోయింది. ఈ నెల 14న ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల ఈ ప్రాంతాల్లో వెతికారు. కానీ ఫలితం లేకపోయింది. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించారు. ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

భూములను మాయం చేస్తున్న రాష్ట్ర సర్కార్

- ఓఆర్ఆర్ చుట్టూ 5,500లకు పైగా ఎకరాలు ఆక్రమణ
- ఎమ్మెల్యే ఈటల రాజేందర్



నవతెలంగాణ - బడంగ్‌పేట్
భూ ప్రక్షాళన పేరుతో ధరణి తీసుకొచ్చి పేదలు, దళితుల భూములను రాష్ట్ర ప్రభుత్వం మాయం చేస్తుందని బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ సర్వే నంబర్ 2లో గత 16 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న దళిత మహిళా, పేద రైతులను మంగళవారం పరామర్శించి..వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఓఆర్ఆర్ వెంట ఉన్న దళితుల, పేదల 5 వేల 500 వందల ఎకరాలకు పైగా భూములపై సీఎం కేసీఆర్ సర్కార్ కన్నేసి..రియల్ బ్రోకర్ దందా చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవడబ్బా సొమ్మని పంచుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలపై తీవ్ర విమర్శలు చేశారు. ఒక్క బడంగ్‌పేటలోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగా దళితుల భూములను లాక్కుంటున్నారని..త్వరలోనే ఆ వివరాలను బయటపెడతానని హెచ్చరించారు. పేదలకు ఎల్లవేళ్లల అండగా ఉండాలని అందెల శ్రీరాములుకు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ దళితుల భూములలో ఒక్క అంగుళం భూమి కూడా పోనివ్వమని అన్నారు. మా భూమి మాకావాలని అడిగితే స్టేషన్లకు, జైళ్లకు పంపుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బీఎస్పీ నాయకులు గుడ్ల శ్రీనివాస్, చిత్రం శ్రీను, బీజేపీ ప్రజా ప్రతినిధులు, దళిత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



నవతెలంగాణ- సంతోష్ నగర్
రక్తదానం మరొకరికి ప్రాణదానమని స్వాభిమాన్ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ అన్నారు. మంగళవారం అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ.. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీ సైదాబాద్ ప్రధాన రహదారి వద్ద తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ మరియు రెడ్ క్రాస్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో యువకులు, స్థానికులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, అలీ మస్కతి, స్వాభిమాన్ పరిషత్ సభ్యులు మహిపాల్, వెంకటేష్, బల్‌రాజ్, ప్రభాకర్, రాజు, శైలేందర్, మదన్నపేట్, సంతోష్ నగర్, ఐ ఎస్ సదన్ సౌత్ ఈస్ట్ జోన్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, తెలంగాణ రాష్ట్ర మీడియా ఇంచార్జి జర్నలిస్ట్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

వాడ వాడలా రెప రెపలాడిన మువ్వన్నెల జెండా



77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వాడ వాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. పలు చోట్ల ఎమ్మెల్యేలు, కమిషనర్లు, మేయర్, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, పలువురు నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి.. స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వీరుల త్యాగాలను గుర్తుచేసి కొనియాడారు. పలు స్కూళ్లల్లో విద్యార్థులు వేసిన పలువురి స్వతంత్ర వీరుల వేషాధారణలు అందర్నీ ఆకట్టుకున్నాయి.



ఎల్బీనగర్ : ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జోనల్ కమిషనర్ పంకజం, అధికారులు అశోక్ రెడ్డి, ప్రసాద్ రావు.

నాగోలు : బండ్లగూడలోని జీఎస్ఐ శిక్షణ సంస్థలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాథ్యు జోసెఫ్.



నాగోల్ : నాగోలు డివిజన్‌లోని రాజీవ్ గృహకల్పలో జెండాను ఎగురవేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి.



ఎల్బీనగర్ : ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మల్ రెడ్డి రాంరెడ్డి మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



ధూల్ పేట్ : పాతబస్తీ సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ చారిత్రక చార్మినార్ వద్ద స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మహమ్మద్ క్యాప్ మార్ట్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఇలియాస్..మదీన చౌరస్తా నుండి చార్మినార్ వరకు 300 మీటర్ల మువ్వెన్నెల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు.



వనస్థలిపురం : వనస్థలిపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు హుడా కాలనీ అధ్యక్షులు ఆనంద్ రాజ్, డివిజన్ మహిళా అధ్యక్షులు లత (కే. పద్మ) కాలనీ కమిటీ, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసిన డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్.



మీర్ పేట్ : జిల్లెలగూడ లార్డ్స్ హైస్కూల్లో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప.



బడంగ్‌పేట్ : బడంగ్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, కమిషనర్ సుమన్ రావులు.



సంతోష్ నగర్ : శ్రీ చైతన్య టెక్నో హై స్కూల్ కర్మన్ ఘాట్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండాను ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్ కాసీం అలీ.



హస్తినాపురం : హస్తినాపురం డివిజన్ శ్రీరామణ కాలనీలో వై జంక్షన్‌లో డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎరుకల మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వతంత్ర వేడుకలకు రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి తదితరులు.



బడంగ్‌పేట్ : బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అల్మాస్ గూడలోని మధుర నగర్ కాలనీలో బంజారా సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



ధూల్ పేట్ : రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సేట్విన్ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కె. వేణుగోపాల్ రావు.



హస్తినాపురం : హస్తినాపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం వార్డు కార్యాలయం,రెడ్డి కాలనీ, బీమా నగర్, నందనవనం, దాతు నగర్, వివేకానంద నగర్ కాలనీలలో..కార్పొరేటర్ బానోత్ సుజాతా నాయక జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.



చైతన్యపురి : రామకృష్ణాపురం రెసిడెంట్స్ వెల్ఫేర్ అధ్యక్షులు రామారావు, కార్యదర్శి సాయికుమార్‌ల ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు.



చైతన్యపురి : ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ ఫేస్-1 లో మైనార్టీ నాయకుడు బాబా రఫిక్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



నాగోల్ : తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంఘం సీఐటీయూ నాగోల్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకలలో ఎండీ. లతీఫ్, నాగోల్ డివిజన్ అధ్యక్షుడు డి .రవి, కేవీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి మనోహర్, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా కోశాధికారి జి చైతన్య తదితరులు పాల్గొన్నారు.



సంతోష్ నగర్ : సంతోష్ నగర్ ఏసీపీ మహమ్మద్ గౌస్, ఐఎస్ సదన్ పోలీస్ స్టేషన్ సీఐ మల్లేష్‌లకు సంతోష్ నగర్, ఐఎస్ సదన్, మాదన్నపేట్ పీస్ కమిటీ ఆర్గనైజేషన్ సెక్రెటరీ గోవింద్ సాగర్, సౌత్ జోన్ పీస్ కమిటీ తెలంగాణ స్టేట్ జర్నలిస్టు సింగ్, సంతోష్ నగర్ డివిజన్ మైనారిటీ అధ్యక్షులు మొహమ్మద్ సలీం ఖాజా, మహమ్మద్ ముస్తాక్‌లు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



వనస్థలిపురం:చింతలకుంటలోని వాసవి శ్రీ నిలయం గేటెడ్ కమ్యూనిటీలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర గుప్తా, రెసోనెన్స్ కోట కాలేజీల, స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ నర్రా పూర్ణ చంద్రరావు.



నాగోల్ : హైదరాబాద్‌లోని ముషీరాబాద్, ఆర్యవైశ్య భవన్ (వైశ్య హాస్టల్) విద్యార్థి వసతి గృహంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస గుప్త, తదితరులు పాల్గొన్నారు.



సంతోష్ నగర్ : స్వతంత్ర వేడుకల్లో పాల్గొన్న దుర్గా భవానీ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమేష్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకట్, నిష్కాంత్, జనరల్ సెక్రెటరీ జై సింహా రెడ్డి.



ధూల్ పేట్ :పాతబస్తీ దూద్బౌలి వాసవీ భవన్‌లో జెండా ఎగురవేసిన ప్రతినిధులు..



చైతన్యపురి : చైతన్యపురిలోని ప్లాట్ ఫామ్ 65 రెస్టారెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ఎల్బీనగర్ డీసీసీ సాయి శ్రీ, సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మయ్య హాజరయ్యారు.



ఎల్బీనగర్ :ఎల్బీనగర్ నియోజక వర్గంలోని పలు డివిజన్‌లలో జాతీయ పతకాన్ని ఎగురవేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సతీమణి జయచంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ కమల సుధీర్ రెడ్డి.



వనస్థలిపురం : సీఐటీయూ ఆధ్వర్యంలో వనస్థలిపురం లేబర్ అడ్డా వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన నాయకులు

సందడిగా నూతన క్యాబినెట్ వేడుకలు



నవతెలంగాణ- చైతన్యపురి
నారాయణ ఈ-టెక్నో ఒలింపియాడ్ పాఠశాల యందు క్యాబినెట్ ఇన్స్టాలేషన్ వేడుకలు విద్యార్థులు ఆట, పాటలతో అందరినీ అలరించాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాబినెట్ ఇన్స్టా లేషన్ సెరిమొనీ సందర్భంగా విద్యార్థులు హౌస్ క్యాప్టేన్స్‌గా, క్లబ్ మెంబెర్స్‌గా నియమితులైనట్లు తెలిపారు. ఇలాంటి వేడుకలను నిర్వహించడం వలన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందు తాయని అన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల ఏ.జి.యం హేమెంబర్, ఆర్.ఐ రవి ప్రసాద్, నరేశ్, ఏ.వో రాధ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

150 అడుగుల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ



నవతెలంగాణ-సిటీబ్యూరో
భారతీయ యువ సేన (హైదరాబాద్), వైడీఐ ఈవెంట్స్ ఆధ్వర్యంలో 150 అడుగుల జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఘట్‌కేసర్ ప్రాంతంలోని రాంపల్లి ప్రధాన రహదారి నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ శ్రీ గణేష్ నగర్ కాలనీలో జెండా ఊపి ముగిసింది. ఈ ర్యాలీలో నాగారం కౌన్సిలర్ లక్ష్మి వేణుగోపాల్, సీహెచ్ శ్రీనివాసరావు, ఎం.బద్రి, బి.జయచందర్‌గౌడ్, కె.అశోక్, ఆంజనేయులు సహా ర్యాలీలో 150 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారతీయ యువ సేన అధ్యక్షుడు యష్ జోషి మాట్లాడుతూ ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడానికి, వారిలో ఒకరినొకరు ఎలా సాయపడగలమో అనే స్లోగన్‌లో వివరించడం కోసం భవిష్యత్‌లో ఇలాంటి అనేక ప్రయోజనకరమైన సామాజిక కార్యక్రమాలను చేస్తానని తెలిపారు. ప్రజలతో, దేశం కోసం టీమ్‌తో మంచి ప్రయోజనం కోసం పని చేస్తున్నాను అని చెప్పారు.

స్వామి వివేకానంద ఆర్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఘట్కేసర్

మండలంలోని అంకుషాపూర్‌లో స్వామి వివేకానంద ఆర్ట్స్ అసోసియేషన్ 32వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం అసోసియేషన్ సభ్యులు నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రణధీర్, ఉపాధ్యక్షులుగా ఆట్ల రేష్మీత్ రెడ్డి, మెడబోయిన సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా గుండ్ల సాయికుమార్, కార్యదర్శిగా ఎండీ. గౌస్, దుగ్గపురం మధు, గొరికంటి టిల్లు, ట్రెజరర్‌గా కందాడి లక్ష్మారెడ్డి, కల్చరల్‌గా బద్దం మారుతీరెడ్డిని ఎన్నికయ్యారు.

అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుడికి రూ. 20 వేల సాయం



నవతెలంగాణ-కీసర

రాంపల్లి గ్రామానికి చెందిన బిగూడెం మహేష్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న తన స్నేహితులు రాంరెడ్డి, గొంగల పరమేష్ , సురేష్ , నాగరాజు , శ్రీకాంత్ రెడ్డి, లక్ష్మణ్ రెడ్డి, కృష్ణ ,అంజలి, సురేష్‌లు మహేష్‌ను మంగళవారం కలిసి రూ. 20వేల ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా మిత్రులకు మహేష్ అభినందనలు తెలిపారు. వీరు రాంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్నారు.

అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాధిక ఆటో యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాస్ రెడ్డి, బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్యతిథిలుగా హాజరయ్యారు. అనంతరం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకలు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఎండీ.అఫ్జల్



నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎండీ. అఫ్జల్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ నగర అధ్యక్షుడు పోగుల నరసింహరెడ్డిలు అఫ్జల్‌కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ .. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమే లక్ష్యంగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు సైనికుల్లా పని చేయాలన్నారు. బీఆర్ఎస్ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కరదర్శి పొన్నం తరుణ్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, మేడ్చల్ నియోజకవర్గం బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్ గౌడ్, కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, బొమ్మకు కళ్యాణ్, హైదరాబాద్ జిల్లా మాజీ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వరలక్ష్మి, సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి, రాపోలు శంకరయ్య, వెంకటేష్ గుప్తా, కుర్రి శంకర్, పోగుల దిలీప్‌రెడ్డి, తోటకూర రాజు యాదవ్, తోటకూర మల్లేష్ యాదవ్, సింగిరెడ్డి రాజు రెడ్డి, విశ్వం గుప్తా, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నవీన్, రాపోలు రామస్వామి, రాములు, బీరప్ప, గణేష్ నాయక్, సిల్వర్ విజయ్, అరవింద్ గౌడ్, జే.మహేష్ యాదవ్, గడ్డం సాయి, సూరి, తదితరులు పాల్గొన్నారు.

హాస్పిటల్‌కు వచ్చిన ప్రతి రోగికీ నాణ్యమైన వైద్యం అందాలి

- నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప
- హాస్పిటల్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు
- ఉత్తమ సేవలకు సత్కారాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హాస్పిటల్‌కు వచ్చే ప్రతి రోగికీ నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని పంజాగుట్ట నిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప చెప్పారు. మంగళవారం హాస్పిటల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం వైద్యులు, సిబ్బందిని ఉద్దేశించి డైరెక్టర్ మాట్లాడారు. నిమ్స్ చరిత్రలోనే తొలిసారిగా ప్రభుత్వం నుంచి రూ.కోట్ల నిధులను కేటాయిస్తున్నారని చెప్పారు. ఆస్పత్రి అభివృద్ధికి ఎలాంటి సహాయం అడిగినా ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ హాస్పిటల్‌ను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో సేవలందించేలా చొరవ తీసుకుంటున్నారని, మంత్రి హరీశ్‌రావు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ హాస్పిటల్‌ను అగ్రగామిగా నిలుపుతున్నారని చెప్పారు. పక్కనే మరో ఆస్పత్రిని రూ.1800 కోట్లతో 2వేల పడకలతో కొత్త ఆధునిక వైద్య సౌకర్యాలతో కూడిన 10 అంతస్థుల భవనానికి శంకుస్థాపన చేసినట్టు గుర్తు చేశారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు పేర్లను నిమ్స్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాల్సిన అవసరం ఉందన్నా రు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ నిమ్మ సత్యనారాయణ, డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్, సీఎంవో ఓఎస్డీ డాక్టర్ గంగాధర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ కష్టారెడ్డి, డాక్టర్ లక్ష్మి భాస్కర్, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్, వివిధ విభాగాల వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం, కార్మికులకు అభినందనలు

కష్టపడి పనిచేసే వారికి మంచి గుర్తింపు దక్కుతుందని నిమ్స్ డైరెక్టర్ బీరప్ప అన్నారు. ఆస్పత్రిలో ఒప్పంద పద్ధతిలో పనిచేసే పారిశుధ్య కార్మికులు (గార్బేజ్) లింగయ్య ఆహ్మద్ సేవల్ని కొనియాడారు. 30 ఏండ్లుగా పని చేస్తున్న వారి సేవలను వెలకట్టలేమన్నారు. వారి సేవలకు గుర్తుగా నగదు పురస్కారాన్ని డైరెక్టర్ చేతుల మీదుగా అందించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. ఆస్పత్రిలో వివిధ విభాగాల్లో సేవలందించిన వైద్యులు, సిబ్బందిని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పురస్కారాలను ప్రదానం చేశారు. వార్డు నిర్వహణలో మెరుగైన పనితీరు కనబరిచినందుకు ఆర్ఐసీయూ విభాగంలో విధులు నిర్వహించే హెడ్ నర్సు టి.కష్ణ, కేశవరావు మెమోరియల్ రోలింగ్ షీల్డ్ ఫర్ బెస్ట్ మినిస్ట్రీ రియల్ స్టాఫ్ విభాగంలో క్లైమ్ సెక్షన్ నుంచి రాధిక, రికార్డ్ అసిస్టెంట్, ఆఫీస్ సూపరింటెండెంట్ పద్మలత ఏసి-1 సెక్షన్, బెస్ట్ ఫ్యాకల్టీ, సీనియర్ ఫ్యాకల్టీలో యూరాలజీ హెచ్ఓడీ డాక్టర్ రాహుల్ దేవరాజ్. జూనియర్ ఫ్యాకల్టీలో అనస్తీషియా డాక్టర్ గీత, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ దాని యా దిల్‌షద్, ఎమర్జెన్సీ డిపార్టుమెంట్ సీఎంవో, బెస్ట్ రెసిడెంట్. సీనియర్ రెసిడెంట్ డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, (యూరాలజీ), జూనియర్ రెసిడెంట్ డాక్టర్ జి.సుప్రియ, డిపార్టుమెంట్ ఆఫ్ పాథాలజీ, నర్సింగ్ స్టాఫ్‌లో హెడ్ నర్స్ పి.సుశీల కుమారి, స్టాఫ్ నర్స్ షీబా, కాంట్రాక్టు స్టాఫ్ నర్స్ ఎస్.కే. ఆయేషా, టెక్నికల్ స్టాఫ్‌లో సీనియర్ టెక్నీషియన్స్ వీ కష్ణమోహన్, కె.మహేష్‌బాబు, కె.శ్రీనివాసరావు, సెక్యూరిటీ గార్డులలో కె.తిరుపతిరెడ్డి, డి.కమల్, ఔటు సోర్సింగ్ స్టాఫ్, సెమిస్కిల్డ్ లో రాము సూపర్వైజర్, సూర్యం, రోజా నాగదేవి కుమారి, రమణారావు, శ్రీనివాస్, అన్ స్కిల్డ్ విభాగంలో రాజేందర్, లక్ష్మణ్, సత్తెమ్మ, యాదగిరి, శ్రీనివాస్, రామ్మోహన్, లింగయ్య, ఆహ్మద్, డీపీఓ వర్కింగ్ ఐటీ సెల్ విభాగంలో రామకృష్ణ, ఉన్నారు

రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవాలి

- యూత్ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ సింధూజ రాణి



నవతెలంగాణ-ఘట్కేసర్

రక్త దానం చేసి ప్రాణదాతగా నిలవాలని నేషనల్ యూత్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ సింధూజ రాణి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అధ్యక్షుడు కే. వినోద్ కుమార్, చౌదరిగూడ గ్రామంలో మంచాల ధన్‌రాజ్ ఆధ్వర్యంలో వెంకటాద్రి టౌన్ షిప్‌లో యూత్ కాంగ్రెస్ ప్రతిమ సాయి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆమె బోడుప్పల్ కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అంతకుముందు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ట ఆంజనేయులు గౌడ్ జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా సింధూజ రాణి మాట్లాడుతూ.. యువత రక్తదానంలో ముందుండాలని, రక్తదానం మరొకరికి ప్రాణ దానమన్నారు. ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం వల్ల లభిస్తుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ఈ శిబిరంలో దాదాపు 100 మందికి పైగా రక్తదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రావణ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బండ్లగూడ క్రాంతి గౌడ్, అసెంబ్లీ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రె రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావు గౌడ్, ఎంపీటీసీ పులికంటి భాస్కర్ రెడ్డి, బండ్లగూడ అనిల్ గౌడ్, పసులాది నర్సింగ్ ముదిరాజ్ కుమార్, దమ్మాయిగూడ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సోమేష్, కీసర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివరామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేష్, కాంగ్రెస్ పార్టీ కొర్రెముల గ్రామ శాఖ అధ్యక్షుడు బైండ్ల జంగయ్య, నాయకులు నాగేశ్వరరావు, శేఖర్, వెంకటేష్, భాను, సందీప్, వెంకటేష్, ప్రశాంత్, మహేష్, సాయి, జక్క స్వామి, మణికంఠ, గౌతమ్ నాయక్, బ్లడ్ డొనేషన్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో యువతి అదృశ్యం



నవతెలంగాణ- జవహర్‌నగర్

ఆర్థిక ఇబ్బందులతో ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామానికి చెందిన గట్టు దీప్తీ, సోదరి హారిక కుటుంబ సభ్యులతో కలిసి జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో నివాసముంటుంది. ఈ నెల 14న గట్టు హారిక(21) ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో హారిక ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు సోదరి గట్టు దీప్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షలు విరాళం



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మండల పరిధిలోని పూడూరు గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మంత్రి మల్లారెడ్డి తనయుడు చామకూర మహేందర్ రెడ్డి ఆదివారం గ్రామంలో పర్యటించి రూ.2లక్షలను విరాళంగా అందజేశారు. ఇటీవల గ్రామంలో పర్యటించిన మంత్రి మల్లారెడ్డిని ముదిరాజ్ సంఘం నాయకులు కలిసి పెద్దమ్మ తల్లి ఆలయానికి ఆర్థిక సహాయం అందజేయాలని కోరగా వెంటనే స్పందించిన మంత్రి మల్లారెడ్డి ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేస్తానని హామీ ఇచ్చారు. హామీ ఇచ్చిన ప్రకారం ఆదివారం రూ.2లక్షలు మంత్రి తనయుడు అందజేయడంతో ముదిరాజ్ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబు యాదవ్,ఎంపీటీసీ రఘు,ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మర్కొంటి యాదయ్య,యూత్ అధ్యక్షుడు నాగరాజు, ఉపాధ్యక్షులు జీ.పరమేష్,నీరుడి శ్రీరామ్,మాజీ అధ్యక్షుడు సారా రామలింగం,మాజీ వార్డు సభ్యుడు తుపాకుల కృష్ణ,నాయకులు తుపాకుల దేవేందర్,మర్రి చెట్టు శ్రీను,బాలనందం,మేకల బాలు తదితరులు పాల్గొన్నారు.

ఊరూ..వాడా.. జెండా వందనం



డీఈవో కార్యాలయంలో



టీఎస్జీవోస్ ఆధ్వర్యంలో







కాప్రాలో..





జవహర్‌నగర్‌లో-సిటీబ్యూరో



శామీర్‌పేటలో..



ఉప్పల్‌లో..



కీసరలో..



మేడ్చల్‌లో..



బోడుప్పల్‌లో..

నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎస్జీవోస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర్యం దినోత్సవాన్ని పురస్కరించుకుని టీఎస్జీవోస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా భవన ఆవరణంలో జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మెన్ అండ్ జిల్లా అధ్యక్షులు బి.రవి ప్రకాష్ జాతీయ జెండాను ఎగరేసి జాతీయ గీతం ఆలపించి గౌరవ వందనాలు సమర్పించారు. కార్యక్రమంలో టీఎస్జీవోస్ కేంద్ర సంఘం ఈసీ మెంబర్లు పి.ఈశ్వర్, శశికాంత్, జిల్లా కార్యదర్శి భరత్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీచంద్, ఘట్‌కేసర్ యూనిట్ అధ్యక్షులు గిరికాంత్, రామ్ చందర్, అరుణ, మల్కాజిగిరి యూనిట్ సెక్రటరీ అండ్ కోశాధికారి శ్రీనివాస్, మేడ్చల్ యూనిట్ అధ్యక్షులు నజీమా - సత్యజ్యోతి పాల్గొన్నారు.

డీఈవో ఆఫీస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

గన్‌ఫ్రౌండీలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎస్జీవోస్ స్కూల్ ఎడ్యూకేషన్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం.భాస్కర్, అసోసియేట్ అధ్యక్షుడు వి.డేవిడ్, కోశాధికారి ఎస్.డీ ప్రేమ్ కుమార్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, ఈసీ ముజాహిద్, ఫోరం సెక్రటరీ సచిదానంద చారి తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో..

మేడ్చల్ మండలం,మున్సిపల్, గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం నిర్వహించారు. మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని మంత్రి మల్లారెడ్డి ఆవిష్కరించారు. పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహ రెడ్డి ,కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, ఎంపీడీవో పద్మావతి, తదితరులు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను చైర్మెన్ దర్గా దయాకర్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో..

తూంకుంట మున్సిపాల్టీ, శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో, వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో, యువజన సంఘాల ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు వాణి, వత్సలా దేవి, తహశీల్దార్లు వాణి రెడ్డి, సత్యనారాయణ, మున్సిపల్ చైర్మెన్ కారంగుల రాజేశ్వర్ రావు, కమిషనర్ జైతురాం నాయక్, ఎంపీపీలు హారిక మురళీగౌడ్, ఎల్లూభాయిబాబు, జెడ్పీటీసీ అనిత లాలి, శామీర్ పేట సొసైటీ చెర్మెన్ మధుకర్ రెడ్డి, పాల్గొన్నారు.

ఉప్పల్‌లో..

77 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వార్డు కార్యాలయంలో, చిల్కానగర్ డివిజన్ పరిపాలన కార్యాలయంలో, చిల్కానగర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, నారాయణరెడ్డి, ఎండీ. మహమూద్, పండ్ల కిషన్ గౌడ్, వీబీ. నర్సింహ ఉన్నారు.

డీఎస్ఎల్ వర్చుర్ మాల్ లో

77వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని డీఎస్ఎల్ వర్చుర్ మాల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీఎస్ఎల్ వర్చ్యూర్ మాల్ ఉప్పల్ సీఐ గోవింద్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ డీఎస్ఎల్ వర్చుర్ మాల్ ఆపరేటింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌లో..

భారత స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు సాగుదామని మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కల్యూరి ఎల్లయ్య అన్నారు. మంగళవారం మేడిపల్లి ప్రెస్‌క్లబ్ వద్ద 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎగురవేశారు.

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మేయర్ సామల బుచ్చిరెడ్డి, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మేడిపల్లి పీఎస్‌లో సీఐ గోవర్ధన గిరి, తహశీల్దారు కార్యాలయంలో హసీనా, కాంగ్రెస్ కార్యాలయం వద్ద వజ్రేష్ జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

అశోక్ నగర్ నార్త్ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద6వ డివిజన్ కార్పొరేటర్ అజయ్ కుమార్ యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు.

నారాయణ పాఠశాలలో మేడిపల్లి సీఐ గోవర్ధనగిరి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ద్దేశించి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య స్ఫూర్తితో మనం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

జవహర్‌నగర్‌లో..

ఎందరో వీరుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం అని, స్వాతంత్ర్యోద్యమంలో తెలంగాణ ప్రజలు, సమరయోధుల సేవలు ఎంతో విలువైనవని మేయర్ మేకల కావ్య అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కార్పొరేషన్ కార్యాలయంలో జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాప్రాలో..

చర్లపల్లి పారిశ్రామిక వాడలో చర్లపల్లి ఇండస్ట్రీస్ అసోసియేషన్ ప్రాంగాణం లో సీఐఏ ప్రెసిడెంట్ కే.గోవిందారెడ్డి మన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్య చట్టం అమల్లోకి వచ్చిందన్నారు.

ఏఎస్‌రావు నగరలోని అక్షర అంతర్జాతీయ పాఠశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆటా, పాటలు, నాటకలతో ప్రేక్షకులను అలరించారు. అక్షర పాఠశాల హెచ్ఎం రితిక మాట్లాడుతూ "విద్యార్థులు దేశ భక్తిని పెంపొందించుకోవాలన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కాప్రా మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతీ సుభాష్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

బీజేఆర్ కాలనీ, జమ్మి గడ్డలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఏఎస్‌రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషాసోమశేఖం రెడ్డి పాల్గొని జెండా ఎగురవేశారు.

77వ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ వార్డు కార్యాలయంలో, తిరుమలానగర్ మండల పరిషత్ ఉన్నత పాంశాలలో కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ జెండా ఆవిష్కరించారు.

77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కుషాయిగూడ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జెండావందనం కార్యక్రమాన్ని బస్‌స్టాప్ వద్ద గ్రామ పెద్దలతో కలిసి వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమ శేఖర్‌రెడ్డి హాజరయ్యారు. పండాల శివకుమార్‌గౌడ్ జెండా ఎగరవేశారు.

ఆరోగ్యశ్రీ అమలులో ..

నిమ్స్‌కు పురస్కారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న నిమ్స్ ఆస్పత్రికి అరుదైన పురస్కారం దక్కింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిమ్స్ తరపున ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ మహేష్ బాబుకి పురస్కారాన్ని అందజేశారు. ఆస్పత్రిలో ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన, ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేస్తూ వీటి ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నందుకు ఆస్పత్రిని ఎంపిక చేశారు.

సబ్జీమండి గంగపుత్ర సంఘంలో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సబ్జీమండి గంగపుత్ర సంఘం అండ్ గంగపుత్ర యువజన సంఘం, తల సేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సబ్జీమండి గంగపుత్ర సంఘంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితులుగా విచ్చేసిన విరించి హాస్పిటల్స్ చైర్‌పర్సన్ కె.మాధవిలత అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తూ రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు సుమారుగా 100కు పైగా యువకులు, మహిళలు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గోవింద్ రాఠి, గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఆనందేశి విజయ్ కిషోర్, సలహాదారులు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలో 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక్ నగర్‌లోని కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం బాలానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వివిధ కాలనీలలో పర్యటించారు. జాతీయ పతకాలు ఆవిష్కరించి దిల్ కుష్ నగర్‌లో క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన యువతకు మెమెంటోస్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి అందచేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహిళలు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యువత ఆన్ లైన్ గేమ్‌ల నుండి బయటకు రావాలి



నవతెలంగాణ-బాలానగర్

క్రీడలతో శారీరక మానసికంగా దృఢంగా ఉంటుందని, విద్యార్థి దశ నుండే యువత చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని, బాలానగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎండి ఖాజా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులు అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ ఖుష్ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యువతకు, విద్యార్థులకు క్రికెట్, వాలీబాల్, క్యారమ్ బోర్డు టోర్నమెంట్స్ నిర్వహించారు. యువత, పిల్లలు మొబైల్, ఆన్ లైన్ గేమ్‌లలో నిమగ్నం కాకుండా శారీరక శ్రమను కలిగించే కబడ్డీ, ఖోఖో మరియు వాలీబాల్ ఆటలను మైదానాల్లో ఆడడం ద్వారా మానసికంగా శరీరకంగా దృఢత్వాన్ని పొందుతా రని, ఆటలకు వయస్సుతో సంబంధం లేకుండా నిర్వహించామన్నారు. .ఎండి. ఖాజా, సీనియర్ నాయకుడు శ్రీనివాస్ సన్మానించారు.

అభివృద్ధి పథంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా

- రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి
- కలెక్టరేట్‌లో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి
- ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ప్రతిభ చూపిన అధికారులు, సిబ్బందికి అవార్డులు, ప్రశంసాపత్రాలు ప్రధానం





నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుంచామని, ఈ విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారం ఎంతో ఉందని రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన, ఫ్యాక్టరీలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలంగా జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లాను అన్ని రంగాల్లో మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధి ముందుంచేందుకు కృషి చేయాలని అధికారులను కోరారు. స్వాతంత్ర్య సమరయోధులు జన బాయిపి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయా పాఠశాలల విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అహుతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలోని 285 స్వయం సహాయక సంఘాలు (సెల్ఫ్ హెల్ప్ గ్రూపు)లకు రూ.22 కోట్ల 55 లక్షల నిధులను ఆ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ పద్మజారాణికి చెక్కు రూపకంగా అందించారు. మెప్మా వారికి 521 స్వయం సహాయక సంఘాలకు, రూ.47 కోట్ల 98 లక్షలకు సంబంధించిన చెక్కును పీడీ అనిల్‌కు జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మెన్ శరత్ చంద్రారెడ్డి, జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, అదనపు కలెక్టర్లు విజయేందర్‌రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, డీసీపీ శబరీష్, ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రధానికి పాలించే హక్కు లేదు



నవతెలంగాణ-మల్కాజిగిరి

ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలన సాగిస్తున్నా ప్రధాని నరేంద్ర మోదీకి పాలించే హక్కు లేదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ముస్తాల కృపా సాగర్ అన్నారు. మంగళవారం మల్కాజిగిరి సీపీఐ(ఎం),సీఐటీయు మండల కమిటీల ఆధ్వర్యంలో జండావిష్కరణ కార్యక్రమంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రెండు చోట్ల జాతీయ జెండాను ఎగరవేశారు. కామ్రేడ్ నారాయణ రెడ్, సీనియర్ నాయకులు, కామ్రేడ్ యాదగిరి, బీసీడబ్ల్యూ నాయకులు జండావిష్కరణ గావించారు. అనంతరం కృపాసాగర్, నారాయణ రెడ్డి, గుంటి లక్ష్మన్, విజయ్ కుమార్, కొండల్ అందరూ ప్రసంగిస్తూ కేంద్రంలో భారత ప్రధాని మోడి పాలనను తీవ్రంగా ఖండించారు. మోడి బీజేపీ పాలన అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయి. తద్వారా నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. పారిశ్రామిక చట్టాలను రద్దుచేస్తు మూడు రకాల కోడ్‌లను తీసుకొచ్చారు. కార్మికుల హక్కులను రద్దుచేసారు. ప్రభుత్వ రంగ సంస్థలు పరిశ్రమలను ప్రయివేట్ పెట్టుబడిదారులకు అమ్ముతున్నారు. వైద్య,విద్యా రంగంను పట్టించుకోవడం లేదు. పేదలకు ఇండ్లు నిర్మించి ఇస్తామని మోసం చేసారు. రాష్టాలకు సహకారం లేదు. అన్నిటికన్నా ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని అమలు చేయడం కోసం మతాల మధ్య ఘర్షణను సృష్టిస్తున్నారు. మైనారిటీల మీద, క్రిస్టియన్‌ల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయి. మణిపూర్‌లో కుకీ తెగకు సంబంధించి మహిళల మీద బహిరంగ అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. అయినా మణిపూర్ ముఖ్య మంత్రి, ఈ అల్లర్లు మామూలే అని సిగ్గు విడిచి స్టేట్మెంట్ ఇస్తున్నాడు. అందుకే మోడి ప్రభుత్వాన్ని ఖచ్చితంగా గద్దెదించాలి.కేసీఆర్ చేసిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి అమలు కావడంలేదు. పేరుకు అక్కడ క్కడ అమలు చేసినా కేటీఆర్ కార్యకర్తలే లబ్ది పొందుతున్నారు. ఆశలు చూపించి ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని కోరుతూ ప్రసంగించారు. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురి కావడం ఖాయం అని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యువజన సంఘ నాయకులు శ్రీనివాస్, సాయి, ప్రదీప్, నర్సింగ్ రావ్, మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

భారత కీర్తిని ప్రపంచ వేదికలపై నిలపాలి



నవతెలంగాణ-కూకట్‌పల్లి


భారత దేశ కీర్తి పతాకాన్ని ప్రపంచంలోని దేశ విదేశాల వేదికల పై నిలపాలని ఆకాంక్షించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, 77 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి, ప్రజలందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా కూకట్‌పల్లి శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్లో జెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహానుభావుల త్యాగం గురించి నేటి యువత తెలుసుకుని, భారత దేశ పౌరులుగా భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి, ఆల్విన్ కాలని సాయి నగర్‌లో ఎస్ఎ స్‌డీ గ్రామర్ హై స్కూల్‌లో ,77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరెస్పాండెంట్ సురభి రవీందర్ రావు, సురభి దుర్గా వాణిలు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా సురభి రవీందర్ రావు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సురభి రవీందర్ రావు మాట్లాడుతు భారత దేశ గొప్పదనాన్ని పాఠశాల చిన్నారులకు వివరిస్తూ, ఎందరో నాయకులు తమ ప్రాణాలను సైతం లెక్క చే యకుండా, వారి జీవితాలను త్యాగం చేశరన్నారు. అలాగే సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్ లాంటి వారు నాటి బ్రిటిషర్లకు ఎదురొడ్డి తమ ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా వదిలేసి చేసిన పోరాటాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు, అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా పా ఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురభి తేజస్విని, వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, శైలజ తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎస్‌డీ గ్రామర్ హై స్కూల్‌లో...

కుత్బుల్లాపూర్: నాలెడ్జ్ ఐకాన్ స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం దేశానికి స్ఫూర్తిదాయకం అని ప్రతి ఒక్కరూ దేశ భక్తితో, భారతీయతతో జాతీయతా భావం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ఎం.వై.రాజేశ్ కుమార్ మాట్లాడుతూ ఎందరో సమర యోధుల ప్రాణ త్యాగం ఫలితంగా స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నామని, కావున వారికి మనసారా నివాళులు అర్పిస్తూ సగర్వంగా స్వాతంత్ర్య వేడుకలు జరిపినట్టు తెలిపారు. ఈ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నాలెడ్జ్ ఐకాన్ స్కూల్‌లో ...

కుత్బుల్లాపూర్: 77వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా, కుత్బుల్లాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా జడ్.పి.హెచ్.ఎస్ డెవలప్మెంట్ చైర్మెన్ కె.పి. విశాల్ గౌడ్ విచ్చేసి, ఎగ్జామ్ కాంపిటీషన్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు మెమెంటోలు అందజేశారు. కుత్బుల్లాపూర్ గ్రామంలో గల కుతుబ్షాహీ మసీద్ వద్ద, కూరగాయల మార్కెట్ వద్ద, ఆటో స్టాండ్ వద్ద , భూమి రెడ్డి నగర్, న్యూ ప్రశాంత్ నగర్, కళావతి నగర్, సూరారం, గాంధీ నగర్ తదితర బస్తీలలో, కాలనీలలో యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్. జాతీయ జెండాను ఆవిష్కరించారు.



జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్‌లో ...

బాలానగర్: 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకలలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగాల ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. దేశానికి త్యాగమూర్తుల చేసిన సేవలు, త్యాగాలను మరువలేనివన్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అలాగే కూకట్‌పల్లిని ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అందరూ పునరాంకితులై వారిని బలపర్చా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ ...

నేరడ్‌మెట్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జార్జ్ విల్సన్, ప్రధాన కార్యదర్శి బాలాజీ గౌడ్ ఆధ్వర్యంలో



ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ...

ఏర్పాటు చేసిన జాతీయ జెండాను స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్యఅతిథిగా విచ్చేసి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన పూర్తి మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన అనంతరం స్లాబ్ కూడా తన సొంత ఖర్చులతో నిర్మిస్తానని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. అనంతరం మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జార్జ్ విల్సన్, ప్రధాన కార్యదర్శి బాలాజీ అధ్యక్షతన తయారు చేయించిన ప్రెస్ క్లబ్ సభ్యుల ఐడీ కార్డులను ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రతి సభ్యుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ఎమ్మెల్యే చేస్తున్న సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ సంక్షేమ నిధి కోసం 353 గజాల స్థలాన్ని అందించడం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దుండిగల్: కొమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ (సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం)లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై పోలీసుల గౌరవ వం



ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దనం స్వీకరించారు. అధికార యంత్రాంగం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాల పై ప్రజలకు ఎమ్మెల్సీ వివరించారు. అనంతరం విధుల్లో ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, జిల్లా కలెక్టర్ హేమంత్ భోర్కడే, ఎస్పీ సురేష్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డి.వేణు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దుండిగల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో



టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి

77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లి, నిజాంపేట్ ప్రగతినగర్ , రాజీవ్ గృహకల్ప, దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గండిమైసమ్మ, గగిలాపూర్ పలు సర్కిల్ పరిధిలో జెండా వందన కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా హాజరై నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10లోని లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్ విద్యార్థులు 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దేశభక్తి సజనాత్మకతను భారతీయ సంస్కృతిని తెలియజేస్తూ ఫ్యాషన్ వాక్, డాన్సులతో ఫ్యాషన్ పరిణామాన్ని హైలైట్ చేసే ప్రదర్శన ద్వారా విద్యార్థులు తమ సజనాత్మకత, నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నిఫ్టీ మాజీ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ ఈఆర్.పిఎల్ పాండా, మిసెస్ ఇండియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ 2023 ఫైనలిస్ట్ మాధురీ బిస్వాస్‌తో పాటు లఖోటియా కాలేజ్ ఆఫ్ డిజైన్ నిర్వహకులు అఫాన్, అజార్ అయుషా, ఫ్యాషన్ విద్యార్థులు పాల్గొన్నారు.

హెచ్ఆర్సీలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కమిషన్ కార్యదర్శి డీ.ఆర్.గార్గ్ (రిటైర్డ్ ఐఎఎస్) జాతీయ జెండాను ఎగరేసి అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

శక్తి మహిళా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-మల్కాజిగిరి

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, దౌర్జనానికి వ్యతిరేకంగా ముందుకు సాగాలని శక్తి మహిళా సంగం అధ్యక్షురాలు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు కె. అనురాధ రెడ్డి అన్నారు. మంగళవారం సంగం కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో జెండా ఆవిష్కరణలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జాను, కవిత, బుచ్చమ్మ, శిరీష, కవిత,పద్మ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ మాకు న్యాయం చేయండి

ఉద్యమకారుల సంఘం




నవతెలంగాణ-జగద్గిరిగుట్ట


ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించిన తెలంగాణ ఉద్యమకారులు నేడు పూటగడవని పరిస్థితిలో దుర్భర జీవితాలను వెల్లదీస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ తమను ఆదుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమకారుల సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తా వద్ద ఉద్యమకారుల సంఘ సభ్యులు దీక్ష చేపట్టారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు నాయక్ వాడి లక్ష్మణ్ గౌడ్, మహమ్మద్ ఫయాజుద్దీన్,మహమ్మద్ రషీద్ మాట్లాడుతూ 2021 నుండి నేటి వరకు ఉద్యమకారులుగా తమకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సంక్షేమ ఫలాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో ఎన్ని ఒడుదుడుకులు ఎదుర్కొన్నా తెలంగాణ వస్తే మా బతుకులు బాగుపడతాయని త్యాగాలు కూడా చేశామని కానీ మా జీవితాలు అప్పటికంటే ఇప్పుడు దయనీయంగా మారాయని వాపోయారు. త్యాగాలు మావి భోగాలు అనుభవిస్తున్నారన్నారు .ప్రభుత్వం ఉద్యమకారులైన తమను గుర్తించి సంక్షేమ ఫలాలు అందజేయడంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ,రాష్ట్ర మంత్రి కేటీఆర్ ను కోరారు. తమ కుటుంబాలకు భరోసా ఇవ్వాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం నాయకులు ఎస్. రాములు గౌడ్ ,మొహమ్మద్ మెహబూబ్ ,ఎండి అన్సర్, బి. శ్రీధర్ గౌడ్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధి సుమిత్ర నగర్ కమిటీ హాల్ ఆవరణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు కమిటీ సభ్యులు బస్తివాసులు ఘనంగా జరుపుకున్నారు ప్రముఖ సామాజికవేత్త శాంతప్ప కోలార్ పాల్గొని జెండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు అశోక్ కోలార్ ఉపాధ్యక్షులు బండి డేవిడ్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ముదిరాజ్ బస్తీ వాసులు పాల్గొన్నారు. నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాల్టీ గండి మైసమ్మ పరిధిలోని సాయి పూజా కాలనీలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ హాజీ హాజరై మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండి ముస్తఫా, బస్తీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. నవతెలంగాణ-దుండిగల్



మద్దూర్ నగర్‌లోని చైతన్య విద్యానికేతన్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని (2022-23) 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ట్రస్మ అధ్యక్షులు పాఠశాల కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

వీధి దీపాలు ప్రారంభించిన కార్పొరేటర్ దొడ్ల



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, ఆల్విన్ కాలనీ ఫేస్ 2 జి.ఎస్.ఆర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 18 వీధి దీపాలను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజల భద్రత, సౌకర్యం కోసం డివిజన్ పరిధిలో ఉన్న డార్క్ స్పాట్లను గుర్తించి, వీధిలైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జి.ఎస్.ఆర్ నగర్ కాలనీలో మొత్తం 18 వీధిలైట్లను ఏర్పాటు చేశామని అన్నారు. వీధిలైట్లు ఏర్పాటుతో చీకటి ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలు, ప్రమాదాలు జరగకుండా ఉంటాయని, అలాగే ఇన్ని రోజులుగా ఈ ప్రాంతంలో వీధి లైట్లు లేకపోవడం వల్ల కొందరు యువకులు, చెడు వ్యసనాలకు అలవాటు పడి, మత్తు పదార్థాలు సేవించే వారని ఇక పై అలాంటివి జరిగే అవకాశాలు లేవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు కాశినాథ్ యాదవ్, భాస్కర్ రెడ్డి, యాదవ్ రెడ్డి, ఇస్మాయిల్, కండక్టర్, గోపాల్ రెడ్డి, మాణిక్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

సీఐ.రవికుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ ఆర్. చంద్రకళ



నవతెలంగాణ-మల్కాజిగిరి

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కళ్యాణ్ నగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం 76వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి సీఐ.రవికుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, శుభాకాంక్షలను తెలియజేశారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్కూల్‌లో పిల్లలకు వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభను కనబరిచిన పిల్లలకు వారి చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

మేయర్ సమక్షంలో కార్పొరేటర్ జన్మదిన వేడుక



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 9 వ డివిజన్ కార్పొరేటర్ రజిత రవికుమార్ జన్మదిన వేడుకలు నిజాంపేట్ నర్సరీ వద్ద మంగళవారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి సమక్షంలో కార్పొరేటర్ ఘనంగా నిర్వహించారు. అనంతరం మేయర్ వారిని శాలువాతో సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ రామకృష్ణ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, బీఆర్ఎస్ అనుబంధ కమిటీల సభ్యులు తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలలో, ప్రధాన కూడళ్ళలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘాల నాయకులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను మంగళవారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఉప కమిషనర్లు, జోనల్ సిబ్బంది, కూకట్ పల్లి, మూసాపేట సర్కిళ్ళ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు



జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ



జెండాను ఆవిష్కరించిన జనసేన పార్టీ నాయకులు



న్యూఎరా స్కూల్లో జెండాను ఆవిష్కరించిన కరస్పాండెంట్





కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



రాందేవ్ రావు వైద్యశాల యాజమాన్యం



జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లోని కూడళ్ల వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

బాలిక అదృశ్యం

నవతెలంగాణ-అంబర్‌పేట

ఇంటి నుంచి బయటకు వెళ్ళిన బాలిక అదృశ్యమైన ఘటన కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఎన్. రామలక్ష్మణ రాజు తెలిపిన వివరాల ప్రకారం తిలక్ నగర్ లోని ఓ అపార్ట్మెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న సోమయ్య రెండో కుమార్తె రమ్య (15) ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. గత కొంత కాలంగా రమ్య మానసిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో పదిరోజులుగా స్కూల్కు వెళ్లడం లేదు. సోమవారం సాయంత్రం ఇంట్లో తల్లిదండ్రులు బయటకు వెళ్లిన సమయంలో ఇంటినుంచి రమ్య బయటకు వెళ్ళి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు వివిధ ప్రాంతాల్లో ఎంత వెతికినా ఆచూకి లభించలేదు. దీంతో మంగళవారం తండ్రి సోమయ్య కాచిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు సీసీ కెమరాలను పరిశీలిస్తున్నారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



అబిడ్స్ నవతెలంగాణ పేపర్ ఏజెన్సీ నిర్వాహకులు జహీర్, హజార్ ల నేతృత్వంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పత్రిక ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ -సుల్తాన్ బజార్

జీవో 14 అమలు ద్వారా వేతనాల పెంపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాల యంలో మంగళవారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ దాన కిషోర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిం చి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులు, ఉద్యోగులు, కార్మికులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జలమండలి కార్మికులకు జీవో నెం.14 ను అమలు చేయడం ద్వారా వారికి వేతనాన్ని రూ. 9 వేల నుంచి రూ.15 వేలకు పెంచామన్నారు. దీని వల్ల బోర్డులో పనిచేసే కార్మికులు, సిబ్బంది కనీస వేతనం రూ.15 వేలు ఉందని తెలిపారు. ప్రస్తుతం జలమండలిలో నీటిసర ఫరా, ఐటీ, ఎస్టీపీలు, ఇతర అన్ని విభాగాల్లో ఆధునిక సాంకేతికతను అమలు చేస్తున్నామన్నారు. వినియోగదారులకు మరిన్ని ఉత్తమమైన సేవలందించేందుకు ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి సంస్థలతో పలు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు వివరించారు. ఇవే కాకుండా దేశంలోని అత్యుత్తమ సంస్థలతో కలిసి పనిచేస్తున్న ఏకైక సంస్థ జలమండలి అని కొనియాడారు. రాబోవురోజుల్లో 24 గంటలూ తాగునీరు అందించేందుకు ప్రణాళికలు రచిస్తు న్నామన్నారు. దళితబంధు పథకంలో బాగంగా పలువురు కార్మికులకు 160 వాహనాలను సైతం త్వరలో అందిం చనున్నట్టు తెలి పారు. జలమండలి కార్మికులకు జీవో నెం.14 అమలు చేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన ఎండీ దానకిశోర్‌ను రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మెన్ పి.నారాయణ శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ బాబు, రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ఆపరేషన్స్ - 2 డైరెక్టర్ స్వామి, వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, అసోసియేట్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, సీజీఎంలు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



పోలీస్ కమిషనరేట్‌లలో జెండా పండుగ

నవతెలంగాణ-సిటీబ్యూరో

బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్‌కంట్రోల్ సెంటర్, నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జాయింట్ సీపీ పరిమళ హనానూతన్ చేతుల మీదుగా జాతీయ జెండావిష్కరణ చేశారు. అమరవీరులకు నివాళులర్పించారు. ప్రతీ ఒక్కరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు జాయింట్ సీపీలు, డీసీపీలు, ఏసీపీలు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో...

నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాచకొండ సీపీ డీఎస్ చౌహన్ జాతీయ జెండా విష్కరణ చేశారు. స్వాతంత్ర్య అమరవీరులకు ఘనంగా



నివాళులర్పించారు. ప్రతీ ఒక్కరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ ఏ. సత్యనారాయణ, ఎస్బీ డీసీపీ బాలస్వామి, క్రైం డీసీపీ అరవింద్, అడ్మిన్ డీసీపీ ఇందిర, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, మినిస్ట్రీరియల్ స్టాప్ తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S No.1408 OF 2023

Between:
ICICI Bank LIMITED ...Plaintiff
AND
AMRIT RAJ KALASHAKUM, ...Defendant

AMRIT RAJ KALASHAKUM, S/ORaman Raj Kalashakum, Aged: Major, Occ: Service G-1, Sri Krishna Brundhavan Apartmentroad No-5, Near Rajadhani School, Nizampet Village Brundhavan Hills Colony, Hyderabad500001 ....Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **31-08-2023** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B. PRAVEEN KUMAR
Advocate

IN THE HONOURABLE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : MALKAJGIRI
O.S.No. 529 OF 2023

BETWEEN:
1 S. PanduRagaRao, s/o late AdinaranaRao, 202 srikalyani plaza, p no 706,707, Defence colony, Near Bavans junior college, Sainikpuri, MAKAJGIRI, HYD 500094.
2. Narayani Shymala c/o venkateswaraRao Rest do..
3. Pillrisetti Sharmala, SrinivasaRao, plot no 1604, Rainbow vesta rock Garden, moosapeta, medchel, MALKAJGIRI ...Plaintiffs

AND

1. THE TAHSILDAR, Office of the Tahsildar Malkajgiri Mandal, Hyd
2. ALL CONCERNE ...Defendants

To
Whom so ever nit may concern the plaintiffs herein are filed the above suit for issuance of legal heir certificate, the same is posted on 21/8/2023. If anyone having objections please attend before the Hoounourable court on that and raise any objection if no objection the same will be decided infavor of the plaintiff. This notice is issued as per the, directions on the Hon'ble court.

BY ORDER OF THE COURT
K.V.N. Suryaprakash Rao
Advocate,
Srisairesidency, flat no 201, Chaithanyapuri- 50006 Hyderabad.
Cell: 9490302494.

IN THE HONOURABLE COURT OF THE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S No. 460 OF 2021

Between:
ICICI Bank LIMITED ...Plaintiff
AND
Bogi Malusuru ...Defendant

To
Bogi Malusuru S/o Venkaiah Bogi H.No-3-2-2, Municipality line, Old Palwancha, Palwancha, Khammam. ...Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **04-09-2023** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B. PRAVEEN KUMAR
Advocate

IN THE HONOURABLE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD

O.S No. 1404 OF 2023

Between:
ICICI Bank LIMITED ...Plaintiff
AND
KORE RANGABABU ...Defendant

To
KORE RANGABABU S/o Ksrc Rao, Aged: Major, Occ: Service, EWS 430 First Floor Phase 11r.no.2 KPHB Colony, Kukatapally, N/R Ramalayam Hyderabad 500072 ....Defendant

Whereas the above named plaintiff filed suit against the defendants for Recovery of Claim and the same is posted to **31-08-2023** at 10-30 A.M for your appearance. You are hereby directed by the Hon'ble Court to appear before the said Court on the date and time mentioned above. Otherwise the matter will be heard on your absence.

//BY ORDER OF THE COURT//
B. PRAVEEN KUMAR
Advocate

IN THE COURT OF THE M.A.C.T CUM I ADDL.DIST.JUDGE AT;MAHABUBNAGAR
O.P.No.449 of 2021

Between:
Muppidi Anasuya and others ....Petitioners
And
Siva Kumar Y.K. and others .....Respondents

TO,
Bhaskar Bommear, S/o B.Ramchandr am, aged not known,but major,Occ;own er of the Car bearing No.TS-10-UC-3128 ,R/o.H.No.7-3-633,Audaiah Nagar,Ghas mandi, Secundera bad,Telangana State. .....Respondent No.2

Take notice of the fact that in the above O.P filed for compensation U/s.166 M.V. Act,1988 against you and two others and it is posted on 01-09-2023 for your appea rance,in person or through an Advocate,in case you failed to appear before this Hon' ble court on 01-09-2023 at 10;30 AM,the case will be decided as expate against you.

//By order of the court//
A.HARI CHANDRA REDDI
Advocate,
Mahabubnagar.
Cell ;9603361999

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Chikkadpally Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Sri Kola Ravikiran, S/o. Raja Shekhara, aged about 51 years, Occupation: Business, R/o. H.no.10-6-96, Girmajipet, Bodrai, Warangal**, has approached our client for trade finance and accepted to deposit his title deeds in the respect of the property

SCHEDULE OF PROPERTY:-

All that the Flat No.504 in Fourth Floor, in SRI KUBERA NILAYAM", bearing House No.11-8-99/106/2/504 (PTI NO. 1031122076), admeasuring 1065 square feet including common area and balconies along with Car parking and together with undivided share of 38.66 square yards or 32.32 square meters, out of total extent of 895 square yards of Plot No.V-8 (Part), in forming part of Sy.No.8, Ward No.11, Block No.8, Situated at Narasimhapuri Colony, Saroor Nagar Village and Revenue Mandal, Ranga Reddy District, under Saroor Nagar Circle-5 of L.B. Nagar Zone, GHMC and bounded by:- Boundaries for the entire land:- **North** : Neighbor's Land (House), **South**: Neighbor's Land, **East** : Road, **West** : Land in Survey No.6, Boundaries for Flat:- **North** : Staircase, **South**: Open to Sky, **East**: Corridor, **West**: Open to Sky, as security for the loan availed by him. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD.
Mobile No.9963874156

NOTICE
U/ORDER-V RULE 20C.P.C.
IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT : SRIKAKULAM
I.A. 1842/2022 in O.S. 16/2019

Between:-
Yedla Narsimhu .....Petitioner/Plaintiff
And
1. Komanapalli Suryanarayana Naidu (Since died)
2.Komanapalli Valisi Naidu and others ... Respondants/ Defendants

To
R.6./Proposed 6th defendant
Neyagapula Vykunta Rao, s/o Ananda Rao, Hindu, aged 36 years, real estate business, r/o H.No.1-8-3/12, 2nd Floor, Geetha Residency, Raveendra Nagar Colony, Habsiguda, Uppal Post, Greater Hyderabad Municipal Corporation, Medchal Malkajgiri Dist., Telangana State.

WHEREAS the above named plaintiff has instituted the above mentioned petition in the above suit against you for adding you as 6th petitioner in the above petition and as proposed 6th defendant in the suit.

You are hereby summoned to appear before the above Court in person or through pleader on **25-08-2023, at 10.30 AM** in the fore noon, to answer the claim in I.A. 1842/2022 in O.S. 16/2019 as to why you should not be added as 6th defendant in the above suit and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defence. Take notice that, in default of your appearance on the day in the mentioned court, the above petition will be heard and determined in your absence treating you as ex-parte.

By order of the above Hon'ble court, dt. 7th day of August, 2023
Srikakulam,
Dt.14-08-2023

Chamalla Narasimha murthy
Advocate,
New Colony, Srikakulam
Mobile: 9440344929

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE AT SANGAREDDY
MV.OP.NO. 48 OF 2022

BETWEEN:
Palthya Takru ...Claimant
AND
Sadhanagiri Pochaiah and others ... Respondents

To
Kandakatla Janga Reddy S/o. K. Lachi Reddy, Aged: Major, Occ: Owner of the Bus bearing No. TS-08-UB-2134, R/o. Plot No. 14, Shanthinagar, Hayathnagar, Hyderabad-501505

NOTICE

To take notice that the claimant filed a claim for compensation against the respondents and the same case is posted to 23-08-2023 for your appearance (Respondent No.2) before Hon'ble II Additional District Judge, Sangareddy at 10.30 A.M., by person or through counsel failing which the matter will be decided against you.

// BY COURT ORDER //
T.Sathyanarayana,
Advocate-Sangareddy
Cell: 9989744999.

Date:16-08-2023
Place: Sangareddy.

IN THE COURT OF THE M.A.C.T CUM I ADDL.DIST.JUDGE AT;MAHABUBNAGAR
O.P.No.479 of 2021

Between:
India Yadamma and others ....Petitioners
And
Siva Kumar Y.K. and others .....Respondents

TO,
1) Siva Kumar Y.K,S/o. Satyanarayana Murty,aged about 33 years,Occ;Driver of Car bearing No.TS-10-UC-3128,R/o. P.No.205,New Vasavi Nagar,near Sai Ba ba Temple Karkhana, Secunderabad.Hyd,T.S., Pin-500015
2) Bhaskar Bommear,S/o B.Ramchandr am, aged not known,but major,Occ;own er of the Car bearing No.TS-10-UC-3128 ,R/o.H.No.7-3-633,Audaiah Nagar, Ghas mandi, Secunderabad, Telangana State. .....Respondent No.1& 2

Take notice of the fact that in the above O.P filed for compensation U/s.166 M.V. Act,1988 against both of you and another and it is posted on 01-09-2023 for your ap pearance,in person or through an Advocate,in case you failed to appear be fore this Hon'ble court on 01-09-2023 at 10;30 AM,the case will be decided as exp ate against both of you.

//By order of the court//
A.HARI CHANDRA REDDI
Advocate,
Mahabubnagar.
Cell ;9603361999

IN THE COURT OF HON'BLE II, ADDITIONAL JUNIOR CIVIL JUDGE -CUM- SPL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (MOBILE) FOR TRIAL OF CASES UNDER PCR ACT AT: SANGAREDDY
IA No. 26 of 2023
IN
IA No. 187 of 2022
IN
OS No. 310 of 2022

BETWEEN
Bandi Laxmi Reddy @ Itamma ...Petitioner/Plaintiff
AND
Banda Ramulamma and others ...Respondents/Defendants

To
1. Dulam Pallayya Nayana, s/o Dulam Govindaraju, aged about 48 years, private employee, resident of Flat No. 206, Soucha Marvel, Khajaguda, Hyderabad Telangana 500089 (R17)
2. M/s. Sreenidhi Estates India Private Limited, represented by its director, has an office at Plot No. 1057/M, Road No. 45, Jubilee Hills, Hyderabad, Telangana 500033 (R19)
3. Ms. Miryala Padma, w/o Miryala Satyanarayana Rao, aged about 56 years, housewife, resident of H. No. 8-505/11/2, Prakash Nagar, Near Register Office, Begumpet, Hyderabad, Telangana, 500016. (R20)
4. M/s. Ocarina Infra Builders LLP, a firm bearing PAN No. AAGFO3977Q has an office at 1-2-234/13, Aravind Nagar, Domalguda, Hyderabad, Pin 500029, Telangana. (R21)
5. Yalamanchili Padmavathi, w/o Yalamanchili Gangadhar Rao, aged about 63 years, Housewife, and resident of H. No. 8-2-293/82/A/417/A, Road No. 18, Ramalayam, Jubilee Hills, Hyd, Telangana, 500033 (R24)

The above-named plaintiff filed a suit for partition, and separate possession coupled with ancillary reliefs on the file of Hon'ble II Additional Junior Civil Judge at Sangareddy vide OS/310/2022, and the Hon'ble Court issued a notice to all above-mentioned respondents/defendants in the above case for information purposes. Take notice that the above-said case was posted on 08-09-2023 at 10:30 AM for your appearance before said court. The above-mentioned respondents/defendants are hereby called upon to appear in court on the above-said date in person or through an advocate. Otherwise, the case will be heard and decided Ex-Parte.

(BY ORDER OF THE COURT)
Sd/-
M/S Advocate Hut
(Advocates & Associates,
represented by Advocate Sai Kiran Patil, o/o H. No. 12-5-12/4/202, Vijayapuri Colony, Tarnaka, Secunderabad, Ph: 7680003456, adv.skp3717@gmail.com)

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
DOP NO 78/2022

దేవ తోటి రోశయ్య ..... పిటిషనర్
మరియు
దేవతోటి కవిత ..... రెస్పాండెంట్

To,
దేవతోటి కవిత భర్త దేవతోటి రోశయ్య, స్టాఫ్ నర్స్ రాగి హాస్పిటల్, మల్టీ స్పెషాలిటీ సెంటర్, 7-10, గ్రీన్ బావార్చి హోటల్ వెనుక మదీనాగూడ, మియాపూర్ ,హైదరాబాద్ , రంగారెడ్డి జిల్లా.

పిటిషనర్ మీపై విడాకుల కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా నోటీసుకు ఆర్డర్ వేసినారు కావున పై తెలిపిన కోర్టులో తే 28.08.2023 ది న ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ అక్షేపణలు తెలపవలెను లేనిచో మీ పరోక్షంలో కేసు తీర్మానం చేయబడునని తెలియజేయడమైనది

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది 28.08.2023

ఇట్లు
M.V. చలపతిరావు
C. శివకుమార్
పిటిషనర్ తరపు న్యాయవాదులు ఒంగోలు

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.NO. 1685/2022
and I.A. NO. 363/2022
IN O.S.NO. 1685/2022

BETWEEN:
Shaik Mohd. Jahangir ..Plaintiff/Petitioner in I.A.
And
Prashant K. Lahoti and others ..Defendants/Respondents in I.A.

To,
1. Prashant K. Lahoti, S/o Late Krishna Chandra B.Lahoti, Aged about: 55 years, Occ. Not known to the Plaintiff,
2. Rekha P. Lahoti, W/o Prashant K. Lahoti,Aged about: 49 Years, Occ. Not known to the Plaintiff,
3. Nirmala K.Lahoti, W/o Late Krishnachandra B. Lahoti, Aged about: 76 Years,
(All the above Defendants/Respondents no.1-3 are the R/o H.No. 469,Road No.10, Banjara Hills, 500034, T.S.).. Dfdts.1-3/Respdts.1-3 in I.A.

NOTICE

Take notice that the suit in O.S.No.1685/2022 and I.A.No. 363/2022 on the file of Hon'ble VII Junior Civil Judge, City Civil Court at Hyd. is posted for your appearance before the Hon'ble Court on 14/09/2023 at 10.30 A.M., either in person or through an advocate, failing to appear on the said date and time, the matter will be decided by the Hon'ble Court, in your absence

// BY ORDER OF THE HON'BLE COURT//

Sd/-
, YOGESHWAR RAJ SAXENA - ADVOCATE
Off. at# H.No.18-9-277/278, Chandrayangutta, Hyd.500 005, T.S.
(M): 9347518203.

IN THE COURT OF HON'BLE II, ADDITIONAL JUNIOR CIVIL JUDGE -CUM- SPL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (MOBILE) FOR TRIAL OF CASES UNDER PCR ACT AT: SANGAREDDY
IA No. 25 of 2023
IN
OS No. 310 of 2022

BETWEEN
Bandi Laxmi Reddy @ Itamma ...Petitioner/Plaintiff
AND
Banda Ramulamma and others ...Respondents/Defendants

To
1. Dulam Pallayya Nayana, s/o Dulam Govindaraju, aged about 48 years, private employee, resident of Flat No. 206, Soucha Marvel, Khajaguda, Hyderabad Telangana 500089 (R17)
2. M/s. Sreenidhi Estates India Private Limited, represented by its director, has an office at Plot No. 1057/M, Road No. 45, Jubilee Hills, Hyd, Telangana 500033 (R19)
3. Ms. Miryala Padma, w/o Miryala Satyanarayana Rao, aged about 56 years, housewife,resident of H. No. 8-505/11/2, Prakash Nagar, Near Register Office, Begumpet, Hyd, Telangana, 500016. (R20)
4. M/s. Ocarina Infra Builders LLP, a firm bearing PAN No. AAGFO3977Q has an office at 1-2-234/13, Aravind Nagar, Domalguda, Hyderabad, Pin 500029, Telangana. (R21)
5. Yalamanchili Padmavathi, w/o Yalamanchili Gangadhar Rao, aged about 63 years, Housewife, and resident of H. No. 8-2-293/82/A/417/A, Road No. 18, Ramalayam, Jubilee Hills,Hyd, Telangana, 500033 (R24)

The above-named plaintiff filed a suit for partition, and separate possession coupled with ancillary reliefs on the file of Hon'ble II Additional Junior Civil Judge at Sangareddy vide OS/310/2022, and the Hon'ble Court issued a notice to all above-mentioned respondents/defendants in the above case for information purposes. Take notice that the above-said case was posted on 08-09-2023 at 10:30 AM for your appearance before said court. The above-mentioned respondents/defendants are hereby called upon to appear in court on the above-said date in person or through an advocate. Otherwise, the case will be heard and decided Ex-Parte.

(BY ORDER OF THE COURT)
Sd/-
M/S Advocate Hut
(Advocates &Associates,
represented by Advocate
Sai Kiran Patil, o/o H. No. 12-5-12/4/202, Vijayapuri Colony, Tarnaka, Secunderabad, Ph: 7680003456, adv.skp3717@gmail.com)

మహారాజశ్రీ గౌరవ కుటుంబ న్యాయస్థానం నందు:ఖమ్మం
F.C.O.P. నెం. 88 /2023

బిట్వీన్ :
బొజ్జ ప్రతిభ @ గుడిచుట్ల ప్రతిభ ......వాది
మరియు
బొజ్జ శ్రీనివాసులు ......ప్రతివాది

టు,
ప్రతివాది:
బొజ్జ శ్రీనివాసులు, తండ్రి: (లేటు) సుబ్బయ్య, వయస్సు: 37సం. వృత్తి:ప్రవేట్ ఉద్యోగి, క్యాత్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలాజీ డిపార్ట్మెంట్, కిమ్స్ హస్పిటల్, కొండాపూర్ హైదరాబాద్. ఇంటి నెంబర్ 11-83/1, ఐకాన్ డిజి స్కూల్ దగ్గర, భారతనగర్, ఉప్పల్,మెద్చల్ మాల్కాజిగిరి జిల్లా.

నోటిసు

పైన తెలిపిన పిటిషనర్ మరియు రెస్పాండెంట్ భార్యభర్తలు అయి ఉన్నారు. పిటీషనర్ రెస్పాండెంట్‌కు పిటీషనర్‌కు జరిగిన వివాహం రద్దుపరచి విడాకులు మంజూరు చేయమని కోర్టు వారిని ప్రార్ధిస్తు దావా వేసి యున్నారు. ఇట్టి దావా ది. **04-09-2023**న వాయిదా ఉన్నది. కావున **04-09-2023**న ఉ॥గం॥**10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేక మీ తరపు న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించ బడును.

// కోర్టు వారి అనుమతితో //
మారగాని శ్రీనివాసరావు
న్యాయవాది, ఖమ్మం
సెల్ 9848037415

PUBLIC NOTICE

The General public are hereby informed **Sri. Sabavat Bheem Rao S/o. S. Panthulu aged about 35 years, Occ: Business, R/o. H. No:3-124, Kurmidda village, Yacharam Mandal, R.R. District 501 509** approached my client M/s. Shriram Finance Ltd., Himayathnagar Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed No: 674/2022, dated 24.1.2022, regd., by S.R.O., L.B. Nagar in his favour with my client towards secure the loan amount

If any person/s or Financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that the premises bearing no: 3-138/1 (PTIN No: 1195001140) consisting of ground floor and first floor on plot No: 31/South part, in sy. No: 37 (New) and 38 (New) admeasuring 115 sq. yards or equivalent to 91.15 sq., mtrs., having ground plinth area 750 sq., feet and first floor plinth area 750 sq. feet total plinth area of 1500 sq., feet with in block No: 3, situated at Adj. to Prashanthi Hills of Meerpet village, Balapur Mandal, under Meerpet Municipal corporation R.R. District and bounded by:
North - Plot No: 31/North part
South - Neighbours land
East - Plot No: 60
West - 30 wide Road

N.V.RAMANA MURTHY,
B.COM, LL.B., ADVOCATE
1-2-215/15/2, DOMALGUDA
HYDERABAD
PHONE: 9440142424

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD.
I A No. 1643 of 2022
IN
0.S.No. 1205 of 2022

Between:
D.A. Shankar & Others ....Petitioner/ Plaintiff
AND
Laxmamma & Others ....Respondents/Defendants
G.Saroja & Ors ...Impleading Defts No.9 to 15

To,
R9) Smt G.Saroja W/o G.Srinivas Aged about 53 yrs, Occ: Housewife R/o 14-88, S.N.Colony, Ramchandrapuram, Sangareddy -32.
R10) Smt Anuradha W/o Ramdas Aged about 50 yrs, Occ: Housewife R/o 1-3-1/A/3, Budwel, Rajendra nagar, R.R.District,
R11) Smt Anita W/o Srinivas, aged about 44 yrs. Occ: Housewife R/o 13-12-28, P& T Colony, Kodandaram Nagar, Dilsukhnagar, Hyderabad. R12) P.Raju @ Srinivas Sio P.Babaiah Aged about 47 yrs Occ: Business R/o H.No.18-2-118/8/A, Jangammet, Falaknurna, Hyd.
R13) P.Venkatesh S/o P.Babaiah Aged about 42 yrs Occ: Business R/o H.No.18-2-118/8/A, Jangammet, Falaknuma, Hyd.
R14) P.Narsing S/o P.Babaiah Aged about 36 yrs Occ: Business R/o H.No.18-2-118/8/A, Jangammet, Falaknuma, Hyd.
R15) P.Babaiah H/o Smt Manemma Aged about 75 yrs Occ: Business R/o H.No.18-2-118/8/A, Jangammet, Falaknuma, Hyd.
....Respondents/Impleading Defts No.9 to 15

Take notice that the Plaintiff herein namely DA Shankar has filed the above Suit for Partition and separate possession by metes and bounds before the Hon bie Court and the same is posted to 23-08-2023 for your appearance Hence you are hereby called upon to appear either in person or through Advocate on 23 08 2023 at 10 30 AM before the Hon ble Court lest the matter would be decided as per law

By order of Court
M.Vidya Sagar
Advocate
H.No. 13-6-460/115 Maheshnagar, Gudimalkapur, Hyd
Mobile No.99480-46972

PUBLIC NOTICE

The General Public is hereby informed that our client M/s. Shriram Finance Limited, Chikkadpally Branch, Hyderabad is dealing with financing business. In the course of business, **Smt. Shivaratri Saritha, W/o. Ramulu, aged about 32 years, Occupation: Housewife, R/o. H.no.4-7-104/1, Shivaji Nagar, Rajendra Nagar, Attapur, Ranga Reddy District** has approached our client for trade finance and accepted to deposit her title deeds in the respect of the property

SCHEDULE OF PROPERTY:-

All that the Plot No.199 Part (East Side), admeasuring 100 square yards or equivalent to 83.6 square meters, in Survey Nos.75, 76 and 77, Situated at Nagaram Village and Grampanchayat, Keesara Mandal, Medchal-Malkajgiri District and bounded by:- **North**: Plot No.178, **South**: 30" Wide Road, **East** : Plot No.200, **West**: Plot No.199 Part, as security for the loan availed by her. If any person or persons having any claim or interest in the above property may approach the undersigned within seven days from the date of this publication or else our client will proceed with the transaction.

M.VANAMA RAJU
ADVOCATE
HYDERABAD.
Mobile No.9963874156

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, AT : DEVARAKONDA
O.S.NO. 99 OF 2021

Between:
Mailaram Venkatesh ...Plaintiff
AND
1) Godeti @ Mailaram Laxmamma W/o. Mallaiah Aged about: 32 Years, Oce: Housewife, R/o. Thakkalapally Village, Chinthapally Mandal, Nalgonda Dist.
2) Vallapu Padma W/o. Venkatesh D/o. Mallaiah Aged about: 30 Years, Oce: Agriculture, R/o. Kishtarauyinipally Village, Kumpally Post, Chinthapally Mandal, Nalgonda Dist.
3) Vangoori Shymala W/o. Yadagiri D/o. Mallaiah Aged about: 33 Years, Occ: Agriculture, R/o. H. No. 5-29, D.N.R. Colony, Jillellaguda Village, Hasthinapuram, Saroor nagar Mandal, R.R.District. All are Permanent Address: plot No. 65, Dwaraka Nagar, B.N. Reddy, Hasthinapuram, Saroornagar Mandal, Ranga Reddy District. ...Defendants

To,
Whom so ever it may concern the plaintiffs herein are filed the above suit for Partition and Separate Possession of the suit schedule property and the same is posted on 06.09.2023 for appearance in the said court at 10.30 AM., in default the matter will be taken up, heard and decided ex-parte in your absence. This notice is issued asper the directions of the Hon'ble Court.

// by order of the court//
G. CHANDRA SHEKHAR
K. HARITHA
Advocates
Chevella, Rang Reddy District
Cell: 9849751314

కోర్టు వారి ఉత్తర్వు మేరకు పత్రికా ప్రకటన
3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలులో
O.S No. 351/2019

Between:-
బత్తుల సుశీల వా
And
కుంచాల వెంకటేశ్వర్లు మరియు ఇతరులు ప్రతివాదులు

To
D2. తన్నీరు సుబ్బలక్ష్మి W/o శ్రీనివాసరావు వయస్సు 48, హిందూ, గృహిణి r/o. ప్లాట్ నెం. 32. 2వ ఫేస్, జెపి నగర్, తిరుమలగిరి, మియాపూర్, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం- 500049.
D3. బత్తుల సుజాత W/o రాంబాబు వయస్సు 36, హిందూ, గృహిణి, r/o. ప్లాట్ నెం. 32, 2వ ఫేస్, జె.పి నగర్, తిరుమలగిరి, మియాపూర్, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం- 500049.
D4. కుంచాల శ్రీక్రిష్ణకాంత్ S/o. కుందాల వెంకటేశ్వర్లు, వయస్సు 35, హిందూ, వ్యాపారం r/o. గౌరిశంకర్ కాలనీ, రోడ్ నెం. 10, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణా రాష్ట్రం.

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు పై దావాలో 2 to 4 ప్రతివాదులు అయిన మీకు దావా నోటీసులు పంపినను జారీ కానందున మీకు నోటీసు మరియు మీ హాజరు నిమిత్తమై పై కోర్టు వారు తే.01.09.2023 దికి పేపరు ప్రకటన ద్వారా మీకు నోటీసుల జారీ కొరకు ఆర్డరు వేసియున్నారు. కావున తే. 01.09.2023 దిన మీరు స్వయంగా గాని మీ న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టులో హాజరుపడి పైకేసు విషయమై మీకేమేని ఆక్షేపణలు ఉన్నయెడల కోర్టు వారికి తెలియజేసుకొనగలరు. లేనియెడల కోర్టువారు పై దావాను మీ పరోక్షములో విచారించి తగు తీర్మానము చేయుదురని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

వాయిదా తేది- 01.09.2023 ఉదయం 10.30 గంటలకు.

విరిగినేని నరసింహారావు
J. మాధురి, K. ప్రమీలారాణి
S. మమత, SK. కరిముల్లా, M. సుమలత
వాది తరపు న్యాయవాదులు, ఒంగోలు,
Ph: 9440077226

క్రీడలతో దేహదారుఢ్యం పెంపొందుతుంది

- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

క్రీడలతో విద్యార్థులలో దేహదారుఢ్యం పెంపొందుతుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మోండా మార్కెట్ డివిజన్ ఆదయ్య నగర్ లో ఆదయ్య నగర్ వాలీ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర, బాలికల ఒకరోజు టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు తరచుగా ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా క్రీడా నైపుణ్యం పెరగడమే కాకుండా మానసికంగా కూడా ఎంతో ధృడంగా తయారవుతారని చెప్పారు. ఈ పోటీల నిర్వాహకులను మంత్రి అభినందించారు. నిర్వహకులు విజయానంద్, దినేష్ ఆనంద్, రామానంద్, బీంరావు, త్రిభువన్ తదితరులు పాల్గొన్నారు.

ఇఎస్‌సీఐలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుక



నవతెలంగాణ-సిటీబ్యూరో

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను ఇఎస్‌సీఐలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం గచ్చిబౌలీలోని ఇంజనీరింగ్ స్టాప్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఇఎస్‌సీఐ)లో డైరెక్టర్ డాక్టర్.జీ.రామేశ్వర్‌రావు చేతులుమీదుగా జాతీయ జెండాను ఎగురేశారు. స్వాతంత్ర్య అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. 'నేషన్ ఫస్ట్, ఆల్వేస్ ఫస్ట్' అన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఎస్.లక్ష్మీకాంతరావుతోపాటు డైరెక్టర్లు, సిబ్బంది, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు నిబద్ధతతో నిర్వహించడమే దేశభక్తి

- జిల్లాను అభివృద్ధి సంక్షేమ రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అంతా కృషి చేయాలి
- హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఉత్తమ సేవలందించిన 64 మంది ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతీ ఉద్యోగి తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తే దానికి మించిన దేశభక్తి లేదని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. లక్డీకాపూల్‌లోని కలెక్టరేట్ ఆవరణలో 77వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించి కలెక్టర్ మంగళవారం జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసుల గౌరవ వందన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా అధికారులకు, కుటుంబ సభ్యులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాను అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేందుకు అధికారులు, సిబ్బంది నిరంతరం పనిచేయాలన్నారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా మనం ఈరోజు స్వాతంత్రాన్ని అనుభవిస్తున్నామన్నారు. అధికారులందరూ విధులకు పునరంకితమై ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్నో ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు అధికారులు సమర్థవంతంగా, బాధ్యతాయుతంగా పనిచేసి వాటి ఫలాలను అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. ప్రతి పౌరునికి హక్కులతో పాటు బాధ్యతలూ సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లాలో విధనిర్వహణలో ఉత్తమ సేవలందించిన (64)మంది అధికారులకు, సిబ్బందికి ప్రశంసాపత్రాలను అందజేశారు. అవార్డు పొందిన వారందరికీ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుసూధన్, ఆర్డీవో వెంకటాచారి, జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన అడిషనల్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ యు.అరుంధతికి, రెవెన్యూ న్యాయ విభాగం సూపరింటెండెంట్ ఎం.నర్సయ్యలకు ప్రశంసాపత్రాన్ని జిల్లా



విభజించు పాలించు విధానాన్ని పునరావృతం చేసిన బీజేపీ

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

బ్రిటిష్ "విభజించు, పాలించు" విధానాన్ని పునరావృతం చేస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారత దేశ రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని 250 సంవత్సరాలు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న స్వేచ్ఛను క్రూరంగా కూల్చివేసి మతతత్వ ఫాసిస్ట్ పాలనా స్థాపించేందుకు ప్రయత్నిస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ ఆరోపించారు. మంగళవారం హిమాయత్ నగర్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఎస్.బాలరాజ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫాసిస్ట్ మోడీ పాలనలో కార్మిక, రైతులపై క్రూరమైన అణచివేతలు అలాగే అట్టడుగు ప్రజలపై దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశ కార్మికవర్గం అనేక పోరా టాలు చేసి కార్మిక చట్టాలు, పని పరిస్థితులు మెరుగు, సామాజిక భద్రత వంటి అనేక హక్కులను సాదించు కుందని, స్వాతంత్ర్య పోరాటానికి ద్రోహం చేసిన ఆర్ఎస్ఎస్ వారసులైన ప్రస్తుత పాలకులు దేశ కార్మిక వర్గం కష్టపడి సాధించిన చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను హరించివేశారని ఆయన మండిపడ్డారు. దేశంలో బలంగా ఉన్న రైతుల కార్మికుల ఐక్యతను మతం అనే విషంతో బీజేపీ విషపూరితం చేసే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. దేశ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలను అడ్డుకోవాలని బాలరాజ్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సీనియర్ నాయకులు వి.ఎస్.బోస్, పి.ప్రేమ్ పావని, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, కార్యదర్శులు బి.వెంకటేశం, ప్రవీణ్ కుమార్, నండూరి కరుణ కుమారి, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, నేతలు నేర్లకంటి శ్రీకాంత్, జగన్, లక్ష్మణ్, వెంకటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల వినియోగంపై పోరాడాలి

- ఎమ్మెల్యే, నటుడు నందమూరి బాలకృష్ణ



నవతెలంగాణ-బంజారాహిల్స్

దేశంలో అవినీతి, యువతలో పెరుగుతున్న అలసత్వం,మాదక ద్రవ్యాల వినియోగంపై పోరాడాలని ఎమ్మెల్యే. నటుడు, బసవతారకం ఆస్పత్రి ఛైర్మెన్ నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు బంజారాహిల్స్ లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.సీఈఓ ఆర్వి ప్రభాకర్ రావుతో ఆయన జాతీయ జెండాను ఎగుర వేసిన అనంతరం జాతీయ గీతాలాపనతో జెండా వందనం చేశారు.

ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని, ఎందరో మహానుభావులు, విప్లవకారులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, వారు చేసిన త్యాగాల ఫలితంగా భారత దేశానికి స్వేచ్ఛావాయువులు లభించాయని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజులలో తిండి గింజలకు ఇబ్బంది పడే రోజు నుంచి నేడు చంద్రునిపై స్వయంగా కాలు పెట్టే స్థాయికి భారత దేశం ఎదిగిందని పేర్కొన్నారు. దేశానికి ఎందరో మహనీయులు సేవలు అందించారని వారిలో ఒకరైన తన తండ్రి దివంగత నందమూరి తారక రామారావు స్థాపించిన ఈ సంస్థ గత 23 సంవత్సరములుగా ఎందరో పేద క్యాన్సర్ రోగులకు నిరంతరాయంగా సేవలు అందిస్తోందన్నారు. భవిష్యత్తులోనూ ఈ పంథాలో కొనసాగడానికి తన వంతు కషి చేస్తానని అన్నారు. ఈ 77వ స్వాతంత్ర్య దినోత్సవం నాడు దేశ ప్రజలందరికీ ముఖ్యంగా తెలుగువారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం క్యాన్సర్ పై పోరాడుతున్న చిన్నారులు, వైద్యులతో కలసి బెలూన్లను గాలిలో ఎగురవేశారు. తర్వాత కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు, పేషెంట్లకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమాలలో ఎండీ డా టీయస్ రావు, మెడికల్ డైరెక్టర్,అసోసియేట్ డైరెక్టర్, యాడ్ లైఫ్ అండ్ అకడమిక్స్, డా.కల్పనా రఘునాథ్, ఎం ఎస్ డా.ఫణికోటేశ్వర రావు, పాటూ పలువురు మెడికల్ విభాగాధిపతులు, వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్ విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం

- నల్లకుంట ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటామని నల్లకుంట ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రావు అన్నారు. నల్లకుంట సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో సమస్యల పరిష్కారానికి మీ అసోసియేషన్ సహకారం అందించాలని అన్నారు. సీనియర్ గెజిటెడ్ ఆఫీసర్ రిటైర్డ్ శంకరం మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని, వారి ఆశయాల కోసం అందరం కషి చేయాలని అన్నారు. సిఐకు, ఎస్ఐకు పెద్దలకు ఈ సందర్భంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎన్సీపీఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సీనియర్ నాయకులు రమేష్ నాయుడు, ఎన్సీపీఏ ప్రధాన కార్యదర్శి మోహన్ నాయుడు, బాలకష్టారెడ్డి, శ్రీనాథ్, డాక్టర్ అమర్నాథ్, ఎస్ఐ శివశంకర్, రామకష్టారావు, అశ్విన్, శ్రీనివాసరావు, వేణుగోపాల్, రితేష్, రమణ, కిరణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సెలబ్రిటీ రిసార్ట్స్‌లో స్వాతంత్రోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

77వ స్వతంత్ర వేడుకలు సెలబ్రిటీ రిసార్ట్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ గా పదవీ విరమణ చేసిన జీజే రావు జెండావిష్కరణ చేసి సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామాన్ని నిరంతరం గుర్తు పెట్టుకోవాలని, ఆ ఫలితాలు ప్రజలందరికీ చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. స్వాతంత్ర సంగ్రామంలో ఎంతోమంది అమరులయ్యారని, ఎన్నో రకాల కష్టనష్టాలను ఎదుర్కొని స్వాతంత్ర సమపార్జనకు కృషి చేశారని కొనియాడారు. ప్రజయ్ రిసార్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ సిబ్బంది ఐక్యంగా కృషి చేయడం ద్వారా మాత్రమే తాము ఈ స్థాయిలో నిలబడుతున్నామని, వారి కృషి మరువలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి బహుమతులు అందజేశారు. తమ సిబ్బంది కృషి, త్యాగనిరతి వల్లే తమ సంస్థ పైన నమ్మకం ఉంచి పెద్ద సంఖ్యలో తమ రిసార్ట్ కు వినియోగదారులు వస్తున్నారని వారందరినీ ఆనందంలో ముంచెత్తడం ద్వారా సిబ్బంది సంతృప్తి చెందుతున్నారని వారి సేవలను కొనియాడారు. 75 రూమ్స్ తో పాటు 350 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో 220 మంది సిబ్బంది సేవలు అందిస్తున్నారని, తమ రిసార్ట్ లో కార్పొరేట్ ట్రైనింగ్, పెండ్లీలు, బర్త్ డే పార్టీలు, ప్రీ వెడ్డింగ్ షూట్ లు, సినిమా షూటింగ్ తో పాటు, హెరాలీ దాండియా, నవరాత్రి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటుచేసిన సిబ్బంది ట్రైనింగ్ లో పాల్గొన్న ప్రముఖ సైకాలజిస్ట్ మహీపతి శ్రీనివాసరావు అనేక అంశాలలో ప్రతిభ కనబరచాలంటే సిబ్బంది ఏ విధంగా పనిచేయాలో సూచనలు చేశారు. అలాగే సెలబ్రిటీ రిసార్ట్స్ జనరల్ మేనేజర్ హరి జోసెఫ్ మాట్లాడుతూ వినియోగదారుల సంతృప్తే తమ లక్ష్యంగా పనిచేస్తున్న క్రింది స్థాయి సిబ్బంది నుండి పై స్థాయి సిబ్బంది వరకు అందరినీ పేరుపేరునా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట తహసీల్దార్ సత్యనారాయణ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బందితోపాటు సెలబ్రిటీ రిసార్ట్స్ లో వివిధ విభాగాల అధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.



తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి తో కలిసి జాతీయ జెండాను డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఓయూ



నాగోల్ డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో జి.సురేష్ రెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారులకు, ఉద్యోగులకు, సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు వి.శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఎస్.శ్రీనివాస్, పి.రఘు కుమార్, అనిత, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

కోలాహలంగా శోభన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఓయూ

కార్మిక నేత, తెలంగాణ ఉద్యమకారుడు, టీటీయూసి కార్మిక విభాగం వ్యవస్థాపక అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి పట్ల అభిమానం వెల్లువెత్తింది. మంగళవారం ఆయన పుట్టినరోజు వేడుకలు ఘనంగా తార్నాకలోని ఆయన నివాసంలో నిర్వహించారు. పార్టీ శ్రేణులు, కార్మికులు, స్థానికులు పెద్దఎత్తున హాజరై శోభన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి సమక్షంలో కోలాహలంగా జరిగిన బర్త్ డే వేడుకల సందర్భంగా వివిధ ప్రాంతాల నేతలు వచ్చి ఆయనకు విషెస్ చెప్పారు. రాబోయే రోజుల్లో చట్టసభల్లోకి అడుగు పెట్టాలని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు కషి చేయాలని ఆకాంక్షించారు. మంగళవారం ఉదయాన్నే తార్నాక గణేష్ ఆలయ అర్చకులు వచ్చి శోభన్ రెడ్డికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం తార్నాక డివిజన్ ప్రజలు, మానికేశ్వర్ నగర్ వాసులు, ఓయూ విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు, జీహెచ్ఎంసీ కార్మికులు హజరుకాగా వారి సమక్షంలో కేక్ కట్ చేశారు. నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ జిల్లాలతో పాటు ఏపి నుంచి కూడా పలువురు సన్నిహితులు, కార్మికులు అభిమానులు హాజరయ్యారు. జీహెచ్ఎంసీ కార్మికులు, పారిశుధ్య కార్మికులు కార్మిక నేత పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. కనకరాజు గ్రూపు సభ్యులు తమ పాటలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. వికలాంగులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మంత్రి కేటీఆర్ దష్టికి తీసుకెళ్లి తగిన సహాయ సహకారాలు అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భారీగా బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

సీఎం ఆశీర్వాదం తీసుకున్న శోభన్ రెడ్డి

పుట్టినరోజు సందర్భంగా సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మోతే శోభన్ రెడ్డి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్ పేట డివిజన్‌లోని పటేల్ బాడ,పటేల్ నగర్, బాపునగర్, ఓవైసీ నగర్‌లలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని అంబర్ పేట కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు, అనంతరం కార్పొరేటర్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ఎంసీహెచ్ కాలనీ, బాపునగర్,చెన్నారెడ్డి నగర్, న్యూ పటేల్ నగర్, నరేంద్రనగర్, హైమత్ నగర్, ప్రేమ్ నగర్,న్యూ ప్రేమ నగర్ లో వాడ వాడలా జాతీయ మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంతో నేడు స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నామని, యువత మహనీయుల ఆశయాలు ఆదర్శంగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సిద్దార్థ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జాఫర్,సీనియర్ నాయకులు లవంగం ఆంజనేయులు, ఆవునూరి సతీష్, ప్రవీణ్ పటేల్, యాసీన్, మల్లేష్ యాదవ్, అరుణ్ కుమార్ రెడ్డి, ఆకుల మల్లేష్, మహేష్ ముదిరాజ్, శ్రీనివాస్ గుప్తా పాల్గొన్నారు.

శ్రీచరణా కమ్యూనికేషన్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుక

నవతెలంగాణ-సిటీబ్యూరో



77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకను శ్రీచరణా కమ్యూనికేషన్స్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం నల్లకుంటలోని శ్రీచరణా కమ్యూనికేషన్స్ సీఎండీ బీ. శ్రీనివాస్ గుప్త చేతులుమీదుగా జాతీయ జెండాను ఎగురేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కాచిగూడ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కాచిగూడ డివిజన్ ఇన్‌చార్జి డాక్టర్ శిరీష యాదవ్, డాక్టర్ ఓం ప్రకాష్ యాదవ్, సీనియర్ నాయకులు ధాత్రిక్ నాగేందర్ బాబ్జి, ప్రధాన కార్యదర్శి సదానందు, బబ్లు సింగ్, యాంటో, సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

ఘనంగా జెండా పండుగ



నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

ఉస్మానియా వైద్య కళాశాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ శశికళ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటం ఫలితంగా స్వాతంత్రం సిద్ధించిందని, వారి ఆశయాల సాధన కొరకు వైద్య విద్యార్థులకు కషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానాలను ప్రోత్సహించిన ఉస్మానియా ఫోరెన్సిక్ విభాగం హెచ్ఓడీ డాక్టర్ అభిజిత్ బందాన్ని అభినందించి ప్రశంస పత్రాన్ని. అందజేశారు. ఈ సందర్భంగా ఓఎంసీకేర్స్ విద్యార్థులు ఆలపించిన గాయాలు నత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టకీరుద్దీన్, డాక్టర్ కిరణ్మయి, వివిధ విభాగాల ప్రొఫెసర్లు, ఏడి అశోక్ కుమార్, ఎంపీ హెచ్ ఈ ఓ వేణుగోపాల్ గౌడ్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోఠి డీఎంహెచ్ఎస్ ప్రాంగణంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ (డీహెచ్) డాక్టర్ శ్రీనివాసరావు .వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్. అదనపు డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ నాయక్, వైద్య ఆరోగ్య జాయింట్ డైరెక్టర్ కాకుమాను శశి శ్రీ, డాక్టర్ జయరామి రెడ్డి, డాక్టర్ రమేష్, టీఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు ప్రభాకర్, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు



ముషీరాబాద్ నియోజకవర్గం గాంధీనగర్ డివిజన్ పరిధిలోని పలు బస్తీల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

నవతెలంగాణ-అడిక్ మెట్



బేగంపేట : రాంగోపాల్ పేట్ డివిజన్‌లో జాతీయ జెండాను ఎగురవేసిన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్.



అంబర్‌పేట : అంబర్ పేట లో నేషనల్ బ్యాక్వర్డ్ క్లాస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు, నేషనల్ అసోసియేషన్ నాయకులు కిరణ్, పులి నారాయణ, మున్నూరు కాపు సంఘం నాయకులు ఈశ్వర్, కురుమ సంఘం నాయకులు బీరప్ప, పద్మశాలి నాయకులు రాజేష్ నేత, పరుశరాములు, వినోద్, దిలీప్, అనిల్, పాల్గొన్నారు.



కంటోన్మెంట్ : రాష్ట్ర ఖనిజాభివద్ధి సంస్థ చైర్మెన్ శ్రీ మన్నె క్రిశాంక్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. బోయిన్‌పల్లి అంబేద్కర్ నగరం ఈస్ట్ మారేడ్‌పల్లి, లోహియా నగర్ సంజీవయ్య కాలనీ, మడ్‌ఫోర్ట్ అంబేద్కర్ గుడిసెలు వార్డు 7లోని శ్రీనగర్ కాలనీ, గంగయ్య బస్తీలలో మాజీ బోర్డు సభ్యుడు పి శ్యామ్‌కుమార్‌తో కలిసి పాల్గొన్నారు..

ఓయూ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. వారాసిగూడా, బౌద్ధ నగర్, తార్నాక, సీతాఫల్ మండి, అంబర్ నగర్, అశోక్ నగర్ ప్రాంతాలలో జాతీయ జెండాను ఎగురవేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అదం సంతోష్ మాట్లాడుతూ. స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ముందుండి నడిచిందని, కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి వైపు నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అనిల్, శ్రీధర్, టిల్లు, మహేష్, కిరణ్, బాబు, శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.









నాంపల్లి నియోజకవర్గం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన సీఐటీయూ నాయకులు అలీ తదితరులు.

నవతెలంగాణ-మెహిదీపట్నం



స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిందాతిలిస్మాత్ కార్ఖానాలో ఘనంగా నిర్వహిం చారు. మంగళవారం గోల్నాకాలో రిజియన్‌లోని జిందా తిలిస్మాత్ కార్ఖానాలో ఆ సంస్థ మేనేజిగ్ పార్ట్‌నర్ సోహెల్ ఫారూఖీ చేతులుమీదుగా జాతీయ జెండాను ఎగురేశారు. ఈ కార్యక్రమంలో జిందాలిస్మాత్ కార్ఖానా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

వెలుతురు చాలా కీలకం

ఇప్పటికీ కొన్ని కంపెనీలు మొత్తం వర్క్‌ఫ్రమ్ హోమ్ అవకాశం ఇస్తున్నాయి. ఇంకొన్ని కంపెనీలు సగం రోజులు మాత్రమే వెసులుబాటు కల్పిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఇంట్లోని వెలుతురు ప్రధాన పాత్ర పోషిస్తుంది. గాలీ, వెలుతురూ ధారాళంగా వచ్చినప్పడే ఇంట్లో ఎక్కువ సేపు ఉండగలం. అలాగే ఇంట్లో ఉన్న లైట్స్ కూడా మనపై ప్రభావం చూపిస్తాయి. సరైన వెలుతురు లేని రూమ్‌లో ఏ పని చేయాలనిపించదు. అలాంటి రూమ్‌లో పని చేయడం వల్ల తలనొప్పి, కంటి సమస్యలు కూడా రావచ్చు. అందుకే కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

సూర్యకాంతి : మీరు పని చేస్తున్న గది కిటికీ నుంచి చక్కటి కాంతి వస్తుందా లేదో చూసుకోవాలి. వెలుతురు మంచిగా ఎక్కడ వస్తుంటే మీ డెస్క్ అక్కడ ఏర్పాటు చేసుకోండి. సూర్యకాంతి వల్ల కొత్త ఉత్సాహం వస్తుంది. అదే ఆర్టిఫిషియల్ లైటింగ్ వల్ల త్వరగా అలసిపోతాం. అయితే వర్క్ డెస్క్‌ని కిటికీకి ఓ పక్కగా అరేంజ్ చేసుకోవడం మర్చిపోవద్దు. దాని వల్ల కంప్యూటర్ స్క్రీన్ మీద నీడలు పడకుండా ఉంటాయి.

ఎల్ఈడీ లైట్స్ : ప్రస్తుతం గ్లోబల్ వార్మింగ్ పెరిగిపోతోంది. వాతావరణాన్ని కాపాడాల్సిన అవసరం మనందరికీ ఉంది. అందుకనే ఎల్ఈడీ లైటింగ్‌కి మారడం మంచిదని నిపుణుల సూచన. ఈ లైట్స్ తక్కువ కరెంట్ వాడుకుంటాయి, ఎక్కువ కాలం మన్నుతాయి. మంచి లైటింగ్ కూడా ఇస్తాయి.

డెకరేటివ్ లైటింగ్ : డెకరేటివ్ లైట్స్ మన మూడ్‌ని మార్చేస్తాయి. ఎంత విసుగైనా క్షణాల్లో పోయి ఉత్సాహంగా అనిపిస్తుంది. ఇంట్లోని వర్క్ పరిసరాల్లో డెకరేటివ్ లైట్స్ అరేంజ్ చేసుకోడం వల్ల రిలాక్సింగ్‌గా అనిపిస్తుంది. కంటికి కూడా విశ్రాంతిగా ఉంటుంది.

టాస్క్ లైట్ : ఇంట్లోనించి పని చేసినా, ఆఫీస్‌కి వెళ్ళి పని చేసినా నైట్ షిఫ్ట్ ఉన్నవారు రాత్రి పూటే పని చేయాల్సి వస్తుంది. ఒక్కోసారి పగలు మొదలు పెట్టిన పనే లేట్ నైట్ వరకూ సాగుతుంది. ఇలాంటప్పుడు టాస్క్ లైట్స్ మీకు బాగా హెల్ప్ చేస్తాయి. ఈ టాస్క్ లైట్స్ కంప్యూటర్ స్క్రీన్నీ మనకు ఇబ్బంది కలగకుండా చేస్తాయి. అంతేగాక దీని వల్ల స్క్రీన్ నుంచి అనవసరమైన లైట్ రిఫ్లెక్ట్ అవ్వకుండా ఉంటుంది. ఈ టాస్క్ లైట్‌ని ఎప్పుడూ కంప్యూటర్ స్క్రీన్ వెనుక పెట్టుకోవాలి. టాస్క్ లైట్ కొనే ముందే అడ్జస్టబుల్ అవకాశం ఉందో లేదో పరిశీలించుకోవాలి. లేదంటే సమస్య వస్తుంది. ఇలాంటి చిన్న చిన్న టిప్స్‌తో వర్క్ ఫ్రమ్ హోమ్‌ని హ్యాపీగా లీడ్ చేయొచ్చు.



77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాం. స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల గురించి గొప్పగా మాట్లాడుకున్నాం. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న యువతులు అసలు స్వేచ్ఛ అంటే ఏమిటో మాట్లాడుతున్నారు. స్వేచ్ఛ అంటే వలసవాదం నుండి స్వాతంత్ర్యం కాదని... దీని అర్థం అంతకు మించి ఉందంటున్నారు. వారి జీవితానికి సంబంధించిన నిర్ణయాల్లో సొంత ఎంపికే స్వేచ్ఛ అంటున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేండ్ల తర్వాత మనల్ని మనం వేసుకుంటున్న ప్రశ్న ఏమిటంటే 'మనం నిజంగా స్వేచ్ఛగా ఉన్నామా?'... దేశంలోని యువ జనాభాలో భాగమైన లక్షలాది యువతుల దృష్టిలో అసలు స్వేచ్ఛ అంటే ఏమిటో... దీని గురించి వాళ్ళేం చెబుతున్నారో తెలుసుకుందాం...



మనం నిజంగా స్వేచ్ఛగా ఉన్నామా?



జీవితంలో ఏం చేయాలనుకుంటున్నారో ఎంచుకునే స్వేచ్ఛ ఉందా? వేధింపులకు గురికాకుండా వీధుల్లో నడిచే స్వాతంత్ర్యం ఉందా? తమ భాగస్వామిని ఎంచుకునే స్వేచ్ఛ ఉందా? ఇష్టం లేని పెండ్లిని నిరాకరించే స్వేచ్ఛ ఉందా? స్త్రీలు విధేయతతో సౌమ్యంగా ఉండాలి అని చెప్పేవారికి భయపడకుండా, బిగ్గరగా, స్పష్టంగా సమాధానం చెప్పే స్వేచ్ఛ ఉందా? ఒక అమ్మాయి ఏమి చేయగలదో, ఏమి చేయలేదో నోరు విప్పి చెప్పే స్వేచ్ఛ ఉందా? అని వారు ప్రశ్నిస్తున్నారు.

పితృస్వామ్య సమాజం నుండి విముక్తి

నాగ్‌పూర్‌కు చెందిన 25 ఏండ్ల రితికా చార్టర్డ్ అకౌంటెంట్‌గా పని చేస్తుంది. ఆమె స్వేచ్ఛ గురించి మాట్లాడుతూ 'స్వాతంత్ర్యం వచ్చి చాలా ఏండ్ల తర్వాత కూడా మనం నిజంగా స్వేచ్ఛగా ఉన్నామని నేను అనుకోవడం లేదు. నా దృష్టిలో స్వేచ్ఛ అంటే నేను చేయాలనుకున్నది చేయడం, నాకు ఏదైనా ప్రమాదం జరుగుతుందేమో అనే భయం లేకుండా ఉండడం. మన దేశంలో మహిళలు ప్రశ్నించేందుకు కారణాలు చాలా ఉన్నాయి. స్త్రీలకు సొంత అభిప్రాయాలను ఏర్పరచుకోవడానికి, వారి భావాలను వ్యక్తీకరించడానికి, ఎంపిక చేసుకోవడానికి, వారి జీవితాలను తమకు నచ్చినట్లు జీవించడానికి స్వేచ్ఛ లేదు. తమ తండ్రులు, సోదరులు, భర్తలు ఇలా ఎప్పుడూ మగవారిపై ఆధారపడి బతకాలి. వీరి చేత మహిళలు నియంత్రించబడతారు. మనకు నిజంగా కావలసింది ఈ పితృస్వామ్య సమాజం నుండి స్వేచ్ఛ' అంటుంది.

కాలం మారుతోంది

ఇరవై ఒక్క ఏండ్ల ఆయేషా షేక్ ఈమె ముంబయిలో నివసిస్తుంది. విద్యార్థిగా ఉన్న ఈమె మాట్లడుతూ 'నా దృష్టిలో స్వేచ్ఛ అంటే పరిణామాల గురించి ఆలోచించకుండా ఒక వ్యక్తిగా నేను కోరుకునే పనులు చేయడం. అమ్మాయి అడుగు బయట పెడితే చాలా సవాలక్ష ప్రశ్నలు అడుగుతుంటారు. ఎక్కడికి వెళుతున్నావు, ఎప్పుడు వస్తావు, ఎవరితో పోతున్నావు, ఎక్కడ ఉంటావు అంటూ వేధిస్తుంటారు. అంతే కాదు వేసుకునే దుస్తుల గురించి కూడా ఆంక్షలు పెడుతుంటారు. వృత్తిపరంగా చూస్తే నిర్మాణ సైట్లలో పని చేసే వారు మగవారితో ఎక్కువగా మాట్లాడాల్సి వస్తుంది. కాంట్రాక్టర్లతో ఎక్కువగా మాట్లాడాల్సి వస్తుంది. మహిళలు ఇలాంటి పనులు చేయలేరు అనే భావన సమాజంలో బలంగా ఉంది. కానీ మారుతున్న కాలంతో పాటు ఈ మనస్తత్వం కూడా మారుతోంది. స్త్రీలు ప్రతి రంగంలో తమ సత్తా చాటుకుంటున్నారు. పురుషులతో సమానంగా, అంతకంటే ఎక్కువగానే తమ సొంత గుర్తింపును సృష్టిస్తున్నారు' అన్నారు.

భద్రత, మాట్లాడే హక్కు

'నాకు స్వేచ్ఛ అంటే భద్రత అలాగే స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పే హక్కు. కానీ మహిళలకు ఇది వివిధ దేశాలలో వేర్వేరుగా ఉంది. మాట్లాడటానికి, వినడానికి పరిమిత హక్కు ఉన్న కుటుంబ బాధ్యతను మన దేశంలో మహిళలు భరిస్తున్నారు. వారి భౌతికత్వం, వైవాహిక స్థితి సమాజంలో వారు ఎవరో నిర్వచిస్తుంది. వారిలో చాలా మందికి స్వతంత్ర జీవితాలను జీవించే హక్కు లేదు. వారి భవిష్యత్తు తీర్పు పితృస్వామ్య సమాజం ద్వారా రూపొందించబడింది' అంటుంది అరుణాచల్ ప్రదేశ్‌కి చెందిన విద్యార్థి వాంగ్‌చెన్ త్సోము.

కోరుకున్న పనులను చేసే స్వేచ్ఛ

పశ్చిమబెంగాల్‌కు చెందిన 20 ఏండ్ల నర్సింగ్ విద్యార్థిని ప్రీతి పాల్ మాట్లాడుతూ 'స్వేచ్ఛ అంటే నాతో నేను శాంతిగా ఉండటమే. మనం స్వేచ్ఛగా తీసుకొనే కొన్ని నిర్ణయాలు ఇప్పుడున్న మన సామాజిక నిబంధనలకు సరిపోవు. అలాంటప్పుడు మనమేదో అపరాధం చేసినట్టు అవమానంగా భావించకూడదు. ఇందులో చదువుకునే స్వేచ్ఛతో పాటు కళలను నేర్చుకోవడం, కెరీర్‌ని ఎంచుకునే స్వేచ్ఛ, అవసరమైనప్పుడు మరొకటి మార్చుకునే స్వేచ్ఛ మనకు ఉండాలి. నాకు 18 ఏండ్లు నిండిన తర్వాత నా సొంత నిర్ణయాల ప్రకారం స్వేచ్ఛగా జీవించే స్వేచ్ఛ, కొత్త విషయాలను నేర్చుకునే స్వేచ్ఛ నాకు ఉన్నాయి. మరీ ముఖ్యంగా బయటకు వెళ్ళినపుడు వేధింపులకు గురికాకుండా ఉండటానికి నేను ఇష్టపడతాను. అలాగే కొన్ని విషయాలపై అభిప్రాయాన్ని కలిగి ఉండే స్వేచ్ఛ, నా రూపాన్ని బట్టి నన్ను అంచనా వేయని స్వేచ్ఛ నాకు కావాలి. ఇంకా నా సమస్యలపై పోరాడే స్వేచ్ఛ కూడా నాకు కావాలి' అంటుంది.

స్వేచ్ఛ అనేక దొంతరల నుండి వస్తుంది

'ఒక యువతిగా నా దృష్టిలో స్వేచ్ఛ అంటే లింగ నిబంధనల నుండి విముక్తి పొందడం. పగలు, రాత్రి అనే తేడా లేకుండా ఏ సమయంలోనైనా బయటికి వెళ్లిన ప్రతిసారీ నాకు భద్రతాపరమైన సమస్యలు ఉంటాయి. నేను చాలా ప్రత్యేకాధికారాలతో కూడిన సామాజిక స్థితిలో ఉన్నానని నాకు తెలుసు. కానీ అదే సమయంలో నా సోదరుడికి ఉన్నంత స్వేచ్ఛ నాకు లేదని నాకు తెలుసు. మనం స్వేచ్ఛగా ఉన్నామని నేను నమ్మడం లేదు. స్వేచ్ఛ అనేది అనేక దొంతరల నుండి వస్తుందని నేను భావిస్తున్నాను. ఇది కేవలం వలసవాదం నుండి స్వేచ్ఛను సాధించడం కాదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా దేశం స్వేచ్ఛగా ఎలా ఉంటుందో అనే అనుమానాలు వస్తున్నాయి. మనం వర్గవాదం, కులతత్వం, జాత్యహంకారం, లింగవివక్ష, మతతత్వం నుండి విముక్తి పొందకపోతే మనం స్వాతంత్ర్యం పొందలేము' అంటుంది బెంగళూరుకు చెందిన విద్యార్థి అపూర్వ చోప్రా.

పాత పాటే...

(మొదటిపేజీ తరువాయి)

చేస్తానని చెప్పారు. పేదరికం తగ్గితే, మధ్య తరగతి ప్రజల బలం పెరుగుతుందని చెప్పారు. రానున్న ఐదేండ్లలో ప్రపంచంలో మూడో ఆర్థిక వ్యవస్థగా దేశం నిలుస్తుందన్నారు. ఇది మోడీ ఇచ్చే గ్యారంటీ అని తెలిపారు. 13.5 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటకు వచ్చారని, వారంతా మధ్య తరగతికి బలంగా మారారని చెప్పారు. సుప్రీం కోర్టు తీర్పులను ప్రాంతీయ భాషల్లో అనువదించడాన్ని ప్రధాని మోడీ కొనియాడారు.

యువతకు మెరుగైన భవిత

దేశంలో యువతకు మెరుగైన భవితను కల్పిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో అవకాశాలకు కొరత లేదన్నారు. అంతులేని అవకాశాలను అందించే సమర్థత దేశానికి ఉందన్నారు. యువత శక్తి, సామర్థ్యాలపై తనకు నమ్మకం ఉందన్నారు. మన యువత ప్రపంచంలో మొదటి మూడు స్టార్టప్ ఇకోసిస్టమ్స్‌లో ఒకదానిగా దేశాన్ని తీసుకెళ్లిందని తెలిపారు. మన దేశ సైనిక దళాలు నూతన జవసత్వాలతో, యుద్ధ సన్నద్ధతతో ఉండేలా నిరంతరం సంస్కరణలు జరుగుతున్నాయని చెప్పారు.

ప్రతి క్షణం ప్రజా సంక్షేమం కోసమే..

ప్రభుత్వానికి ఉన్న ప్రతి క్షణం, ప్రతి రూపాయి దేశ ప్రజల సంక్షేమం కోసమే ఖర్చవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం, ప్రజలు ఐకమత్యంగా ఉన్నందువల్ల మనం బలమైన ఆర్థిక వ్యవస్థను నిర్మించుకున్నామని, లీకేజీలను అరికట్టగలిగామని చెప్పారు. సంక్షేమ పథకాలను పొందుతున్న 10 కోట్ల మంది బూటకపు లబ్ధిదారులను తొలగించినట్లు తెలిపారు. అక్రమాస్తుల జప్తు 20 రెట్లు పెరిగిందన్నారు. డిప్ సి మిషన్, రైల్వేల ఆధునీకరణ, వందే భారత్ రైలు, బుల్లెట్ రైలు... ఇలాంటివాటి కోసం మనం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాలకు ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆర్గానిక్ వ్యవసాయంపై కూడా దృష్టి పెట్టామని చెప్పారు.

మణిపూర్‌లో శాంతి పునరుద్ధరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి

మణిపూర్‌లో శాంతిని పునరుద్ధరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్టు ప్రధాని మోడీ చెప్పారు. ఈ సమస్యకు పరిష్కారం శాంతి ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. గత కొన్ని వారాల్లో ఈశాన్య రాష్ట్రాల్లో, మరీ ముఖ్యంగా మణిపూర్‌లో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. దేశ ఆడబిడ్డల గౌరవ, మర్యాదలకు తీవ్ర భంగం కలిగిందని అన్నారు. అయితే గత కొన్ని రోజుల నుంచి అక్కడ ప్రశాంతత ఏర్పడుతున్నట్టు వార్తలు వస్తున్నాయని చెప్పారు. యావద్భారతావని మణిపూర్ రాష్ట్రానికి, ప్రజలకు అండగా ఉందని తెలిపారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాని మోడీ ప్రజలకు ముఖ్యమైన హామీలు ఇచ్చారు. మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి వృత్తి నైపుణ్యంగల యువత కోసం ప్రత్యేక పథకాలు వంటివాటిని ప్రకటించారు.

విశ్వకర్మ పథకం

వచ్చే నెల నుంచి విశ్వకర్మ పథకాన్ని రూ.13,000 కోట్ల నుంచి రూ.15,000 కోట్ల కేటాయింపుతో ప్రారంభిస్తామని మోడీ తెలిపారు. క్షురక వృత్తి, బట్టలు ఉతకడం, బంగారు ఆభరణాలు తయారు చేయడం వంటి సంప్రదాయ నైపుణ్యాలుగలవారికి ఈ పథకం క్రింద లబ్ధి చేకూరుతుందని చెప్పారు.

చౌక ధరకు మందులు

జన ఔషధి కేంద్రాలను 10 వేల నుంచి 25 వేలకు పెంచాలని తన ప్రభుత్వం ప్రణాళిక రచించిందని చెప్పారు. జనరిక్ మందులు అందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తెలిపారు. మధుమేహ రోగగ్రస్తులు నెలకు రూ.3,000 వరకు ఖర్చు చేయవలసి వస్తోందని, రూ.100 విలువైన మందులు జన ఔషధి కేంద్రాల్లో రూ.10 నుంచి రూ.15కే అందుబాటులో ఉంటాయని చెప్పారు.

సొంతింటి కల

పట్టణాలు, నగరాల్లో తమకు ఓ సొంత ఇల్లు ఉండాలని కలలు కంటున్నవారి కోసం తన ప్రభుత్వం ఓ పథకాన్ని ప్రవేశపెడుతోందన్నారు. నగరాల్లో నివసిస్తూ, సొంత ఇల్లు లేని మధ్య తరగతి ప్రజలకు బ్యాంకు రుణాల్లో ఉపశమనం కల్పించేందుకు ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

ధరాభారం పడకుండా..

ద్రవ్యోల్బణం పెరుగుతున్నందు వల్ల ప్రజలపై ధరల భారం అతి తక్కువగా ఉండేలా చూడటం కోసం మరిన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడంలో తన ప్రభుత్వం కొంత వరకు విజయం సాధించిందని చెప్పారు.

తొలిత ప్రధాని మోడీకి ఎర్రకోట వద్ద రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సహాయ మంత్రి అజయ్ భట్, కార్యదర్శి గిరిధర్ అరమానే తదితరులు స్వాగతం పలికారు. ఢిల్లీ సంయుక్త ఇంటర్-సర్వీసెస్, ఢిల్లీ పోలీస్ గార్డ్ బలగాలు ప్రధానికి వందన సమర్పణ చేశాయి. అనంతరం సైనిక బలగాల గౌరవ వందనం స్వీకరించారు.

ఎర్రకోటలో వేడుకలు తిలకించేందుకు దేశంలోని వివిధ రంగాల నుంచి సుమారు 1,800 మంది ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. 'జన భాగస్వామ్యం' పేరిట ఆహ్వానం పంపారు. ఉజ్వల గ్రామాల నుంచి 400 మంది సర్పంచులు సహా 660 మందికి పైగా హాజరయ్యారు. రైతు ఉత్పత్తిదారు సంస్థల నుంచి 250 మంది, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం, ప్రధానమంత్రి నైపుణ్యాభివృద్ధి పథకం కింద 50 మంది, కొత్త పార్లమెంట్ భవనం, సెంట్రల్ విస్టా ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొన్న 50 మంది కార్మికులు, సరిహద్దు రోడ్ల నిర్మాణం, అమృత సరోవరాల తవ్వకం, ఇంటింటికీ నీరు పథకంలో పాల్గొన్న కార్మికులు, 50 మంది ఖాదీ కార్మికులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, నర్సులు, మత్స్యకారుల నుంచి 50 మంది చొప్పున ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు.

ఖర్గే కుర్చీ ఖాళీగా దర్శనం

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొనలేదు. ఈ సభలో ఆయన కోసం కేటాయించిన కుర్చీ ఖాళీగా దర్శనమిచ్చింది. అయితే ఆయన ఓ రికార్డెడ్ మెసేజ్‌ని పంపించారు. గత కాలపు ప్రధాన మంత్రులు పోషించిన పాత్రను వివరిస్తూ, ప్రస్తుత ప్రధాని మోడీ ప్రతిపక్షాలను వెంటాడుతున్నారని దుయ్యబట్టారు. ఖర్గే కాంగ్రెస్ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. ఆయన కాంగ్రెస్ అధ్యక్ష హోదాలో జాతీయ జెండాను ఆవిష్కరించడం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ గత కాలపు ప్రధాన మంత్రులు దేశాభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. తొలి ప్రధాని నెహ్రూ, ఆ తరువాత వచ్చిన ఇందిరా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, రాజీవ్ గాంధీ, పివి నరసింహా రావు, మన్మోహన్ సింగ్ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. బీజేపీ నేత అయిన అటల్ బిహారీ వాజ్‌పాయి ప్రధాన మంత్రిగా పోషించిన పాత్రను కూడా ప్రస్తావించారు. ప్రతి ప్రధాన మంత్రి ఈ దేశ ప్రగతి కోసం పాటుపడ్డారన్నారు. నేడు కొందరు వ్యక్తులు గత కొన్ని సంవత్సరాల్లో మాత్రమే అభివృద్ధి చెందినట్టు చెప్పేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పరోక్షంగా ప్రధాని మోడీని ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. నేడు ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, స్వతంత్ర ప్రతిపత్తిగల వ్యవస్థలు తీవ్రమైన ముప్పును ఎదుర్కొంటున్నాయని చెప్పడం తనకు చాలా బాధగా ఉందన్నారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం కోసం కొత్త కొత్త సాధనాలను వాడుతున్నారన్నారు. సీబీఐ, ఈడీ, ఆదాయపు పన్ను శాఖ దాడులు మాత్రమే కాకుండా ఎన్నికల కమిషన్‌ను కూడా బలహీనపరిచారన్నారు. ప్రతిపక్ష ఎంపీలపై దౌర్జన్యం చేస్తున్నారని, సస్పెండ్ చేస్తున్నారని, మైకులను పనిచేయనివ్వడం లేదని, ప్రసంగాలను రికార్డుల నుంచి తొలగిస్తున్నారని దుయ్యబట్టారు. ఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్, అంతరిక్ష, అణు పరిశోధన సంస్థలు వంటివాటిని గతంలో ఏర్పాటు చేసినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం ఆ విషయాన్ని మరుగుపరుస్తోందని విమర్శించారు.

లౌకిక గణతంత్ర దేశాన్ని కాపాడుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ప్రచారంతో అల్లర్లు చెలరేగుతున్నాయనీ, మణిపూర్, హర్యానా ఇందుకు తాజా ఉదాహరణలని తెలిపారు. దేశాన్ని ప్రభావితం చేసే అంశాలను గౌరవించకుండా స్వాతంత్ర్య దినోత్సవం నాడు కూడా ప్రధాని మోడీ రాజకీయ ప్రసంగం చేశారని విమర్శించారు. అయిదు ప్రధాన కుంభకోణాలను స్పష్టం చేస్తూ కాగ్ నివేదిక వెలువడిందని అన్నారు. దీనిపై పార్లమెంటులో చర్చించాల్సిన పరిస్థితి ఉందన్నారు. కానీ పార్లమెంట్ కార్యకలాపాలు స్తంభించిపోతున్న సమయంలో హడావుడిగా బిల్లులు ఆమోదించారని ఏచూరి విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, తపన్ సేన్, కేంద్ర కార్యదర్శివర్గ సభ్యులు మురళీధరన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యను రాష్ట్ర జాబితాలో చేర్చాలి



(మొదటిపేజీ తరువాయి)

చేస్తాయని చెప్పారు. నీట్ వంటి జాతీయ పరీక్షలను రద్దు చేయాలని స్టాలిన్ చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు. విద్యను రాష్ట్ర జాబితాలో చేరిస్తే జాతీయ పరీక్షలను రద్దు చేయవచ్చు. కాగా స్టాలిన్ తన ప్రసంగంలో రచయిత సుబ్రమణ్య భారతి వంటి రాష్ట్ర ప్రముఖులకు నివాళులు అర్పించారు. డీఎంకేకు చెందిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రులు అన్నాదురై, కరుణానిధి కష్ట సమయాలలో కేంద్రానికి తిరుగులేని మద్దతు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన 1971లో పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధాన్ని ప్రస్తావించారు.

అన్ని వర్గాలకు ప్రగతి ఫలాలు

(మొదటిపేజీ తరువాయి)

స్వాతిలక్రా, తదితర ఉన్నతాధికారులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మెన్లు పాల్గొన్నారు. అంతకుముందు ప్రగతిభవన్‌లో త్రివర్ణ పతాక ఆవిష్కరణ అనంతరం సికింద్రాబాద్ పెరేడ్‌గ్రౌండ్‌లోని అమర సైనికుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అక్కడ బుక్‌లో సంతకం చేశారు. ఆ తర్వాత గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఆయా సామాజిక తరగతులకు, మైనార్టీలకు, దళితులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ లక్షా 50 వేల మంది ఆదివాసీ, గిరిజనులకు నాలుగు లక్షల ఎకరాలకుపైగా పోడు భూములపై యాజమాన్య హక్కులు కల్పించి రైతుబంధు, పంట పెట్టుబడి సహాయం అందిస్తున్నామన్నారు. పోడు భూముల కోసం జరిగిన ఆందోళనల్లో నమోదైన కేసుల నుంచి వారిని విముక్తులను చేశామని తెలిపారు. ఆర్టీసీ సంస్థను కాపాడాలనే ప్రభుత్వంలో విలీనం చేశామన్నారు. కొన్ని సంకుచిత శక్తులు ఆర్టీసీ బిల్లును అడ్డుకోవడానికి విఫల ప్రయత్నాలు చేశాయనీ, వారి ప్రయత్నాలను వమ్ముచేస్తూ అసెంబ్లీలో ఆర్టీసీ బిల్లు విజయవంతంగా ఆమోదం పొందిందని చెప్పారు. పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలతో పచ్చదనం, పరిశుభ్రత పెరిగాయనీ, రాష్ట్రపతి చేతుల మీదుగా 13 జాతీయ అవార్డులను మన స్థానిక సంస్థల ప్రతినిధులు అందుకోవడం రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని ప్రశంసించారు. టీఎస్ఐపాస్ చట్టం దేశానికే మార్గదర్శకంగా నిలుస్తున్నదనీ, రాష్ట్రంలో ఐటీ పరిశ్రమ మరింత విస్తరించిందని చెప్పారు. ఆ రంగంలో 6 లక్షలకు పైగా ఉద్యోగాలు సృష్టించబడ్డాయన్నారు. 2014 నాటికి ఐటీ ఎగుమతులు రూ.57, 258 కోట్లు కాగా, ప్రస్తుతం రూ.2, 41, 275 కోట్లకు పెరిగాయని చెప్పారు. ఐటీ రంగాన్ని ద్వితీయశ్రేణి నగరాలకు కూడా విస్తరిస్తున్నామన్నారు.

తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగంలో మనమే ఫస్ట్

పెద్దరాష్ట్రాలను అధిగమించి రూ.3,12,398 తలసరి ఆదాయంతో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం కేసీఆర్ అన్నారు. దేశ తలసరి విద్యుత్ వినియోగం 1,255 యూనిట్లుగా కాగా తెలంగాణలో 2,126 యూనిట్లుగా ఉందని వివరించారు. ఈ విషయంలోనూ మనమే నెంబర్‌వన్‌గా ఉన్నామని చెప్పారు. అన్ని రంగాలకూ 24 గంటల కరెంటు, వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని చెప్పారు. 21వైద్య కళాశాలను ప్రారంభించామనీ, మరో ఎనిమిదింటికి ఆమోద ముద్ర వేశామని తెలిపారు.

తక్షణ సహాయం కింద రూ.500 కోట్లు

గత నెలలో కురిసిన అసాధారణ వర్షాల నేపథ్యంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ తక్షణ సహాయ చర్యల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్లు విడుదల చేసిందని ఆయన చెప్పారు. ప్రభుత్వ సత్వర చర్యల వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలను చాలా వరకు నివారించగలిగామన్నారు. అకాల వర్షాల వల్ల ఇండ్లు దెబ్బతిన్న వారికి గృహలక్ష్మి కింద సహాయం అందిస్తున్నామని చెప్పారు. కోతకు గురైన పంట పొలాల సంఖ్యను అంచనా వేస్తున్నామని తెలిపారు. పంటలు దెబ్బతిన్న రైతులు మళ్లీ విత్తనాలు వేసుకొనేందుకు వీలుగా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచుతున్నామన్నారు. వర్షాల బాధితులకు ప్రభుత్వం అన్నివేళలా బాసటగా నిలుస్తుందని భరోసానిచ్చారు.

ఈ స్థాయిలో ఏ రాష్ట్రమూ రుణమాఫీ చేయలేదు

తొమ్మిదిన్నరేండ్ల కాలంలో రెండు దశల్లో రాష్ట్రంలోని రైతులకు చెందిన దాదాపు రూ.37 వేల కోట్ల మేర పంట రుణాలను మాఫీ చేసిందనీ, దేశం మొత్తంమీద రైతులను ఈ తరహాలో రుణ విముక్తులను చేసిన ప్రభుత్వం మరొకటి లేదని కేసీఆర్ చెప్పారు. ఉచిత విద్యుత్, సకాలంలో ఎరువులు, విత్తనాల సరఫరా, రైతు బంధు, రైతు బీమా, పంట రుణాల మాఫీ తదితర సంక్షేమ చర్యలతో వ్యవసాయరంగాన్ని అద్భుతంగా స్థిరీకరించామని వివరించారు. దీంతో ధాన్యం దిగుబడి 3 కోట్ల టన్నులకు చేరిందన్నారు. ప్రథమ స్థానం కోసం పంజాబ్‌తో పోటీపడుతున్నామని చెప్పారు. రాష్ట్రం ఇంతటి ఔన్నత్యాన్ని సాధిస్తుంటే, కొంతమంది అల్పబుద్ధిని ప్రదర్శిస్తూ రైతు సంక్షేమంపై వక్రభాష్యాలు చెబుతున్నారని విమర్శించారు. వ్యవసాయానికి మూడుగంటల విద్యుత్ సరఫరా చాలని విపరీత వ్యాఖ్యలు చేస్తున్నవారికి ప్రజలే తగిన సమాధానం చెబుతారన్నారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై న్యాయమే గెలిచింది

12 లక్షల ఎకరాలకు నీళ్లివ్వడంతోపాటు 1200 గ్రామాలకు తాగునీరందించే అమృతప్రాయమైన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును అడ్డుకునేందుకు గ్రీన్ ట్రిబ్యునల్లో కేసులు వేసి విపక్ష నాయకులు తమ వికృత మనస్తత్వాన్ని బయట పెట్టుకున్నారని సీఎం విమర్శించారు. విద్రోహ మనస్తత్వంతో విపక్షాలు పెట్టిన కేసులు వీగిపోయాయనీ, రాష్ట్ర ప్రభుత్వ న్యాయపోరాటం గెలిచిందని చెప్పారు. ఆ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు లభించాయని సంతోషం వ్యక్తం చేశారు. అవరోధం తొలగింది కాబట్టి సత్వరమే సాగునీటి కాల్వల నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నామన్నారు.

నిర్విరామ ప్రక్రియగా డబుల్ బెడ్ రూం ఇండ్లు, గృహలక్ష్మి పథకం

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్విరామ ప్రక్రియగా కొనసాగిస్తుందని కేసీఆర్ స్పష్టం చేశారు. మంగళవారం నుంచే హైదరాబాద్‌లోని లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు అందజేస్తామన్నారు. స్థలముండి ఇల్లు నిర్మించుకోలేని వారి కోసం మూడు దశల్లో మూడు లక్షల రూపాయలను అందజేస్తామని తెలిపారు. తొలుత ప్రతి నియోజకవర్గంలోనూ మూడు వేలమందికి ఈ ప్రయోజనం చేకూరుతుందనీ, వికలాంగులకు అందులో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించామని వివరించారు.

అనాథల పిల్లలకు అండదండలు

అనాథ పిల్లల సంరక్షణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్నదని సీఎం ఈ సందర్భంగా తెలిపారు. వారిని "స్టేట్ చిల్డ్రన్" గా పేర్కొంటూ ఉన్నత, ఉదాత్తమైన పద్ధతిలో ఓర్ఫాన్ పాలసీని రూపొందించామన్నారు. అనాథలైన ఆడపిల్లలకు పూర్తి రక్షణ కల్పించడంతోపాటు, వారికి విద్యాబుద్ధులు నేర్పించి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేవరకూ ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని చెప్పారు.

త్వరలో కొత్త పీఆర్సీ...అప్పటిదాకా మధ్యంతర భృతి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం విషయంలోనూ ముందు వరుసలో ఉన్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. దేశంలో అత్యధిక వేతనాలు పొందుతున్నది తెలంగాణ ఉద్యోగులేనని చెప్పారు. కరోనా సమయంలోనూ ఉద్యోగులకు మెరుగైన ఫిట్‌మెంట్‌ని అందించిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు. చరిత్రలో తొలిసారిగా ప్రభుత్వ ఉద్యోగులతోపాటుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సైతం వేతనాల పెంపును వర్తింపజేశామన్నారు. త్వరలోనే కొత్తగా పీఆర్సీ నియమించి, ఉద్యోగుల వేతనాలను పెంచుతామనీ, అప్పటివరకూ మధ్యంతర భృతిని చెల్లిస్తామని అసెంబ్లీలో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. వీఆర్ఏలకు పేస్కేలు వర్తింపజేస్తూ క్రమబద్ధీకరించామనీ, ఆయా శాఖల్లో వారిని అడ్జెస్ట్ చేస్తున్నామని చెప్పారు. పంచాయతీ కార్యదర్శులనూ క్రమబద్ధీకరించామన్నారు.

హైదరాబాద్ నలుమూలలకు మెట్రో

హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించి, సిగ్నల్ ఫ్రీ సిటీగా మార్చేందుకు రూ.67, 149 కోట్లతో స్ట్రాటెజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాంను అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. ఎస్సార్డీపీ కింద 42 కీలక రహదారులు, ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు, ఆర్వోబీలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 275 కోట్ల రూపాయలతో 22 లింక్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేశామన్నారు. రూ.69 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయపరచి 415 కిలోమీటర్ల మేర ఓఆర్ఆర్ చుట్టూ ఉన్న అన్ని జంక్షన్ల నుంచి హైదరాబాద్‌ను అనుసంధానం చేస్తూ నేరుగా ఎయిర్ పోర్టుకు చేరుకొనే విధంగా మెట్రో రైలును విస్తరించేందుకు ప్రణాళిక రూపొందించామని వివరించారు.

రాష్ట్రంలో పేదరికం తగ్గుముఖం

"సంపద పెంచు - ప్రజలకు పంచు" అనే సదాశయంతో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల రాష్ట్రంలో పేదరికం తగ్గిందని కేసీఆర్ చెప్పారు. రాష్ట్రంలో పేదరికం తగ్గుతున్నదనీ, తలసరి ఆదాయం పెరుగుతున్నదని నిటిఆయోగ్ తాజాగా విడుదల చేసిన బహుముఖీయ పేదరిక సూచీ స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

నవతెలంగాణ

పొట్టి క్రికెట్‌లో చాలా జట్లు విభిన్న ప్రణాళికలు, వ్యూహాలతో విజయవంతం అయ్యాయి. కానీ ఏ జట్టు సైతం లోతైన బ్యాటింగ్ లైనప్ లేకుండా ఆ ఘనత సాధించలేదు. అటువంటి కీలక అంశాన్ని భారత క్రికెట్ విస్మరిస్తోంది. బౌలింగ్ చేయగల స్పెషలిస్ట్ బ్యాటర్లు, బ్యాటింగ్ చేయగల స్పెషలిస్ట్ బౌలర్లు భారత జట్టులో కరువయ్యారు. ఫలితంగా జట్టు సమతూకం కోల్పోయింది. కరీబియన్ టూర్‌లో టీమ్ ఇండియా వైఫల్యానికి ప్రధాన కారణం ఇదే!.

ఆల్‌రౌండర్లు కావలెను!



- భారత జట్టులో లోపించిన వైవిధ్యం
- లోతైన టెయిలెండర్లతో తలనొప్పి
- దృష్టి సారించని జట్టు మేనేజ్‌మెంట్

నవతెలంగాణ క్రీడావిభాగం

బ్యాటింగ్ లైనప్‌లో నం.8 నుంచే టెయిలెండర్లు మొదలైతే ఏ జట్టూ ప్రత్యర్థులపై పైచేయి సాధించలేదు. ప్రధాన బ్యాటర్లు నిలకడగా రాణించటం లేదు. టాప్ ఆర్డర్‌లో భారీ భాగస్వామ్యాలు లేవు. అయినా, ఏకంగా నలుగురు నం.11 బ్యాటర్లతో తుది జట్టు కూర్పు సిద్ధం చేయటం భారత క్రికెట్ మేనేజ్‌మెంట్‌కే చెల్లింది. వెస్టిండీస్‌తో తొలి టీ20లో భారత్ విజయానికి 30 బంతుల్లో 37 పరుగులు అవసరం. చేతిలో ఆరు వికెట్లు ఉన్నాయి. విజయం దాదాపుగా ఖాయం అనుకున్న దశ. కానీ తర్వాతి మూడు బంతుల్లో హార్దిక్ పాండ్య, సంజు శాంసన్ పెవిలియన్‌కు చేరటంతో.. టెయిలెండర్ల రాక మొదలైంది. 27 బంతుల్లో 37 పరుగులు చేయాల్సిన స్థితిలో నాలుగు వికెట్లు చేతిలో ఉన్నప్పటికీ భారత్ పరాజయం పాలైంది. మరోవైపు రెండో టీ20లో వెస్టిండీస్ బ్యాటింగ్ లైనప్ నం.7తోనే ముగిసింది. కానీ కరీబియన్ నం.9 బ్యాటర్ అకీల్ హోసేన్, నం.10 బ్యాటర్ అల్జారీ జోసెఫ్ ఆతిథ్య జట్టుకు ఎటువంటి ఇబ్బంది రానీయలేదు. అలవోకగా భారీ షాట్లు ఆడగలమనే ధీమాతో ఆ ఇద్దరు మరో ఓవర్ మిగిలి ఉండగానే ఛేదనను పూర్తి చేశారు. బ్యాటింగ్ లైనప్ పూర్తిగా పెవిలియన్‌కు చేరినా.. బౌండరీలు బాదగల సత్తా బౌలర్లకు సైతం ఉండటం వెస్టిండీస్ బలం. భారత జట్టు కూర్పులో లోపించిన వైవిధ్యం ఇదే. వైట్‌బాల్ ఫార్మాట్‌లో టీమ్ ఇండియా ఎదుర్కొంటున్న సమస్యం.. బ్యాటర్లు బౌలింగ్ చేయటం లేదు, బౌలర్లు బ్యాటింగ్ చేయటం లేదు. 2024 టీ20 ప్రపంచకప్‌తో పాటు రానున్న 2023 వన్డే వరల్డ్‌కప్ ముంగిట టీమ్ ఇండియా సరిదిద్దుకోవాల్సిన అత్యంత కీలకమైన బలహీనత ఇది.

గాయాల బెడద

వైట్‌బాల్ ఫార్మాట్‌లో ఈ దుస్థితికి విపరీత గాయాలు ఓ కారణం. శార్దుల్ ఠాకూర్, దీపక్ చాహర్ సహా భువనేశ్వర్ కుమార్‌లు భారత టెయిలెండర్లలో నమ్మకమైన బ్యాటర్లు. కానీ గాయాలు, ఫామ్‌తో ఈ ముగ్గురు తరచుగా జట్టుకు దూరంగానే ఉంటున్నారు. శార్దుల్ ఠాకూర్ వన్డే జట్టులో నిలిచినా.. పొట్టి ఫార్మాట్‌లో ఆడలేదు. టీ20ల్లో ప్రధానంగా మెరిసే దీపక్ చాహర్ మ్యాచ్ ఫిట్‌నెస్ సాధించలేదు. స్వింగ్‌స్టర్ భువనేశ్వర్ కుమార్ సెలక్షన్ కమిటీ ప్రణాళికల నుంచి వైదొలిగినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో యువ పేసర్లలో బ్యాటింగ్ చేయగల నైపుణ్యం ఉన్న క్రికెటర్ కనిపించటం లేదు. వన్డే జట్టులో మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్‌లు ఫర్వాలేదనే ప్రదర్శన చేయగలరు, కానీ ఒత్తిడిలో నమ్మకం ఉంచలేం. ఇక స్పిన్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ పాత్రపై స్పష్టత లేదు. బ్యాటర్‌గా, బౌలర్‌గా అతడికి నిర్దిష్ట బాధ్యతలు ఏవీ టీ20 సిరీస్‌లో ఇవ్వలేదు. నాణ్యమైన ఆల్‌రౌండర్ అందుబాటులో ఉన్నప్పటికీ కెప్టెన్ హార్దిక్ పాండ్య సద్వినియోగం చేసుకోలేదు. హార్దిక్ పాండ్య సైతం స్వీయ ఆల్‌రౌండ్ నైపుణ్యాలను జట్టుకు ఉపయోగపడేలా చేయలేదు. అందుకు సైతం గాయమే కారణం, అది వేరే సంగతి!.

యువ యువీ 'తిలక్'

చీకట్లో చిరుదీపంలా భారత జట్టుకు అందుబాటులో ఉన్న యువ క్రికెటర్ తిలక్ వర్మ. కరీబియన్ పర్యటనలోనే జాతీయ జట్టుకు అరంగేట్రం చేసిన హైదరాబాదీ స్టయిలీష్ బ్యాటర్ ఐదు మ్యాచుల్లో నిలకడగా రాణించాడు. భారత జట్టు తరఫున అత్యధిక పరుగులు సాధించాడు. 57.66 సగటు, 140.65 స్ట్రయిక్‌రేట్‌తో కదం తొక్కాడు. ఇక చివరి టీ20లో బంతితో సైతం మాయ చేసిన తిలక్ వర్మ.. ఓ వికెట్ సైతం ఖాతాలో వేసుకున్నాడు. వైట్‌బాల్ ఫార్మాట్‌లో ఆల్‌రౌండర్ల కొరత వేధిస్తున్న వేళ.. తిలక్ వర్మ ఆ సమస్యలకు సమాధానం కాగలడు. యువరాజ్ సింగ్, సురేశ్ రైనాల శకం ముగిసిన అనంతరం.. భారత జట్టు మిడిల్ ఆర్డర్‌లో కుడి-ఎడమ కూర్పు లోపించింది. నాణ్యమైన పార్ట్‌టైమ్ స్పిన్ వేయగల బ్యాటర్ సైతం కరువయ్యాడు. ఎంతో పరిణతితో ఆడుతున్న తిలక్ వర్మ రానున్న 2023 వన్డే వరల్డ్‌కప్‌లో సైతం భారత్‌కు ఉపయుక్తం కాగలడు. మిడిల్ ఆర్డర్‌లో నమ్మకమైన బ్యాటర్‌గా.. కుడి-ఎడమ కాంబినేషన్ సైతం కుదిరేలా.. నాణ్యమైన స్పిన్ బౌలర్‌గా తిలక్ వర్మ అసమాన ప్రతిభావంతుడు. 2011 వరల్డ్‌కప్‌తో యువరాజ్ మ్యాజిక్ చివరగా చూసిన భారత్.. అన్నీ కుదిరితే 2023 వరల్డ్‌కప్‌తో యువ యువీ 'తిలక్ వర్మ' మ్యాజిక్ మెరుపులు చూడటం ఖాయం!.



నవచిత్రం

పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



రవీందర్‌రెడ్డి సజ్జల, వెంకట్ అన్నపరెడ్డి, అప్పిరెడ్డి

మైక్ మూవీస్ బ్యానర్ పై వైవిధ్యమైన సినిమాలను నిర్మిస్తూ అభిరుచి గల నిర్మాతలుగా పేరు తెచ్చుకున్నారు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి, రవీందర్ రెడ్డి సజ్జల. ఈ ముగ్గురూ నిర్మించిన మరో న్యూ కాన్సెప్ట్ మూవీ 'మిస్టర్ ప్రెగ్నెంట్'. శ్రీనివాస్ వింజనంపాటి దర్శకత్వంలో సయ్యద్ సోహైల్ రియాన్, రూపా కొడవాయుర్ జంటగా నటించిన ఈ చిత్రం ఈ నెల 18న విడుదలవుతోంది. నైజాం ఏరియాలో ఈ సినిమాను ప్రముఖ పంపిణీ సంస్థ మైత్రీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. ఈ సినిమా రిలీజ్‌కు రెడీ అయిన సందర్భంగా నిర్మాతలు అప్పిరెడ్డి, వెంకట్ అన్నపరెడ్డి, రవీందర్ రెడ్డి సజ్జల మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

నిర్మాత అప్పిరెడ్డి మాట్లాడుతూ, 'ఇటీవల మా సంస్థలో వచ్చిన స్లమ్ డాగ్ హజ్బెండ్, ఇప్పుడు ఈ సినిమా అయినా అలా కొత్తదనం ఉన్న స్క్రిప్ట్స్‌ను నమ్మే నిర్మించాం. ఈ కథలో మదర్ సెంటిమెంట్ బాగా నచ్చింది. అయితే మేల్ ప్రెగ్నెన్సీ నేపథ్యం కాబట్టి ఇండస్ట్రీలో కొందరు స్నేహితులు ఇది కత్తి మీద సాము లాంటి సినిమా అని చెప్పారు. ఇది ఛాలెంజింగ్ స్క్రిప్ట్. మేము కూడా అలాగే తీసుకుని చేశాం. మేము సినిమా చూశాం. అవుట్‌పుట్ మేం ఎక్స్‌పెక్ట్ చేసినట్లే వచ్చింది. ఇటీవల మైత్రి డిస్ట్రిబ్యూషన్ వాళ్లు చూశారు. సినిమా చాలా బాగుందని చెప్పారు. దాంతో మా కాన్ఫిడెన్స్ మరింత పెరిగింది. శ్రావణ్ భరద్వాజ్ మ్యూజిక్ మా సినిమాకు ఆకర్షణ అవుతుంది' అని తెలిపారు.

'మా సంస్థలో ఇప్పటిదాకా నాలుగు సినిమాల్ని సక్సెస్‌ఫుల్‌గా రిలీజ్ చేశాం. ఇందులో ఎమోషన్‌ను సోహైల్ ఇంప్రెసివ్‌గా చూపించాడు. ఈ సినిమాతో తనకి మంచి పేరొస్తుంది. మేల్ ప్రెగ్నెంట్ క్యారెక్టర్‌ను ఎంతో సహజంగా చేశాడు. ఈ సినిమాను కమర్షియల్ మూవీ ఫార్మేట్‌లో చూడకూడదు. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరికి వారిని వ్యక్తిగతంగా ఆలోచింపజేసే చిత్రమవుతుంది' అని మరో నిర్మాత వెంకట్ అన్నపరెడ్డి అన్నారు.

నిర్మాత రవీందర్ రెడ్డి సజ్జల మాట్లాడుతూ, 'ఈ సినిమా ట్రైలర్‌ను నాగార్జున విడుదల చేయడంతో మంచి బూస్టింగ్ వచ్చింది. ట్రైలర్‌కు రెస్పాన్స్ బాగుండటంతో మూవీ మీద బజ్ ఏర్పడింది. ఇలాంటి కథతో తెలుగులో మూవీ రాలేదు. కామెడీ మీద బేస్ అయి ఉంటుంది. ఇది యూనిక్‌గా ఉండే సినిమా. ఎమోషన్స్, ఎంటర్‌టైన్ మెంట్‌తో సినిమాను ఎంజాయ్ చేస్తారు' అని చెప్పారు.

ఆద్యంతం వినోద భరితం..



శివప్రసాద్ పన్నీరు

సంతోష్ శోభన్ హీరోగా, రాశీ సింగ్, రుచిత సాధినేని హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రేమ్ కుమార్'. సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై శివ ప్రసాద్ పన్నీరు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రైటర్ అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమా ఈనెల 18న రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా నిర్మాత శివ ప్రసాద్ పన్నీరు మీడియాతో మాట్లాడుతూ, 'డిఫరెంట్ బ్యాక్‌గ్రౌండ్ నుంచి సినిమా రంగంలోకి అడుగు పెట్టాను. నిర్మాతగా ఇది నా తొలి సినిమా. పెళ్లి అనేది స్క్రిప్ట్‌లో ఓ భాగం మాత్రమే. మన సినిమాల్లో హీరో హీరోయిన్ పెళ్లి సమయంలో పారిపోవటమే, ఫైట్ చేసి కలిసిపోవటమే జరుగుతుంటుంది. అది ఎక్కువగా హీరో, హీరోయిన్స్ కోణంలోనే చూపిస్తూ వచ్చారు. మరి పెళ్లి పీటల మీదున్న పెళ్లి కొడుకు పాయింట్‌ను ఎవరూ చూపించలేదు. ఉన్నా ఏవో ఒకట్రెండు సినిమాల్లోనే చూసుంటారు. ఆ పాయింట్ నాకు ఆసక్తికరంగా అనిపించింది. పెళ్లి ఆగిపోయినప్పుడు ఆ యువకుడు మానసికంగా ఎలాంటి బాధను అనుభవిస్తాడు. అతని కుటుంబానికి వచ్చే సమస్యలు ఏంటి? అనే దాన్ని ఎంటర్‌టైన్మెంట్ యాంగిల్‌లో చూపించాం. సంతోష్ కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీ అవుతుందని నమ్ముతున్నాను. హీరోయిన్స్ రాశీ సింగ్, రుచిత సాధినేని అద్భుతంగా నటించారు. దర్శకుడు అభిషేక్ అనుకున్న దానికంటే బాగా తెరకెక్కించారు. మేం నా ఫ్యామిలీ మెంబర్స్, సన్నిహితులతో కలిసి సినిమా చూశాం. అందరికీ సినిమా చాలా బాగా నచ్చింది' అని తెలిపారు.

కుట్రల వ్యూహం..



అజ్మల్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హఠాన్మరణం తర్వాత చోటు చేసుకున్న పరిస్థితుల నేపథ్యంలో దర్శకులు రామ్ గోపాల్ వర్మ తెరకెక్కిస్తున్న సినిమా 'వ్యూహం'. రామదూత క్రియేషన్స్ పతాకంపై దాసరి కిరణ్ నిర్మిస్తున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాత్రలో అజ్మల్ నటిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం టీజర్, పోస్టర్స్ విడుదల చేశారు.

ఆదివారం రెండో టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'కుట్రలకు, ఆలోచనలకు మధ్యలో అసమాన్యుడిగా ఎదిగిన నాయకుని కథే 'వ్యూహం'. ఆ నాయకుడే వైయస్ జగన్. ఈ రెండో టీజర్‌లో నాయకునిగా జగన్ ఎదిగిన క్రమాన్ని చూపించారు. 'నిజం తన షూ లేస్ కట్టుకునే లోపు అబద్ధం ప్రపంచం అంతా తిరిగి వస్తుంది' అని జగన్ ఆవేదన చెందిన సందర్భాన్ని ఇందులో చూపించారు. వైయస్ కుటుంబంలో జరిగిన పరిస్థితులతో పాటు ప్రత్యర్థి రాజకీయ శిబిరాల్లో జరిగిన వ్యూహాలకు కూడా టీజర్ అద్దం పట్టింది. ఈ సినిమా చిత్రీకరణ 50 శాతానికి పైగా పూర్తి అయ్యింది. అతి త్వరలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత దాసరి కిరణ్ తెలిపారు. ఇందులో వైయస్.భారతీ పాత్రలో మానస నటిస్తున్నారు. ధనుంజయ్ ప్రభునే, సురభి ప్రభావతి, రేఖా సురేఖ, వాసు ఇంటూరి, కోటా జయరాం తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డి.ఓ.పి: సుజీష్ రాజేంద్రన్, ఎడిటర్: మనీష్ ఠాకూర్.

ప్రజలపై మోడీ యుద్ధం

సైద్ధాంతికంగానే వ్యవస్థల ధ్వంసం

ప్రతిపక్షాలు, పౌర సమాజం ప్రతిఘటించాలి : తీస్తా సెతల్వాద్

కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ప్రజలపై యుద్ధం చేస్తోందని సామాజిక కార్యకర్త, జర్నలిస్టు, న్యాయవాది తీస్తా సెతల్వాద్ అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సమాఖ్య స్ఫూర్తి ఇలా అన్ని వ్యవస్థలపైనా బీజేపీ ప్రభుత్వం సైద్ధాంతికంగా దాడులకు పాల్పడి ధ్వంసం చేస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. ప్రస్తుతం దేశం, ప్రజల మనుగడ ప్రమాదంలో పడిందని తెలిపారు. ఆదివాసీలు, దళితులు, మహిళలపై లైంగిక దాడులు, పైశాచిక దాడులు లక్ష్యపూరితంగానే సాగుతున్నాయన్నారు. గుజరాత్ నమూనాను అన్ని రాష్ట్రాలకు, యావత్ దేశానికి విస్తరించేందుకు బీజేపీ, సంఘ పరివారం కుట్రలు పన్నుతోందని పేర్కొన్నారు. ప్రజలపై యుద్ధం ప్రకటించిన మోడీ సర్కారు, హిందూత్వ శక్తులపై ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. గుంటూరులో జరిగిన ఇండియన్ లాయర్స్ యూనియన్ (ఐలు) ఏపీ రాష్ట్ర మహాసభ హాజరయ్యారు. ఈ సందర్భంగా తీస్తా సెతల్వాద్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలు...

ప్రశ్న: 2002 నాటి గుజరాత్ హత్యాకాండ బాధితుల తరపున పోరాడుతున్న మీపై కల్పిత ఆధారాలు సమర్పించారంటూ పోలీసులు కేసులు పెట్టారు. రాజ్యంతో పాటు న్యాయవ్యవస్థపై కూడా మీరు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. దీనిపై మీరేం చెబుతారు?

జవాబు: ఈ అంశం న్యాయ వ్యవస్థ పరిధిలో ఉంది. దీనిపై నేను మాట్లాడటం సబబు కాదు.

ప్రశ్న: ఈ కాలంలో మతపరంగా మైనార్టీలు, దళితులపై విద్వేషపూరిత దాడుల పెరుగుదలను చూస్తున్నాం. వీటిపై ఏ విధంగా పోరాడాలి?

జవాబు: 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకొచ్చాక రాజకీయంగా, సైద్ధాంతికంగా ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. అన్ని వ్యవస్థలను తన అధీనంలోకి తెచ్చుకుంటోంది. అంతా ఏకపక్షం చేసేస్తోంది. మీడియాను తమ చెప్పుచేతల్లోకి తెచ్చుకుంటోంది. ముఖ్యంగా ఎలక్ట్రానిక్ మీడియాను కబ్జా చేసింది. జాతీయ స్థాయిలో చాలా భాగం హిందీ ఛానల్స్ ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తున్నాయి. ఇంగ్లీషు ఛానల్స్ పరిస్థితీ అదే. కన్నడ, తమిళ ఛానల్స్‌లో కొంత వరకు, గుజరాత్‌లో మొత్తం ఛానల్స్ బీజేపీ ఎజెండాకనుగుణంగా పని చేస్తున్నాయి. పనిగట్టుకొని ముస్లింలు, క్రైస్తవులకు వ్యతిరేకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. ఏది చెడ్డ వార్తో ఏది మంచి వార్తో అర్థం కాకుండా ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి. ట్విటర్, వాట్సాప్, ఫేస్‌బుక్‌లలోనూ బీజేపీ , పరివారం చొచ్చుకెళ్లి ప్రజల మెదళ్లలో విషం ఎక్కిస్తున్నాయి. ప్రతిపక్షాలు, పౌర సమాజం సమర్థవంతంగా ఎదుర్కొవాలి. సోషల్ మీడియా, మీడియాను నైపుణ్యంతో నిర్వహించాలి. ఇదొక పెద్ద ఛాలెంజ్.

ప్రశ్న: యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ)పై చర్చ జరుగుతోంది, దీనిపై మీ అభిప్రాయం ఏమిటి?

జవాబు: ప్రజల మధ్య సమానత్వం సాధించాలన్నది రాజ్యాంగం నిర్దేశం. ఎన్నో కులాలు, మతాలు, ప్రాంతాలు కలిగిన వైవిధ్యభరిత దేశం మనది. ఎవరి అస్తిత్వం, సంప్రదాయాలు వారికి ఉన్నాయి. దక్షిణాది, ఉత్తరాది మధ్య వ్యత్యాసాలున్నాయి. ఆదివాసీలకు వారి తెగల సంప్రదాయాలున్నాయి. ఇన్నింటి మధ్య దేశ వ్యాప్తంగా అందరికీ ఒకే పౌర చట్టం ఇప్పుడప్పుడే సాధ్యం కాదు. మెల్లిగా అందరినీ ఒప్పించుకుంటూ చేయాలి. ముందుగా వివాహం, విడాకులు, వారసత్వం, దత్తత విషయాల్లో స్త్రీ, పురుషుల మధ్య సమానత్వం సాధించాలి. మొన్నటికి మొన్న మోడీ ప్రభుత్వం ట్రిపుల్ తలాక్ చట్టం తెచ్చింది. ట్రిపుల్ తలాక్‌తో సహా పలు ఛాందస భావాలు, పద్ధతులు మారాలని అభ్యుదయ ముస్లిం మహిళలు, పురుషులు ఎప్పుడో కోరుకున్నారు. మాది స్పెషల్ మేరేజి. ఆ చట్టం కింద రిజిస్ట్రేషన్ జరిగింది. నేను హిందువు, నా భర్త ముస్లిం.

ప్రశ్న: బిల్కిస్‌బానో ఉదంతంపై మీ కామెంట్?

జవాబు: నాటి గుజరాత్ మారణహోమంలో గర్భిణిగా ఉన్న బిల్కిస్‌బానో గ్యాంగ్ రేప్‌కు గురైంది. ఆమె కుటుంబాన్ని హిందూత్వ మతోన్మాద మూకలు హత్య చేశాయి. అంతటి తీవ్ర కేసులో శిక్ష పడ్డ నిందితులను కేంద్రంలో, గుజరాత్‌లో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాలు స్వాతంత్ర్య రోజున క్షమాభిక్షపై విడుదల చేశాయి. ఇది అత్యంత దారుణమైనది. పరిపాలన, విధాన పరమైన లోపాలు జరిగాయి. ముద్దాయిలకు క్షమాభిక్ష... మతపరంగా టార్గెట్ చేసి దారుణానికి ఒడిగట్టినా విడుదల కావొచ్చన్న సందేశం ఇచ్చినట్లయింది.

ప్రశ్న: హక్కుల కార్యకర్తగా, మడమ తిప్పని జర్నలిస్టుగా పోరాడుతున్న మీకు పౌర సమాజం నుంచి ఎటువంటి మద్దతు లభిస్తోంది?

జవాబు: నా పోరాటానికి పలు ప్రజా సంఘాలు, సామాజిక కార్యకర్తలు, ఎన్‌జీఓలు, అభ్యుదయవాదులు, ప్రజాస్వామ్య, సెక్యులరిస్టుల నుంచి అపూర్వ మద్దతు లభించింది. నాపై రాజ్యం తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసినప్పుడు దేశ వ్యాప్తంగా పలువురి నుంచి సంఘీభావం లభించింది. పౌర సమాజం నుంచి వస్తున్న ఈ విశాల మద్దతు పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడానికి నైతిక బలం ఇస్తోంది. నాలో ఆత్మస్థైర్యం నింపుతోంది.



ప్రశ్న: స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లయిన వేళ ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ హక్కుల భవితవ్యం గురించి...

జవాబు: 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారు. అప్పుడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం లేకుండా పోయింది. నేను అప్పుడు టెన్త్ క్లాస్‌లో ఉన్నాను. ప్రజలు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా ఉద్యమించి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకున్నారు. మళ్లీ ఇప్పుడు బీజేపీ కేంద్రంలో వచ్చాక రాజ్యాంగ హక్కులకు, ప్రజాస్వామ్యానికి ముప్పు వచ్చింది. నాటి ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాట స్ఫూర్తితో ప్రజలు పోరాడాలి.

ప్రశ్న: మణిపూర్ ఊచకోత, హర్యానా పరిస్థితులు దేశానికి ఏం సూచిస్తున్నాయి?

జవాబు: 2002లో గుజరాత్‌లో మల్లేనే 2023లో మణిపూర్‌లో కిరాతకాలు జరుగుతున్నాయి. ఊచకోతను అణచివేయడంలో అక్కడి ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వమే ఉంది. మూడు నెలల తర్వాత పార్లమెంట్‌లో హోం మంత్రి అత్యంత బాధ్యతారహితంగా మాట్లాడారు. మణిపూర్ ఘోరాలకు అస్సలు జవాబుదారీ తీసుకోవట్లేదు. హర్యానాలో మత అల్లర్లు ఎందుకు సంభవించాయి? కారకులెవరు? శాంతి సామరస్యం నెలకొల్పాల్సిన ప్రభుత్వాలు ఎందుకు కళ్లప్పగించి చూస్తున్నాయి?

ప్రశ్న: దేశంలో లౌకికవాదాన్ని పరిరక్షించుకోడానికి యువత, మహిళలకు మీరు ఇచ్చే సలహా?

జవాబు: సలహాలిచ్చేంత పెద్ద వ్యక్తిని కాదు. నేను చాలా చిన్న వ్యక్తిని. ప్రస్తుతం సెక్యులరిజానికి ప్రమాదం ఏర్పడింది. అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా ఎదుర్కోవాలి. సెక్యులరిజం లేనిదే మన దేశం లేదు. రక్షించుకునే బాధ్యతను యువత చేపట్టాలి.



నూతన జాతీయ విద్యావిధానం రద్దు కోసం

పోరాడుదాం

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు

150 అడుగుల జాతీయ జెండాతో ఆజాదీ ర్యాలీ

పెద్దఎత్తున పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన జాతీయ విద్యా విధానం రద్దు కోసం స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో విద్యార్థులు పోరాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వెయ్యి మంది విద్యార్థులతో 150 అడుగుల జాతీయ జెండాతో 'ఆజాదీ ర్యాలీ' నిర్వహించారు. ఈ ర్యాలీ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ అధ్యక్షతన జరిగిన సభలో టి.నాగరాజు మాట్లాడుతూ.. నేడు దేశంలో ఎవరికీ స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైనా బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే దేశద్రోహం పేరుతో జైళ్లకు పంపుతున్నారని తెలిపారు. విద్యార్థుల ఫీజులు పెంచుతున్నారని, యూనివర్సిటీల్లో కోర్సులను మూసేస్తున్నారని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం పేరుతో యూనివర్శిటీల అటానమినీని దెబ్బతీసి విద్యా ప్రయివేటీకరణ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏం చదవాలో, ఏ కోర్సులను ఎంచుకోవాలో ఆర్ఎస్ఎస్ అనుసంధానంలో నడుస్తున్న బీజేపీ ప్రభుత్వం నిర్ణయిస్తోందని, యూనివర్సిటీల గ్రాంట్స్ కమిషన్‌ను నిర్వీర్యం చేసి హక్కులను లాగేసుకుంటున్నదని అన్నారు. రాజ్యాంగంపై ఆర్ఎస్ఎస్ దాడి చేస్తోందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా నూతన విద్యా విధానం తీసుకొచ్చినట్టు చెప్పారు. సిలబస్‌లో మార్పులు చేసి చరిత్రను వక్రీకరించి, ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని విద్యారంగంలో చొప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి దేశ బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించడం చూస్తుంటే.. కావాలనే ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి ప్రయివేటు, కార్పొరేట్ శక్తులకు విద్యారంగాన్ని అప్పగించే కుట్రలు చేస్తున్నట్టు అర్థమవుతోందన్నారు. అందుకే స్వాతంత్ర్య దినోత్సవం స్ఫూర్తితో రాజ్యాంగాన్ని, చదువులను, దేశాన్ని రక్షించుకోవడానికి విద్యార్థులు ముందుకు కదలాలని పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ నాయకులు పి.సత్యం మాట్లాడుతూ.. దేశంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విపరీతంగా ధరలను పెంచి ప్రజల నడ్డి విరుస్తోందన్నారు. మత, కులాల చిచ్చుపెట్టి గొడవలు సృష్టిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుకునే పాఠాల్లో కూడా ఆర్ఎస్ఎస్ విధానాన్ని తీసుకురావాలనుకోవడం మూర్ఖత్వమన్నారు. ఈ రోజుల్లో శాస్త్రీయ విద్యా విధానాన్ని ప్రోత్సహించాలి కానీ, కులాలు, మతాల భావజాలాన్ని నింపి పోషిస్తున్న బీజేపీ ప్రభుత్వానికి భవిష్యత్‌లో ప్రజలు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి అశోక్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, గొర్రెల మేకల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమురయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ కార్యదర్శి నరేష్, మేడ్చల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ.ఆదిల్, కిరణ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రసాద్, పవన్, నిఖిల్, ప్రశాంత్, వెంకటచారి, నర్సింగ్‌రావు, సద్గుణచారి, జ్యోతి, పల్లవి, ప్రసాద్, శివ, భాస్కర్, విశాల్, శివ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



త్రిపుర తేయాకు తోటల కార్మిక నేత పను మజుందార్ కన్నుమూత



(ఫైల్)

న్యూఢిల్లీ : త్రిపుర ప్రజల కోసం, కార్మిక వర్గ ఉద్యమాల కోసం తన జీవితాంతం విశేషంగా కృషి చేసిన తేయాకు తోటల కార్మిక నేత పను మజుందార్ సోమవారం అర్ధరాత్రి సమయంలో త్రిపురలోని జిబిపి ఆస్పత్రిలో కన్నుమూశారు. ఆయన వయస్సు 86 సంవత్సరాలు. పను మజుందార్‌గా అందరికీ చిరపరిచితులైన ఆయన పేరు సుధామోయి మజుందార్. 1970ల నుంచి ఆయన తేయాకు తోటల కార్మికుల సంక్షేమం కోసం పాటు పడ్డారు. వారందరినీ సంఘటితం చేసేందుకు ఎంతగానో కృషి చేశారు. త్రిపుర రాష్ట్ర సిఐటియు ఏర్పాటు కాలం నుండి ఆయన కీలక నిర్వాహకుడి పాత్ర పోషించారు. కార్మిక వర్గ విముక్తి ప్రయోజనాల కోసమే ఆయన తన జీవితాన్ని ధారబోశారు. ఆయన పెళ్లి చేసుకోలేదు. మొత్తంగా తన జీవితాన్ని తేయాకు తోటల కార్మికులకే అంకితం చేశారు.

సీఐటీయూ సంతాపం

ఆయన మృతికి సీఐటీయూ ఘనంగా నివాళు లర్పించింది. ఈ మేరకు సీఐటీయూ ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ ఒక ప్రకటన జారీ చేస్తూ, తను ఎంతగానో ప్రేమించి, అభిమానించే కార్మిక సోదరులను విడిచి మజుందార్ వెళ్లిపోయారని పేర్కొన్నారు.

భరతమాత ప్రతి భారతీయుని వాణి

(మొదటిపేజీ తరువాయి)

అనుకుంటున్న ప్రతి సందర్భంలోనూ ఎవరో ఒకరు వచ్చి యాత్రను కొనసాగించేందుకు కావాల్సిన శక్తిని ఇచ్చే వారు' అని వివరించారు. యాత్ర ముందుకు సాగుతున్నప్పుడు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి కలిశారని, నెప్పి అలాగే ఉండడంతో ఆగి వారు చెప్పింది వినే వాడినని రాహుల్ అన్నారు. కాగా జోడో యాత్ర ముగియలేదని, తిరిగి మొదలవుతుందని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

త్యాగధనులతోనే స్వాతంత్ర్య ఫలాలు

- ఎస్‌బిఐలో జాతీయ జెండావిష్కరణ



హైదరాబాద్ : నగరంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) లోకల్ హెడ్ ఆఫీస్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ జాతీయ జెండావిష్కరణ చేశారు. దేశ నిర్మాణంలో, ప్రజలకు సేవల చేయడంలో బ్యాంక్ ఉద్యోగుల పాత్ర కూడా కీలకంగా ఉందని రాజేష్ కుమార్ అన్నారు. అనేక మంది త్యాగలతోనే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో నేడు భారత్ కూడా ఒక అగ్రగామిగా ఉందన్నారు. పేదలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు సేవలందించడంలో ఎస్‌బిఐ కీలక పాత్ర పోశిస్తుందన్నారు. జెండావిష్కరణ కార్యక్రమంలో ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ ఎన్‌డబ్ల్యు-2 దేబాశిష్ మిత్రా, ఇతర ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణలోనే ఉపకారవేతనాలు తక్కువ

- ఆయుష్ విద్యార్థులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో మిగతా రాష్ట్రాల కన్నా తెలంగాణలోనే ఆయుష్ విద్యార్థులకు ఉపకారవేతనాలు తక్కువగా ఉన్నాయని ఆయుష్ వైద్యవిద్యార్థులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీలో రూ.95 వేలు, పంజాబ్‌లో రూ.45 వేల వరకు ఉపకారవేతనాలిస్తున్నారని తెలిపారు.

రష్యాలో భారీ పేలుడు..

- 35 మంది దుర్మరణం

మాస్కో: రష్యాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. ఓ పెట్రోల్/గ్యాస్ స్టేషన్‌లో భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు 35 మంది దుర్మరణం పాలయ్యారు. మరో వంద మందికి పైగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని సమీప ఆస్పత్రికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉండటం వల్ల మతుల సంఖ్య పెరగొచ్చని చెబుతున్నారు. 3 దగేస్తానీ ప్రావిన్స్ రాజధాని మఖచ్‌ఖలా సిటీలో ఈ ప్రమాదం సంభవించింది. క్యాస్పియన్ సముద్ర తీరంలో ఉంటుందీ నగరం. రష్యా కాలమానం ప్రకారం.. రాత్రి 9:40 నిమిషాలకు జాతీయ రహదారిపై ఉన్న ఓ ఆటోమొబైల్ రిపేర్ షాప్‌లో తొలుత మంటలు చెలరేగాయి. అగ్నికీలలు ఎగిసిపడ్డాయి. దానికి ఆనుకునే ఉన్న పెట్రోల్/గ్యాస్ స్టేషన్ శరవేగంగా వ్యాపించాయి. మంటలను ఆర్పివేయడానికి ప్రయత్నించేలోపే పెట్రోల్ స్టేషన్‌ను చుట్టుముట్టాయి. దీనితో ఒక్కసారిగా పేలిపోయిందా పెట్రోల్ బంక్. కిలోమీటర్ దూరం వరకు పేలుడు శబ్దం వినిపించిందంటే దాని తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థ చేసుకోవచ్చు. మంటలు ఎగిసిపడ్డాయి. పెట్రోల్, గ్యాస్ ఎగజిమ్మింది. దీనికి మంటలు తోడు కావడంతో ప్రమాదం తీవ్రత రెట్టింపయింది. ఈ ఘటనలో 35 మంది అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. వారి శరీరాలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. పెట్రోల్ బంక్ శకలాలు గాల్లోకి ఎగిరిపడ్డాయి. ఈ పేలుడులో 100 మందికి పైగా గాయపడ్డారు. వారిలో 13 మంది పిల్లలు ఉన్నారు. బాధితుల హాహాకారాలు, పేలుడు శబ్దాలతో సంఘటన స్థలం భీతావహంగా మారింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టారు. పేలుడుకు గల కారణాలపై అన్వేషణ సాగిస్తోన్నట్లు దగెస్తానీ గవర్నర్ సెర్గెయ్ మెలికోవ్ తెలిపారు. దీనిపై దర్యాప్తునకు ఆదేశించినట్టు చెప్పారు.

ఇథియోపియాలో వైమానిక దాడి.. 26 మంది మృతి

నైరోబీ: ఇథియోపియాలోని కల్లోలిత అంహారా ప్రాంతంలోని ఓ పట్టణ కూడలిలో జరిగిన వైమానిక దాడిలో 26 మంది మరణించారు. మరో 55 మంది గాయాలపాలయ్యారు. ఈ మేరకు ఆ దేశానికి చెందిన సీనియర్ వైద్యాధికారి వెల్లడించారు. స్థానిక మిలీషియా ముఠాలను నిర్వీర్యం చేసేందుకు దేశ ఆర్మీ ప్రయత్నాలు చేస్తోంది. ఇదే క్రమంలో ఫినోట్ సెలామ్‌లోని కమ్యూనిటీ సెంటర్‌పై ఆదివారం ఉదయం వైమానిక దాడి జరిపింది. ఇదిలా ఉండగా గతవారం అమ్హారా ప్రాంతంలోని కీలక పట్టణాలను సైనిక చర్య ద్వారా ఇథియోపియా సైన్యం స్వాధీనం చేసుకుంది. ఉగ్రవాదులకు ఆహారం అందించి ఓ ట్రక్కుపై వెనక్కు వస్తున్న కొందరు వ్యక్తులను లక్ష్యంగా వైమానిక దాడులు జరిగినట్టు స్థానికులు పేర్కొన్నారు.

వారికి రుణపడి ఉన్నాం...

- వంగ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎందరో త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనీ, వారందరికీ రుణపడి ఉన్నామని ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో మంగళవారం హైదరాబాద్ నాంపల్లిలోని ట్రెసా కేంద్ర కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్, సీసీఎల్ఏ యూనిట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం -డాక్టర్ ఆంజనేయ గౌడ్

రానున్న రోజుల్లో క్రీడాకారులకు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తామని రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (సాట్స్) ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీ స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీడాకారులకు అత్యున్నత గౌరవాన్ని అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దని తెలిపారు. ఈ వేడుకల్లో స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, స్టేడియం అడ్మినిస్ట్రేటర్లు, కోచులు, సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

భిన్నత్వంలో ఏకత్వమే దేశ గొప్పతనం : వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్పతనమని వైఎస్‌ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల అన్నారు. స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని తమ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో కులాలు, మతాలు , భాషలతో దేశం విలసిల్లుతున్నదని తెలిపారు. ఇదే భారత దేశ సంపదని కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ వైఖరి ఇందుకు భిన్నంగా ఉందని విమర్శించారు. విభజించు పాలించు నీతిని అది అనుసరిస్తున్నదని తెలిపారు. మణిపూర్ లో జరిగిన ఘటనలు భరతమాతకే అవమానమని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కడ శాంత్రి భద్రతలను నెలల తరబడి కాపాడాల్సిన వ్యవస్థ పనిచేయటం లేదని పేర్కొన్నారు. అక్కడ ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. 60 వేల మంది నిర్వాసితులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. 222 చర్చిలను ధ్వంసం చేశారనీ, మహిళలపై లైంగిక దాడులు జరిగాయనీ, ఇద్దరు మహిళలను నగ్నంగా పరేడ్ చేశారని గుర్తు చేశారు. ఇది దేశం అవమానంతో తలదించుకునే సందర్భం కాదా? అని ప్రశ్నించారు. మతం పేరుతో కేంద్రం రాజకీయాలు చేయడం మానేసుకోవాలని హితవు పలికారు. మతాల పేరుతో ప్రజల మధ్య మంటలు పెట్టి, వాటితో చలి కాచుకోవడం బీజేపీకి అలవాటుగా మారిందని ఆరోపించారు.

రేవంత్‌పై చర్యలు తీసుకోవాలి :

- దాసోజు శ్రవణ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పోలీసు బలగాలను ఉద్దేశించి నేరపూరిత క్రిమినల్ బెదిరింపులకు పాల్పడిన రేవంత్ రెడ్డిని సుమోటో పద్ధతి ద్వారా తక్షణమే చట్టం పరంగా శిక్షించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కోరారు. ఈ మేరకు డీజీపీకి మంగళవారం ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి ఒక మానసిక రోగిగా మారారని విమర్శించారు.

అశోకా వర్సిటీలో మరో ప్రొఫెసర్ రాజీనామా

- వైదొలిగిన బాలకృష్ణన్
- సవ్యసాచి దాస్‌కు సంఘీభావం



న్యూఢిల్లీ : దేశ రాజధాని ప్రాంతంలోని ఆశోకా విశ్వవిద్యాలయంలో ఆర్థిక శాస్త్ర విభాగంలో పని చేస్తున్న ప్రొఫెసర్ పులప్రే బాలకృష్ణన్ తన పదవికి రాజీనామా చేశారు. వారం రోజుల క్రితం ఇదే యూనివర్సిటీకి చెందిన ఆర్థికవేత్త సవ్యసాచి దాస్ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సవ్యసాచి సమర్పించిన ఓ పరిశోధన పత్రం రాజకీయ దుమారాన్ని రేపింది. సవ్యసాచి దాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కాగా ఇప్పుడు రాజీనామా చేసిన బాలకృష్ణన్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన గతంలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్, కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ప్రపంచబ్యాంక్‌లలో వివిధ హోదాలలో పని చేశారు. అనేక ప్రఖ్యాతి గాంచిన పుస్తకాలు రాశారు. ఇటీ వలే 'నెహ్రూ నుండి మోడీ వరకూ భారత ఆర్థిక వ్యవస్థ' అనే పుస్తకాన్ని రచించారు.దీనిని 2022లో ప్రచురించారు. బాలకృష్ణన్ రాజీనామా చేసిన విషయాన్ని అశోకా యూనివర్సిటీ ఇంకా ధ్రువీకరించలేదు. ఆయన రాజీనామా లేఖ కూడా బహిర్గతం కాలేదు. అయితే సవ్యసాచి దాస్‌కు సంఘీభావంగానే బాలకృష్ణన్ రాజీనామా చేశారని యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి. సవ్యసాచి రాజీనామా గురించి 'ది వైర్' వెబ్‌సైట్ కథనాన్ని వెలువరించగానే రాజీనామాను ఆమోదించామని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సోమక్ రేచౌదరి ప్రకటించారు. 2019 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి సవ్యసాచి ప్రచురించిన పరిశోధన పత్రంపై యూనివర్సిటీ అసంతృప్తి వ్యక్తం చేసింది. అది తన ప్రతిష్ఠకు భంగకరంగా ఉండడంతో బీజేపీకి కూడా ఆగ్రహం కలిగించింది. సవ్యసాచి పరిశోధన పత్రంపై వర్సిటీ వైస్ ఛాన్సలర్ రేచౌదరి స్పందిస్తూ 'అధ్యాపకులు తాము ఎంచుకున్న అంశంపై విద్యార్థులకు బోధించవచ్చు. పరిశోధనలు చేయవచ్చు. ఈ స్వేచ్ఛ సవ్యసాచికి కూడా వర్తిస్తుంది' అని చెప్పారు. అయితే సవ్యసాచి, బాలకృష్ణన్‌ల రాజీనామాలతో మన దేశంలోని విద్యా వ్యవస్థలో స్వేచ్ఛ ఎంత ప్రమాదకరమైన పరిస్థితిలో ఉన్నదో అర్థమవుతోంది.

సవ్యసాచి పరిశోధన ఏమిటి?

'ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామిక దేశంలో ప్రజాస్వామ్యం తిరోగమించింది' అనే అంశంపై ఈ సంవత్సరం జూలై 25న సవ్యసాచి దాస్ పరిశోధన పత్రాన్ని ప్రచురించారు. 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు తారుమారు అయ్యాయని ఆయన అందులో వివరించారు. దీంతో ఆ పరిశోధన పత్రం రాజకీయ ప్రకంపనలు సృష్టించింది. దీనిపై యూనివర్సిటీ పెద్దలు అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేయడంతో సవ్యసాచి తన పదవికి రాజీనామా చేశారు. సవ్యసాచి పరిశోధనకు, యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదని ఈ నెల 1న అధికారులు ట్వీట్ చేశారు. వాస్తవానికి ప్రముఖ విశ్వవిద్యాలయాలలో పనిచేసే బోధనా సిబ్బంది వివిధ అంశాలపై పరిశోధనలు చేసి, వాటిని ప్రచురించే ముందు ముసాయిదాలను వ్యాఖ్యలు, చర్చల కోసం మాధ్యమాలలో అప్‌లోడ్ చేస్తుంటారు. ఆ తర్వాత వాటిని అదే రంగంలో నిపుణులైన వారి సమీక్ష కోసం ప్రచురిస్తారు. పరిశోధన శాస్త్రీయంగా నాణ్యతతో కూడి ఉండేందుకు దానిని నిష్ణాతులు సమీక్షించడం అవసరం. సవ్యసాచి దాస్ పరిశోధన పత్రాన్ని సమీక్ష కోసం ప్రచురించలేదని, కాబట్టి దీనిలో నాణ్యత ప్రశ్నార్థకమని యూనివర్సిటీ వాదిస్తోంది. అయితే దాస్ పరిశోధనతో తనకు ఏ మాత్రం సంబంధం లేదని యూనివర్సిటీ చేసిన ప్రకటనపై దేశంలోనూ, విదేశాలలోనూ విద్యావేత్తలు విమర్శలు చేస్తున్నారు.2015లో సవ్యసాచి దాస్‌ను నియమించిన సందర్భంగా యూనివర్సిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. దేశంలోనూ, విదేశాలలోనూ పేరెన్నికగన్న ఉత్తమ విద్యావేత్తలు, పండితుల చేరికతో ఈ ఏడాది తమ బోధనా సిబ్బంది సంఖ్య రెట్టింపు అయిందని గొప్పగా చెప్పుకుంది. ఇప్పుడు అదే యూనివర్సిటీ ఆయన పరిశోధనతో తనకు సంబంధం లేదంటూ తప్పించుకుంటోంది.

పలువురికి ఐడీసీ అవార్డులు అందజేసిన సీఎం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గోల్కొండ కోటలో జరిగిన స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా పలువురు స్వతంత్ర దినోత్సవ ప్రత్యేక అవార్డుల(ఐడీసీ-2023)ను అందుకున్నారు. వారిలో ఆయా శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చివారు, విపత్తు సమాయాల్లో ప్రాణాలకు తెగించి ప్రజలను రక్షించిన వారు ఉన్నారు. మొత్తం 14 మందికి అవార్డులను సీఎం అందజేశారు.

1.ములుగు జిల్లాకు చెందిన పాయం వీనయ్య (ఎస్జీటి, గిరిజన సంక్షేమం)

- ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయ్ గ్రామంలో వరదల్లో చిక్కుకున్న పాఠశాల విద్యార్థులను రక్షించారు.

2. జనగాం జిల్లాకు చెందిన ఎమ్‌డీ. రహమాన్ (లైన్‌మెన్, విద్యుత్ శాఖ)

- అకాల వర్షాల సమయంలో విద్యుత్ పునరుద్ధరణలో విశేష సేవలు అందించారు.

3. ములుగు జిల్లాకు చెందిన సంజీవ్ రావు (గ్రామపంచాయతీ కార్యదర్శి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ)

- జిల్లాలోని ముత్యాలధార జలపాతంలో చిక్కుకున్న 80 మంది యాత్రికులను రక్షించడంలో గొప్ప సమన్వయం కనబరిచారు.

4. ములుగు జిల్లాకు చెందిన ప్రసన్న రాణి (ములుగు జిల్లా జిల్లా పరిషత్ సీఈఓ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ)

- కొండాయ్ గ్రామంలో వరదల్లో చిక్కుకున్న గర్భిణులను క్షేమంగా తరలించడంతో పాటు, వాయుమార్గం ద్వారా చేపట్టిన ఆహారపంపిణీని జాగ్రత్తగా పర్యవేక్షించారు.

5.భూపాలపల్లి జిల్లాకు చెందిన ఆర్.ఎ.ఎస్.పి. లత (జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ)

- వరదల్లో చిక్కుకున్న జిల్లాలోని పలు గ్రామాల్లో ప్రాణనష్టం జరగకుండా రెస్క్యూ ఆపరేషన్‌ను చేపట్టారు

6. భూపాలపల్లి జిల్లాకు చెందిన బి.ప్రదీప్ కుమార్ (ఆర్ఐ, రెవెన్యూశాఖ)

- వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించేందుకు బోట్లు, హెలికాప్టర్ సేవలను సమర్థంగా వినియోగించి 100 మందికి పైగా ప్రజలను రక్షించి, వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు.



7.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వి. వెంకటేశ్వర్లు (అడిషనల్ కలెక్టర్, రెవెన్యూ శాఖ)

- వరదల్లో చిక్కుకున్న ఏజెన్సీ ప్రాంత ప్రజలను రక్షించడంలో అసమాన ధైర్యసాహసాలను ప్రదర్శించి, రక్షణ, పునరావాస చర్యలు చేపట్టారు.

8.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ముత్యాల రావు (మండల పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ)

- వరదల్లో చిక్కుకున్న ఏజెన్సీ ప్రాంత ప్రజలను రక్షించడంలో గొప్ప ధైర్యసాహసాలను ప్రదర్శించారు. వారికి రక్షణ, పునరావాస చర్యలు చేపట్టారు.

9. భూపాలపల్లి జిల్లా (వరంగల్ కమిషనరేట్)కు చెందిన రామనరసింహా రెడ్డి (సీఐ, పోలీస్ శాఖ)

- వరదల్లో చిక్కుకున్న ప్రజలను తరలింపు, తప్పిపోయిన నలుగురు వ్యక్తులను రక్షించడంతో పాటు, మరో మూడు మృతదేహాలను గుర్తించారు

10. భూపాలపల్లి జిల్లా (వరంగల్ కమిషనరేట్)కు చెందిన వి.నరేష్ (కొయ్యూరు ఎస్ఐ, పోలీస్ శాఖ) - మానేరు నది వరదల్లో చిక్కుకున్న ఇద్దరు వ్యక్తులను రక్షించారు.

11.వరంగల్ జిల్లాకు చెందిన కె. సంపత్ (ఏఎస్ఐ, మట్వాడ పీఎస్, పోలీసు శాఖ)

- తన టీమ్‌తో వేర్వేరు ప్రాంతాల్లో వరదల్లో చిక్కుకున్న 880 మంది ప్రజలను రక్షించి, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

12.ములుగు జిల్లాకు చెందిన జి. రాంబాబు (ఏఎస్ఐ, పోలీస్ శాఖ)

- మేడారంలో వరదల్లో చిక్కుకున్న 19 మందిని తన టీమ్‌తో పాటు రక్షించారు.

13.ములుగుజిల్లాకు చెందిన కె. శ్రీకాంత్ (కానిస్టేబుల్, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ స్పెషల్ పార్టీ)

- తన టీమ్‌తో కలిసి మేడారం వరదల్లో చిక్కుకున్న 19 మందిని రక్షించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

14.హైదరాబాద్ కు చెందిన ఏడిగ చిట్టిబాబు (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్, ఎన్ఆర్ఐ సెక్షన్, జీఏడీ) - ఉక్రెయిన్, సూడాన్ దేశాల్లో యుద్ధ పరిస్థితుల్లో చిక్కుకున్న తెలంగాణ విద్యార్థులను స్వరాష్ట్రానికి తరలించడంలో చురుకైన పాత్రను పోషించారు. 2014 నుంచి నేటి వరకు వేర్వేరు దేశాల్లో ప్రాణాలు కోల్పోయిన తెలంగాణ ప్రాంతానికి చెందిన 1200 మంది వ్యక్తుల మృతదేహాలను తెలంగాణకు తరలించడంలో ఆయా దేశాల ఎంబసీలు, కాన్సులేట్ అధికారులు, హైకమిషనర్లతో సమన్వయం, సంప్రదింపులు జరిపి, వారి వారి కుటుంబాలకు మృతదేహాలను అప్పగించడంలో గొప్ప పాత్రను పోషించారు.

దళిత మహిళపై సామూహిక లైంగికదాడి



తుగ్గలి- దళిత మహిళపై ఇద్దరు వ్యక్తులు సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. పొలం పనులకు వెళ్లిన సమయంలో ఈ ఘోరం చోటుచేసుకుంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో జరిగిన ఈ సంఘటన బాధితురాలి ఫిర్యాదుతో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎద్దుల దొడ్డి గ్రామానికి చెందిన దళిత మహిళ అదే గ్రామానికి చెందిన ఈడిగ ఉపేంద్ర పొలంలో ఆముదపు పంటను కోసేందుకు ఈ నెల ఐదున వెళ్లారు. పొలం పనులు ముగించుకొని ఇంటికి వస్తున్న సమయంలో కాపు కాచిన ఈడిగ ఉపేంద్ర, రామానాయుడు కలిసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెపై అత్యాచారం చేశారు. ఈ దారుణాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించారు. ఈ ఘటనపై బాధితురాలు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తుగ్గలి ఎస్‌పి మల్లికార్జున తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి : ఎంఆర్‌పిఎస్

దళిత మహిళపై లైంగికదాడి చేసిన సంఘటనలో నిందితులైన ఈడిగ ఉపేంద్ర, రామనాయుడును కఠినంగా శిక్షించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కన్వీనర్ ఉసిరిపాట బ్రహ్మయ్య, జిల్లా కన్వీనర్ రామకొండ వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ పులికొండ డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబ సభ్యులను ఎంఆర్‌పిఎస్ నాయకులు పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.

దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని, దాడులు అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. నిందితులను కఠినంగా శిక్షించకపోతే ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

మూడు రోజుల్లో శుభవార్త

- వైద్యారోగ్య సంఘాల కృవేదిక ప్రతినిధులతో న్నతాధికారులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వైద్యారోగ్యశాఖలోని అన్ని క్యాడర్ల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. మూడు రోజుల్లో వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావుతో మాట్లాడి శుభవార్త చెబుతాం... అని తెలంగాణ రాష్ట్ర వైద్య సదుపాయాల మౌలిక సంస్థ (టీఎస్‌ఎంఐడీసీ) చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, సీఎం ఓఎస్‌డీ హామీ ఇచ్చినట్టు వైద్యారోగ్య సంఘాల ఐక్యవేదిక తెలిపింది. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నతాధికారుల ఆహ్వానం మేరకు వారితో చర్చించినట్టు తెలిపారు. ఐక్యవేదిక ఇచ్చిన వినతిపత్రంలోని అన్ని సమస్యలపై మంత్రితో వారు చర్చిస్తారనీ, చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని ఆ వేదిక రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ కత్తి జనార్ధన్ ఆశాభావం వ్యక్తం చేశారు. వైద్యారోగ్యశాఖలోని అన్ని సంఘాలు ఐక్యంగా ఉండి ఒక ప్రణాళికా ప్రకారం పోరాడితే సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని అభిప్రాయపడ్డారు. 20 ఏండ్లుగా విడివిడిగా ఉండి ఏమీ సాధించలేదన్న విషయాన్ని గ్రహించాలని కోరారు. ఇప్పటికే ఐక్యవేదికలో 25 సంఘాలున్నాయనీ, మిగిలిన సంఘాలు కూడా బేషజాలకు పోకుండా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కలిసి రావాలని ఆహ్వానించారు.

అదరగొట్టిన ప్రభుత్వ బ్యాంక్‌లు

- రెట్టింపైన లాభాలు
- తొలి త్రైమాసికంలో రూ.35వేల కోట్లు అంచనాలకు మించి ఆదాయాలూ ఎన్ఐఎంలో బిఒఎం టాప్
- తగ్గిన మొండి బాకీలు

హైదరాబాద్ : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా ఉన్నా ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు మెరుగైన ప్రగతిని కనబర్చాయి. ఆదాయ, లాభాల్లో అదరగొట్టాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో అన్ని పిఎస్‌బిలు స్థూలంగా రూ.34,774 కోట్ల నికర లాభాలు సాధించాయి. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో 12 ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు రూ.15,306 కోట్ల లాభాలు ప్రకటించాయి. దీంతో పోల్చితే గడిచిన క్యూ1 లాభాల్లో రెట్టింపు పైగా ప్రగతిని సాధించాయి. అధిక నికర వడ్డీ ఆదాయం, నికర వడ్డీ మార్జిన్లు బ్యాంక్‌లకు ప్రధాన మద్దతును అందించాయి.

మొండి బాకీలు భారీగా తగ్గడం కలిసి వచ్చింది.

2023 జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో అధిక నికర వడ్డీ మార్జిన్లు (ఎన్ఐఎం) సాధించిన వాటిలో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) అగ్రస్థానంలో ఉంది. ఆ బ్యాంక్ ఎన్ఐఎం 3.86 శాతంగా చోటు చేసుకుంది. ఆ తర్వాత స్థానంలో సెంట్రల్ బ్యాంక్ 3.62 శాతం, ఇండియన్ బ్యాంక్ 3.61 శాతం చొప్పున ఎన్ఐఎంను నమోదు చేశాయి. ఏడాదికేడాదితో పోల్చితే గడిచిన క్యూ1లో పిఎస్‌బిల నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 26.3 శాతం వృద్ధితో రూ.99,114 కోట్లకు చేరాయి. రుణాల జారీలో 16 శాతం పెరుగుదల నమోదయ్యింది. డిపాజిట్లు 13.2 శాతం వృద్ధి చోటు చేసుకుంది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) రికార్డ్ స్థాయిలో వృద్ధిని నమోదు చేసింది.

సాదాసీదాగా గవర్నర్ ఎట్‌హోమ్

- సీఎం కేసీఆర్ దుమ్మా
- కానరాని మంత్రులు
- హాజరుకాని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కీలక నేతలు
- విందులో కనిపించని రాజకీయ నేతల హడావుడి
- హాజరైన హైకోర్టు సీజే, పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్‌భవన్‌లో డాక్టర్ గవర్నర్ తమిళిసైసౌందరరాజన్ మంగళవారం తేనీటివిందు కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ దుమ్మా కొట్టారు. 'రాజ్ భవన్ ఎట్ హెూమ్' కార్యక్రమానికి కేసీఆర్ దూరంగా ఉండటం వరుసగా ఇది మూడోసారి. సీఎంతోపాటు మంత్రులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలెవరూ హాజరుకాలేదు. దీంతోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్ నేతలెవరూ రాలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సైతం హాజరుకాకపోవడం గమనార్హం. బీజేపీకి చెందిన కీలక నేతలు కూడా గైర్హాజరయ్యారు. దీంతో తేనీటి విందు కార్యక్రమంలో రాజకీయ నాయకుల హడావుడి కనిపించలేదు. ఈ కార్యక్రమానికి హైకోర్టు చీఫ్ జస్టిస్, డీజీపీ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. మరోవైపు అంతకు ముందే గవర్నర్ తమిళిసై కీలక వ్యాఖ్యలు చేశారు. తేనీటి విందుకు కేసీఆర్‌కు ఆహ్వానం పంపించామని అన్నారు. ఆయన రావడం, రాకపోవడం రాజ్‌భవన్ పరిధిలో లేదని చెప్పారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వ వైఖరి తనను ఎంతో బాధించిందని అన్నారు. గవర్నర్ల పట్ల సీఎంల వైఖరి ఇలా ఉండటం మంచిది కాదని చెప్పారు.

కావేరీ సీడ్స్‌కు రూ.275 కోట్ల లాభాలు

హైదరాబాద్ : ప్రముఖ విత్తన కంపెనీ కావేరీ సీడ్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 12.68 శాతం వృద్ధితో రూ.275.62 కోట్ల నికర లాభాలు సాధించినట్లు వెల్లడించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.244.60కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.685.59 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ1లో 7.37 శాతం పెరిగి రూ.736.10 కోట్లకు చేరిందని ఆ సంస్థ తెలిపింది.

నగరంలో రెండు బర్గర్ మ్యాన్ కేఫ్‌ల ఏర్పాటు

హైదరాబాద్ : ఇండియన్ బర్గర్ బ్రాండ్ అయినా బర్గర్‌మ్యాన్ హైదరాబాద్‌లో రెండు కొత్త కేఫ్‌లను ప్రారంభించింది. ఒకటి బంజారాహిల్స్‌లో మరొకటి మాదాపూర్‌లో ఏర్పాటు చేసింది. తెలంగాణలో మొదటి రెండు కేఫ్‌లు ఇవేనని బర్గర్‌మ్యాన్ సిఇఒ సునీల్ చెరియన్ తెలిపారు. తాజా కేఫ్‌లతో దేశంలో 20 సెంటర్లకు విస్తరించినట్లయ్యిందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వచ్చే ఏడాది మరో 30 స్టోర్లను తెరవాలని ప్రణాళికలు రూపొందించుకున్నామన్నారు. ఇందుకోసం రూ.15 కోట్ల పెట్టుబడి పెట్టనున్నామన్నారు.

త్వరలో సింగరేణీయులకు రూ.700 కోట్ల లాభాల బోనస్ చెల్లింపు

- సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ వెల్లడి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కార్మికులు, ఉద్యోగులకు ఈ ఏడాది రూ.700 కోట్ల లాభాల బోనస్‌ను త్వరలో చెల్లించనున్నట్టు ఆ సంస్థ సీఎమ్‌డీ ఎన్ శ్రీధర్ తెలిపారు. మంగళవారంనాడిక్కడి సింగరేణి భవన్‌లో స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మాట్లాడారు. సంస్థ సాధించిన అభివృద్ధి, ముందున్న లక్ష్యాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా మూడున్నర దశాబ్దాలుగా వివిధ ఏరియాల్లో జీఎంగా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేసిన ప్రస్తుత జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్) ఎమ్ సురేశ్‌ను సన్మానించారు. లైజన్ అండ్ ప్రొటోకాల్ ఆఫీసర్ ఎస్.హరినాథ్, ఎన్‌సీడబ్ల్యుఏ ఉద్యోగుల తరఫున డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీమతి కరుణశ్రీ, ఆఫీస్ అటెండెంట్ కొప్పుల సాయిబాబాను ఈ సందర్భంగా సన్మానించారు.

కార్యక్రమంలో అడ్వైజర్లు డి.ఎన్.ప్రసాద్(మైనింగ్), సురేంద్ర పాండే(ఫారెస్ట్రీ), ఈడీ(కోల్ మూమెంట్) జె.అల్విన్, జీఎం(కో ఆర్డినేషన్) ఎం.సురేశ్, జీఎం(మార్కెటింగ్) జి.దేవేందర్, అడ్వైజర్ (లా) లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పందులను చంపబోయి.. ఏపీలో చిన్నారికి తగిలిన తూటా

కాకినాడ: ఏపీలో ఘోర విషాదం చోటు చేసుకుంది. తుపాకీ తూటకు ఓ నాలుగేండ్ల చిన్నారి బలి అయ్యింది. కాకినాడ జిల్లా వెలమకొత్తూరులో మంగళవారం ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామంలో పందులను వేటాడేందుకు వేటగాళ్ల అనుమతులు లేకుండా నాటు తుపాకీతో కాల్పులు జరిపారు. అదే ప్రాంతంలో తోటి పిల్లలతో ఆడుకుంటున్న పలివెల ధన్యశ్రీకి దురదృష్టావశాత్తు తూటా తగిలింది. దీంతో ఆమె కుప్ప కూలి మృతి చెందింది. ఈ విషయాన్ని ధన్యశ్రీ కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు పరుగున వచ్చి చూసేసరికి అప్పటికే పాప ప్రాణం విడిచింది. స్థానికుల సమాచారం మేకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని నాటు తుపాకీని స్వాధీనం చేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.

ఎస్వీ యూనివర్సిటీలోకి చిరుత సంచారం

తిరుపతి : తిరుమల కాలిబాటలో చిన్నారిని బలిగొన్న చిరుతను అటవీశాఖ అధికారులు పట్టుకున్నా..అక్కడి పరిసరాల్లో చిరుత పులులు దడపుట్టిస్తున్నాయి. తాజాగా తిరుపతి ఎస్వీ యూనివర్సిటి కళాశాలలో చిరుత సంచారం కలకలం రేపుతుంది. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని విద్యార్థి సంఘం నేతలు ఆందోళనలు చేపడుతున్నారు. ఆదివారం రాత్రి ఇంజినీరింగ్ కళాశాలలో చిరుత కనిపించింది. దీంతో కళాశాలకు చెందిన విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. చిరుతలు ఇలా కళాశాల సమీపంలో, ఎస్వీసీ గేట్ వద్ద దర్శనమివ్వడం చూసి పరుగులు తీశారట కొందరూ విద్యార్థులు. ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో, చిరుత పులుల సంచారం చాలా ఎక్కువగా ఉండటంతో విద్యార్థులను భయాందోళనకు గురిచేస్తున్నాయి.

గోద్రా రైలు దహనం కేసులో దోషులకు బెయిల్ నో

- నిరాకరించిన సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ : గోద్రా రైలు దహనం కేసు దోషులకు బెయిలు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. మత కల్లోలాలకు కారణమైన 2002లో జరిగిన రైలు దహనం కేసును న్యాయస్థానం 'తీవ్రమైన ఘటన'గా పేర్కొంది. ఈ ఘటనలో దోషులు ముగ్గురు క్రియాశీల పాత్ర పోషించినట్టు తెలిపింది. దోషులు సౌకత్ యూసుఫ్ ఇస్మాయిల్, బిలాల్ అబ్దుల్లా ఇస్మాయిల్, సిద్దిక్‌లు ఈ కేసులో జీవిత ఖైదు అనుభవిస్తున్నారు. రైలు దహనం ఘటన చాలా తీవ్రమైనదని, ఇది ఒంటరి వ్యక్తి హత్యకు సంబంధించినది కాదని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ జేబీ పార్దీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. రైలు దహనం కేసులో ఈ దోషులు ముగ్గురు నిర్దిష్ట పాత్రలు పోషించినట్టు తెలిపింది. అప్పిలెంట్ల నిర్దిష్ట పాత్ర నేపథ్యంలో వారికి బెయిలు ఇచ్చేందుకు నిరాకరిస్తున్నట్టు చెబుతూ వారు పెట్టుకున్న బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.